17-5-74 ఆంధ్రసచిత్రవారపత్రిక 55 పైస



సినీ బొమ్మల కొలువు





- ప్రక్కన : 'ఊర్వశి'లో శారద.
- పైన : 'అనగా అనగా ఒక తండ్రి'లో గిరిబాబు, విజయలలిత.
- క్రింద : 'పండంటి సంసారం'లో ఒక దృశ్యం.



ఆడది కేవలం విలాసవస్తువు. దాన్నినాశనంచేస్తైనాసరేఆనందం పొందుభావ స్వార్థం అందరి మగవాళ్లలోనూగూడు కట్టుకు పోయింది.



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు
(1908 - 1972)

శుక్రవారం : 17-5-1974
శ్రీఆనందనామ సం. వైశాఖ బ. దశమి
సంపుటము : 67 సంచిక : 38
స్థాపితం 1908

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3

సంవత్సర చందా – రు. 31-20 పై.
ఆరుమాసాల చందా – రు. 15-60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు


విషయానుక్రమణిక



అందాలు విరబూసిన క్షణాలలో అందాలు విరజిమ్మే బట్టలు అరవింద్ బట్టలు

చిల్లర దుకాణాలు: మెస్సర్స్ వెంకటేశ్, 243/244 ఎన్.ఎస్.సి. బోస్ రోడ్, మద్రాసు-1 * మెస్సర్స్ ఆనంద్ టెక్స్‌టైల్స్, బిగ్ బజార్, త్రిచీ-8 * మెస్సర్స్ ఈశ్వరీస్, 26/బి, వెస్ట్ టవర్ స్ట్రీట్, మదురై * మెస్సర్స్ ఇందిరా టెక్స్‌టైల్స్, 'డి' బ్లాక్, సి.బి.ఎ.బి. కాంప్లెక్స్, డిస్ట్రిక్ట్ ఆఫీస్ రోడ్, బెంగుళూర్-9 అమ్మకపు ఏజెంట్లు: మెస్సర్స్ ఇందిరా టెక్స్‌టైల్స్, 'డి' బ్లాక్, సి.బి.ఎ.బి. కాంప్లెక్స్, డిస్ట్రిక్ట్ ఆఫీస్ రోడ్, బెంగుళూర్-9 * మెస్సర్స్ మధుభాయ్ అండ్ కో., 37, మహాత్మా గాంధి రోడ్, సికింద్రాబాద్ * మెస్సర్స్ ఎ.జె.ఎస్. పటేల్ అండ్ కో., గుడివాడ వారి స్ట్రీట్, విజయవాడ * మెస్సర్స్ షా గణేషిమల్ ప్రతాపమల్ అండ్ కో జెయిన్ క్లాత్ మార్కెట్, బళ్ళారి.

—లోకం పోకడ—————ఊ మెన్—



ఉత్తరాలు

సినిమా

ఈ సంవత్సరం మీరు నిర్వహించిన ఫిలిం బ్యాలట్‌లో ఆంధ్రుల అత్యంత అభిమాన ఆరాధ్య అగ్రనటుడు నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఉత్తమ నటుడిగా ఎన్నికకావటం మాకు అమితానందాన్ని కలుగజేసింది. ఏవో 1, 2 సంవత్సరాలు తప్ప అన్ని బ్యాలట్లలోను ఆయనే ఉత్తమ నటుడిగా ఎన్నికవుతూ ఉండడం తిరుగులేని ప్రజాదరణకు నిదర్శనం. ఇది కొంత మందికి బాధ కలిగించవచ్చు. ఒకే సంవత్సరం మూడు బ్యాలట్లలో (మన పత్రిక, ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్, ఫిలిం పేర్ బ్యాలట్) ఉత్తమ నటుడిగా ఎన్నికైన అక్కినేని నిజంగా నెంబర్ వన్ హీరో! వి.ఎస్.వి.ప్రసాద్ (చింతలపూడి)

ప్రధాని పర్యటన

ఈ మధ్య మన ప్రియతమ ప్రధాని ఆంధ్రప్రదేశ్ పర్యటనా విజయపరంపరలు చదివి ఈ లేఖ వ్రాయటానికి సాహసించాము.

ఇంచుమించుగా 1 సం. రం పాటు జరిగిన ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని ప్రధాని చాలా తేలికగా ఆంధ్రులు మిర్చి, మసాలాలు ఎక్కువగా తింటారు కాబట్టి ఆవేశంతో చేసిన పనులుగా తీసి పారేసి చిన్నగా మందలించారు. ఏడుస్తున్న చిన్నపిల్లవాడి చేతిలో మిఠాయి పెట్టినట్లుగా ఏవో చిన్న చిన్న బహుమతులు కూడా యిచ్చారు. చాలామంది చాలా పెద్ద బహుమతుల (100 కోట్ల సహాయం) ఆశించారు. పాపం నిరాశ అయింది. రమారమి 2 లక్షల ప్రజ హాజరయినటి సభల్లో ప్రసంగించారని చదివి మాతో ఇతర రాష్ట్రాల మిత్రులుకూడా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చకుండా ఉండలేకపోయారు. ఎంతలో ఎంత మార్పు తెలుగు ప్రజకి ఎంత క్షమాగుణం! ఎంత సహనం! ఆవిడకి తెలుగు ప్రజమీద ఎంత జాలి ఎంత ప్రేమ! ఆవిడని, ఆవిడ పార్టీని ఎన్ని దఫాలు గెలిపించినా ఋణం తీర్చుకోలేరేమో!


శర్మ, కుమార్, సుందరం, అశోక్,
బాజారావ్ — (బొంబాయి.)

విద్యార్థి రచయితలకు విజ్ఞప్తి

ఈ ఏడాది మన ఆంధ్ర విశ్వవిద్యాలయ రచయితల సంఘం తరఫున కొన్ని సాహితీ సంకలనాలు ప్రచురించుటకు నిర్ణయించడమైనది. అందుకుగాను చైతన్యాన్ని పెంపొందించే కవితలు, కథలు, నాటికలు, వ్యాసాలు పంపగోరుతున్నాము. రచనలు పంపుటకు ఆఖరు తేది మే 20, 1974.

ఇట్లు,
కన్వీనర్ రాజు, 186 హర్షవర్ధన్, ఆంధ్రా యూనివర్శిటీ, విశాఖపట్నం—3.

చిన్నారి చిలిపిచేష్టలు :



గజేంద్ర మోక్షం

మా మూడేళ్ల ప్రదీప్‌కి కథలంటే తగని పిచ్చి. 'గజేంద్ర మోక్షం' కథ అంటే వాడికి ఎంత ఇష్టమో చెప్పలేను. ఆ కథ వింటున్నంత సేపూ చెవులు రిక్కించి తదేక ధ్యానంతో అలా మైమరచి ఉండి పోయేవాడు.

(మా అక్కయ్య కొడుకు. ఎనిమిదేళ్ల వాడు) ఒక రోజున మా ఇంటికి 'హరీష్' వచ్చాడు. ఆ సమయంలో ప్రదీప్ పెద్ద మంచం మీద నిలబడి గంతులేస్తున్నాడు. హరీష్ ఎందుకో ఆ గదిలోకి వెళ్లాడు.

ఇంతలో "ఏలుకొండల వాలా ! లచ్చించు లచ్చించు" అంటూ బిగ్గరగా మా ప్రదీప్ కేకలు వినిపించాయి. ఏం జరిగిందోనని ఆదరా బాదరా మేమంతా, గదిలోకి పరిగెత్తాము. ఏముంది ! హరీష్" నుంచున్న మా వాడి రెండు కాళ్లూ గట్టిగా వాటేసుకుని ఉన్నాడు ! విడిపించుకోడానికి మావాడు తెగ తంటాలు పడుతున్నాడు. మాకు నవ్వాగింది కాదు. "ఎందుకురా అలా పట్టుకున్నావు ? వాడు పడిపోడూ ?" అని హరీష్‌ని అడిగాను.

"అదికాదు పిన్నీ ! వీడు పడిపోతాడనే పట్టుకున్నాను !" అని సంజాయిషీ చెప్పుకున్నాడు వాడు.

"మరి నువ్వెందుకురా, అలా అరిచావు ?" అని ప్రదీప్‌ని అడిగాను.

"మలి, మొసలి ఏనుగుకాలు పత్తుకుంతే, ఏనుగు అలిచింది కదా ! ... అప్పలేమో ఏలు కొండలవాలు వచ్చి లచ్చించలేదూ! ... అలీష్ నాకాల్లు పత్తుకుంతే నేనూ అలాగే అలిచాను !" అన్నాడు అమాయకంగా ముఖం పెట్టి.

— శ్రీమతి కె. వి. (మద్రాసు)

హైదరాబాద్ నోట్‌బుక్

— తిరుమల రామచంద్ర.

ప్రాతస్స్మరణీయుడు :

మన ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాల్ రావుఎక్బోటే వర్ణించినట్లు అనేకమూర్తులను తనలో విలీనం చేసుకున్న, రానడే, గోఖలేలను తలపిస్తున్న పుణ్యపురుషుడు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు 107వ జయంతి ఏప్రిల్ 19న ఆంధ్రపత్రిక కార్యాలయంలో శ్రీ పి. వి. ఆర్. శర్మగారి స్వాగత వాక్కులతో జరిగినప్పుడు, ఇలాటి యుగపురుషుడు అవతరించకపోయి ఉంటే, ఏమై ఉండేదో ఆంధ్రదేశం అనిపించింది, నా మట్టుకు నాకు. అధ్యక్షత వహించిన శ్రీ ఎక్‌బోటే వక్కాణించినట్లు దేశోద్ధారకుడొక సంస్థ. మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి వచించినట్లు విశ్వదాత నిజంగా జాతికి సమైక్యదాత. ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ అన్నట్లు ఆయన ఐతిహాసిక పురుషుడు. మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అన్నట్లు ఆయన హరిజనోద్ధారకుడు. శ్రీ వేలూరి సహజానంద అన్నట్లు ఆ కళాప్రపూర్ణుడు ఒక్కడే, పెక్కు అకాడమీలు చేయలేని సాహిత్య సంస్కృతిక సేవ చేశారు. ఇలాంటి మహాపురుషుడు అనుక్షణ స్మరణీయుడు. కనుక మంత్రి శ్రీ లక్ష్మణదాసు, శ్రీ అనుముల రామనాథశాస్త్రి సూచించినట్లు నాగేశ్వరరావు పంతులుగారి దివ్యవాణిని ఆకాశవాణి వినిపించాలి, ఆయన సాహిత్య సేవపై పరిశోధనలు, గోష్ఠులు జరుగాలి.

ఇక్‌బాల్ అవుర్ ఇన్సాన్ :

సాహిత్య అకాడమీ, ఆంధ్ర సారస్వత పషత్తు, సుకేలానికేతన్ ఏప్రిల్ 19, 20, 21 22 లలో జంటనగరాల పౌరులకు సుష్ఠు గొప్ప సాహిత్యపు విందులు చేశాయి. 19వ తేదీ సాయంకాలం ఉరుదూ హాలులో జరిగి ఇక్బాల్ శతజయంత్యోత్సవములో అధ్యక్షత వహి చిన డాక్టర్ కుమార్, "ఇక్బాల్ అవుర్ ఇన్సాన్ (ఇక్బాల్— మానవుడు) అనే గ్రంథాన్ని ఆవిష్క రించిన డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, జీనత్ షాజిదా, రఫియాసుల్తానా, అష్గర్‌హుసేన్, అబీద్ ఆలీఖాన్, ఇదివెంటి కృష్ణమూర్తి "సారేజహాం సె అచ్ఛా హిందొస్తాం హమారా" అని ఎలుగెత్తి చాటిన ఇక్బాల్ వ్యక్తిత్వాన్ని, రచనా చాతుర్యాన్ని విరాట్ స్వరూపుడు అయిన భగవంతుడే వచ్చి ఎదుట నిలబడినా జంకరాదని ప్రవచించిన ఆశ వాదాన్ని, మానవుడు స్వశక్తిపై ఆధారపడినప్పుడే పురుషార్థాలను సాధించగలడనే సత్యాన్ని గురించి ప్రసంగించారు.

20వ తేదీన సాహిత్య అకాడమీ ప్రచురణలు, ఉత్తర రామచరిత్ర—శిల్పము, మృచ్ఛకటికం, తెలుగు వ్యాఖ్యానం, బ్రవున్ ఇంగ్లీషు, తెలుగు నిఘంటువు, కావ్య పరిచయాలు, వసు చరిత్రపై ప్రసంగాలు, తెలుగు వ్యాసం నూరేండ్లు అనే గ్రంథాలను విద్యామంత్రి శ్రీ మండలి వెంకట

(45వ పేజీ చూడండి)

మినీ ఇంటర్వ్యూ



'హలో ! బాబీ !' అంటూ ఈలవేసి - సైకిల్‌మీద మెరుపులా పారిపోయాడు ఓ అబ్బాయి, ఓ అమ్మాయి మాసి.

'నిన్ను బాబీ అంటారా ?' అని అడిగాను అమ్మాయిని.

'లేదండీ !... బాబీ సినిమా వచ్చాకా ఈ రోడ్ రోమియోలకు కొత్త ఊతపదం దొరికింది !' అంటూ నవ్వేసింది ఆ అమ్మాయి.

ఆ అమ్మాయిపేరు ఆర్. హైమావతి. అమ్మాయిల కాలేజీలో చదువుకుంటోంది. పాటలు పాడుతుంది. నాట్యం నేర్చుకుంటోంది. నాటకాలలో నటించడం సరదా !

'అమ్మాయిలకు ప్రత్యేకంగా కళాశాలలు వుండాలి!... ఎందుకంటే, అబ్బాయిలంటే మరీ బిడియపడే అమ్మాయిలు వుంటారు ! వాళ్ళు కో ఎడ్యుకేషన్‌లో చదవలేరు !...కానీ, కో ఏడ్యుకేషన్‌లో అయితే మంచి పోటీ వుంటుంది ! అదే నాకు ఇష్టం !' అంది.

హైమావతికి సినిమాలంటే చాలా ఇష్టం ! విజయనిర్మల, జయబాధురి అభిమాన తారలు. రాజబాబుహాస్యం, కిశోర్ పాటలు అంటే చెవి కోసుకుంటుంది. పెద్ద చదువులు చదివి...పెద్ద ఉద్యోగం చెయ్యాలన్నదే హైమావతి ఆశయం. —గీతా ఫీచర్స్

సంధ్యాకాంతుల రంగులు లత మొహాన పడి మారుతున్నాయి! కిటికీలో నుండి తదేకంగా బయటకు చూస్తోంది. అంతగా ఆమె చూస్తున్న దృశ్యం ఏమిటాఅని ఆమె వెనగ్గా వెళ్లి నుంచున్నాడు సురేష్.

జీవితమా-నటనా

ఆనందమోహన్

జనం హడావుడిగా వున్నారు. కార్లు పరిగెడుతున్నాయి. అంతే. అంతకన్నా అతనికి ఏమీ కనపడలేదు. కొంచెం ప్రక్కగా జరిగి ఆమె కనులవైపు చూసి, ఆమె ఏటువైపుచూస్తున్నదో అటుచూసాడు. అక్కడో దృశ్యం కనపడింది, కాని అతడు దానికంత ప్రాముఖ్యత నివ్వలేదు. నెమ్మదిగా పిలిచాడు "లతా !"—అని.

ఎప్పటినుండో బయటకు చూస్తున్నలత ఉలిక్కిపడి, అతనివైపుచూసి చిన్నగా నవ్వింది. ఆ నవ్వులో, ఆకళ్లలో ఏదో కొట్టొచ్చినట్లు వెలితి కనపడుతోంది సురేష్‌కి.

"ఎంతసేపయింది వచ్చి"—తిన్నగా టేబుల్ దగ్గరగా వెళ్లి పుస్తకాలు సర్దసాగింది లత.

"ఇప్పుడే కాని ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్—" సురేష్.

తలతిప్పి అతని వంకచూసింది లత.

"ఆలోచించడంలేదు....చూస్తున్నాను—" లత.

"ఏమిటి"—చిరునవ్వు.

చెప్పబోయింది. కాని ఆగిపోయింది. విసురుగా వెనక్కి తిరుగుతు.

"ఎందుకులే బావా...! చెపుతే నవ్వుతారు"-అంది. అతడు తల్రతిప్పి కిటికీలోనుండి బయటకు చూసాడు. ఏంకనపడలేదు. ఇంక అతడు ఆ విషయాన్ని అంతగా పట్టించుకోదలుచుకోలేదు.

"సరేగాని... ఇలారా చూస్తాను"— చేతిలోని స్టెతస్కోప్‌ను మెడలో పెట్టుకుంటూ అన్నాడు. సురేష్. వచ్చి అతడి ఎదురుగ కూర్చుంది. పరీక్ష చేస్తున్నంతసేపూ అతడి ముఖం గంభీరంగా ఉంది. చివరకు నిట్టూర్చి వెళ్లి కుర్చీలో కూర్చుని, చేతి రుమాలతో నుదురు తుడుచుకున్నాడు.

"ఏం తెలిసింది. బావా" చిరునవ్వుతో అడిగింది లత.

ఆమెవైపు చూసాడు సురేష్ "నీకు తెలియంది" అని నవ్వాడు. "చెప్పు"లత "ఏమిటంతగా నీవు చూస్తున్న దృశ్యం"— ఆమె కళ్ళలోకి లోతుగా చూస్తూ అన్నాడుసురేష్. చూపు తప్పించుకుంది లత.

"ఉండు బావా ! కాఫీ తెస్తాను"—అంటూ వెళ్లింది లత.

అతడు లేచి కిటికీ దగ్గరగ వెళ్లి నుంచున్నాడు.

ఎందుకంత కొత్తగా ఉంది లత ఈ రోజు. ఎందుకామె కళ్లలో కొట్టొచ్చినట్టు అంత దైన్యం కనపడుతోంది. ఒకవేళ ఆమె భవిష్యత్ గురించి ఆమెకు తెలియలేదు కదా! బాధపడసాగాడు సురేష్.

"ఏం బావా అలా బిగుసుకుపోయావ్"—హటాత్తుగా లత పలకరించడంతో తొందరగా తన బాధ మార్చుకోవలసి వచ్చింది సురేష్‌కి. ఆమె అందించిన కాఫీ కప్పును అందుకున్నాడు. ఆమె వెళ్లి ఒళ్లో దిండు పెట్టుకుని మంచంమీద కూర్చుంది లత. అతడు టేబుల్ అంచునే కూర్చున్నాడు. ఆమె అతడివైపే చూస్తోంది. అది అతడికి కొత్తకాదు. ఇందాక లత చూస్తున్న దృశ్యం ఏమిటా ? అని అతడు ఆలోచిస్తున్నాడు. ఆమె మనసు ఏమాత్రం అతనికి తెలిసినా, ఆమె చూస్తున్న దృశ్యం ఇట్టే అర్థం అయిపోయేది.

"దాని ద్వారా గుండెల 'దడ' తెలుసుకున్నావ్, అలాగే గుండెలలోని గుబులును బయటకు వెళ్లడించే సాధనం ఉందా"—రెండు అరచేతులలో ఉన్న ఆమె ముఖం వికసించిన పద్మంలాగ ఉంది.

"ఉంది"—ఖాళీ అయిన కప్పుని టేబుల్ మీద పెట్టాడు. "

"ఏమిటి ?"—అడిగింది.

"కవిత్వం"—కొంచెం నవ్వాడు. పెదాలకంటిన కాఫీని తుడుచుకుంటూ కాసేపు మౌనంగా ఉన్నలత:

"అది వ్రాయడం చేత కాకపోతే"—అనింది.

"మనసు విప్పి నూటిగా చెప్పేయడమే"—కుర్చీలో కూర్చుని వెనక్కివాలాడు. విరక్తిగా నవ్వింది లత.

"కష్టం, చాలాకష్టం బావా. మాటల కందని భావాలు మనసులో ఉంటాయి"—కనులెత్తి ఆమెవైపు చూసాడు సురేష్. ఆమె ఎటో శూన్యంలోకి చూస్తోంది.

"ఈరోజు ఏ నవల చదివావ్"—సురేష్.

"ఏం"—ప్రసంగం మార్చిన అతనివైపు వింతగా చూసింది.

"ఊహూ.... ఏం లేదు. మాటలు బరువుగా వస్తుంటె"

వెల్చగా నవ్వింది లత— "నిజమే ఒక నవల చదువుతే.... ఆనవల నీడలు, అందులోని పాత్రల వ్యాయలు మన మనసులో మెదులుతాయి, కాని నా మనసులో ఇప్పుడేవి లేవు."

"అంటే"-కనుబొమ్మలెత్తి ఆమెవైపు చూసాడు సురేష్.

"ఏమీ . . .నవల చదవలేదని"—లత.

కాసేపు మౌనంగా ఉన్నారిద్దరు. సురేష్ లేచి ఆమె దగ్గరగా వెళ్ళాడు.

"మనిషి జీవిత సమరంలో నిలవడానికి ముఖ్యమయింది ఏమిటిబావా"—జరిగింది, అతనికి చోటివ్వడానికి. కానీ అతడు కూర్చోలేదు. ఆమె కూర్చోమని చెప్పలేదు.

"విశ్వాసం"—అన్నాడు సురేష్.

"అది ఎలా వస్తుంది"—మునిపంటితో చేతి గోరును కొరుక్కుంటూ అడిగిందిలత. జవాబుకు కాసేపు ఆలోచించవలసి వచ్చింది సురేష్.

"జీవితంలో మనం సాధించిన విజయాలవలన, మనకి ఏర్పడిన స్నేహితులవలన, మనపై ఇతరులు చూపెట్టే ఆకర్షణవలన."—

"నీకు ఉందా బావా ఆ విశ్వాసం"—అతడివైపు చూసింది. లత. చిన్నగా నవ్వాడు సురేష్.

"ఉంది. ఉంది కాబట్టే ఈ రోజు డాక్టర్‌ని కాగలిగాను."—అతడి మాటలలో కొంచెం గర్వం కదిలింది. ఆమె మనసు ఒక్కసారిగా బాధతో నిండిపోయింది. అవును నాకే ఆప్యాయతకు కరువేమిటి అనుకుంది లోపల.

"నిజం చెప్పు లతా.... ఎందుకంత బాధగా ఉన్నావ్ ఈ రోజు"—అతడు అంత దగ్గరగా వచ్చి, మెత్తగా అడుగుతుంటే అంతవరకు ఒంటరిగా తనలో తను పడుతున్న బాధ, తన మనసులో కరుడుగట్టిన బాధ కరిగి ప్రవహింపబోయింది. కానీ బలవంతాన ఆపుకుంది. అందుకేనేమో ఆమె మొఖం కందింది. ఒంగుని ఆమె మొఖంలోకి పరీక్షగా చూసాడు.

"నేను వస్తా"—అని, అతడు బయటకు వెళ్ళిపోయాడు.

"ఏం బాబు ఎలా ఉంది ?"—మామయ్యగారి పలకరింపుతో తలవంచుకుపోతున్న అతడు తలెత్తి.

"బాగానే ఉంది మామయ్యా !... ....'—ఇంకా ఏదో అనబోయి ఆగిపోయాడు సురేష్. అది గ్రహించిన ఆయన.

"ఏం బాబు...ఏమిటి నీ సందేహం ? అడుగు"—ఆప్యాయతగా అన్నారు.

"అబ్బే ఏమికాదు....మామయ్యా...ఒక్క విషయం తన గురించి, తన భవిష్యత్ గురించి లతకు తెలియడానికి అవకాశం ఉందా ?"— ఆయన కళ్ళలోకి చూస్తూ అన్నాడు సురేష్.

"లేదు...లేదు...ఏం....బాబు....అలా అడిగావ్?" ఆయన కళ్ళు భయంతో పెద్దవయినాయి.

"భయపడకండి మామయ్య ... ఆ అవకాశం రాకుండా జాగ్రత్తగా ఉండండి అంతే"—అని ఒకడుగు ముందుకువేసి...ఆగి ఆయనవైపు చూసినవ్వి

"స్టెతస్కోప్ మర్చిపోయాను మామయ్యా"—అని లోపలికి వెళ్ళాడు. స్టెతస్కోప్‌ను అందుకొని లతవైపుచూసాడు. అటువైపు మొఖం తిప్పుకొని పడుకొని ఉంది. పరీక్షగా చూస్తేగాని తెలియదు. ఆమె భుజాలు ఎగిరెగిరి పడటం. అతడి భ్రుకుటి ముడిపడింది. ఆమె సంగతి అతనికి ఆశ్చర్యంగా ఉంది. ఆమె సంగతి ఏమిటో తెలుసుకోవాలని అతడు దృఢంగా అనుకున్నాడు.

"లతా"—ఉలిక్కిపడి అతనివైపు తల తిప్పింది లత. ఏడ్వడంవలన కళ్ళు ఎర్రపడినాయి. నవ్వు ముఖంలో కనపడిన బావని చూడగానే తత్తరపడింది. పైట కొంగుతో కండ్లు తుడుచుకుంది. లేచి కూచుంటూ,

"ఏం బావా ?! మళ్ళీ వచ్చావ్ ?"—

అతను నెమ్మదిగా ఆమె దగ్గరకు వెళ్ళాడు. భుజాలమీద చేతులువేసి,

"నిజం చెప్పు ! ఏమిటి నీ బాధ ?" అడిగాడు

తలదించుకుంది లత.

"నిజం చెప్పు....చెప్పులతా....ఏమిటి నీ బాధ ? ఎందుకీరోజు ఇంత వేలగా వున్నావ్ ?"

లత కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"చూడులతా ! పుట్టిన ప్రతి మనిషికి బాధ లుంటాయి. కారణము, కాని అవి తీర్చుకోవడం లోనే మనిషి యొక్క గొప్పదనం బయటపడు తుంది.....చెప్పులతా. ఇందాక నువ్వంతగా చూసిన దృశ్యమేమిటి ?"

అతనిమాటకు ఆమె తలెత్తి కిటికీలోనుండి బయటకు చూసింది. మరుక్షణం ఆమె పలుపటి పెదాలమీద చిరునవ్వు మెరిసింది.

"బావా ! మనిషి జీవిత సమరంలో నిలవటానికి విశ్వాసంకన్నా ఆప్యాయత రావాలి కదా ?"

అవునన్నట్లు తలూపాడు.

"మనిషికి ఆప్యాయతనేదిగుండెలలోనుండి పొంగుకు రావాలిగానీ పనిగట్టుకొని కృత్రిమంగా చూపేదికాదు కదా ?"— అతని భృకుటి ముడిపడింది. సురేష్‌కి ఆమె స్థితి కొంచెం కొంచెం అర్థమవుతుంది.

"చెప్తాను బావా ! నీకే చెప్తాను. ఇన్నాళ్ళు నా గుండెలో గమ్యం తెలియక స్వేచ్ఛగా విహరిస్తున్న

పెద్ద కథ

ఆలోచనకు కళ్ళెంవేసే రోజు ఈ రోజుగా చేసు కుంటాను, మాటలకందని భావాలను నీకు అర్థ మయ్యేటట్లు చెప్పకపోయినా, నా స్థితి నీ కర్థమయ్యే టట్లు చెప్పగలను.


ఇందాక నేను చూస్తున్నది బహుశా నీవు చూసే వుంటావు కానీ దానికంత ప్రాముఖ్యత యిచ్చి వుండవు అటు చూడు బావా ! చెత్తకుండీ ప్రక్కన కుక్క తన పిల్లని నాకుతున్న దృశ్యం. అదే నేను చూస్తున్నది.

నిజంగా బ్రతకాలంటే బాధల్లోవున్న మన మనసు తియ్యటి వూహలతోనిండాలంటే ఆప్యాయత సంఘ టనలే మనం నెమరు వేసుకోవాలి.

నాకు నన్ను ప్రేమించే తల్లిదండ్రులున్నారు. అభిమానించే నీవున్నావు. ఆశలు తీర్చే డబ్బుంది. అందరూ నా క్షేమంకోరతారు. కానీ....కానీ... బావా! ఏదో వెలితి అందరిలోను నాకు కనపడుతున్నది. ఆఖ రకు నీవు కూడా నాతో అంటీఅంటనట్లు మాట్లాడ తావు.మీరందరూ నాతో ఆప్యాయంగా మసలటంలేదు. మీ అందరిలో తెచ్చిపెట్టుకున్న ఆదరణ కనపడు తున్నది. బావా !...మీరందరూ నాతో, నా జీవితంతో ఆటలాడుతున్నారు. ఏదో రహస్యాన్ని నాకు తెల్పకుండా దాస్తున్నారు. మొత్తానికి ఏదో వుంది. నానుండి మీరు దాన్ని దాచలేరు.

చూడు బావా ! నేను చిన్నపిల్లనుకావు. నాకూ వ్యక్తిత్వం, లోకజ్ఞానం వుంది. చూడుబావా ! కృత్రిమమైన ఆప్యాయతకు అలాగ పొంగుకు వచ్చే ఆప్యాయతకు బేదంవుంది. అది తెలుసుకునే పరిజ్ఞానం నాకుంది.

బావా ! మీరంతా నాతో ఎందుకిలా వుంటునారో



నాకర్థం కావటంలేదు. నాకు తెలియదు. అయినా తెలిసికోవాలని నాకులేదు. కానీ...నిన్నుఒక్కటిమాటుకు, నిన్ను చేతులెత్తి ప్రార్థిస్తున్నాను. కనీసం నీవైనా ... నాతో చనువుగా వుండు. మనసు విప్పి మాట్లాడు. అంధకారం అలుముకున్న నా అంతరంగాలకు వెలుగును ప్రసాదించు"

* * *

"ఇంతకీ నిజంగా లత అన్నట్లు ఏమైనా రహస్యం వుందా ?" అడిగాడు సురేష్ స్నేహితుడు మను.

ఇంతవరకు మాట్లాడటంవలన కాసేపు మాట్లాడలేకపోయాడు, సురేష్.

తలెత్తి ఆకాశం వంక చూసాడు. తిరిగి తలదించుకొని,

"ఉందిరా."

"ఏమిటి ?"

"లత ఇంకా ఒకటి, రెండు సంవత్సరాలకంటె ఎక్కువ కాలం బ్రతకదు" అతని గొంతు జీరవోయింది.

"నిజమా"

"అవును" బరువుగా అన్నాడు సురేష్.

కాసేపు మవునంగా ఉండిపోయారిద్దరూ.

"రోజూ లత ముఖాన్ని చూడలేకపోతున్నా బ్రదర్." కుర్చీలో జారగిలపడ్డాడు సురేష్.

ఇద్దరూ సుమారు పావుగంట సేపు మాట్లాడలేకపోయారు.

"మనూ ఈ విషయంలో నీ సలహా ఏమిటి ?" —అతని వంక చూసాడు సురేష్. చదువుతున్న పేపర్ని మడచి టేబుల్ మీద పడేసాడు. కళ్లజోడును సర్దుకుని ఒకసారి వళ్లు విరుచుకొని,

"సలహా విని వూరుకోవటమేనా ? . . . ఆచరించడం . . ?"

"లేదు మనూ. ఆమె ఆనందం కోసం నేనేమైనా చేస్తాను. కానీ . . "

జీవితమూ — నటనా

"నాకు తెలుసు. ఆమెను ముడిపెట్టుకొని నీ జీవితాన్ని అంధకారం చేసికోలేవు. అంతేనా ?—"

తప్పుచేసినవాడిలాగ తలవంచుకున్నాడుసురేష్.

"ఎందుకు బ్రదర్. అలా తలవంచుకుంటావ్ ? నీ జీవితం నీవు బాగుచేసుకుంటే. దాన్ని స్వార్థం అనరు. ఒక విధంగా నీవు చాలా గొప్పవాడివి. ఎందుకో తెలుసా ? క్షణికమైన త్యాగబుద్ధితో ఆమెను వివాహం చేసుకుంటే భవిష్యత్ ఎంత అధఃపాతానికి జారుతుందో దూరదృష్టితో ఆలోచించి నిన్ను నీవు నిగ్రహించుకొన్నావు. రియల్లీ అయ్ అప్రీషియేట్ యు."

"థాంక్స్ ! నీ వొక్కడివే నన్ను సరిగ్గా అర్థం చేసుకున్నావు !" నెమ్మదిగా అన్నాడు సురేష్.

"ఆల్‌రైట్ ! జరిగింది జరిగిపోయింది. యు డోన్ట్ వర్రీ ఎబవుట్ పాస్ట్. ఇందులో నీకు సలహా యివ్వదలుచుకున్నాను".

"ఏమిటి ?"

చెప్తానన్నట్లు తలూపి సిగరెట్టు వెలిగించాడు, మను. వదిలిన పొగ పైపైకి పోతున్నది. దాని వంకే చూస్తున్నారిద్దరూ.

"సురేష్ ! విషయం చెప్తున్నప్పుడు కంగారు పడకు. పూర్తిగా విని నిర్మలమైన మనసుతో అర్థం చేసుకో." — ఆగాడు మను. ఆగలేకపోయాడు సురేష్.

"చెప్పు" కుర్చీలో ఉత్సాహంగా ముందుకు వంగాడు.

"లతను ప్రేమించు . . . "

"వాట్ !" కోపంగా అన్నాడు సురేష్.

"లెట్ మి టెల్ సురేష్. ఐమీన్ . . లతను ప్రేమించినట్లు నటించు."

"వాట్ ! ?"

"ఆమె మనసుకు ఆనందాన్ని కలిగించు. ఇంత వరకు ఆమెలో అలుముకున్న భావాలను ద్రోలు. మనసు విప్పి ఆమెతో స్వేచ్ఛగా మాట్లాడు. నీది నటనని ఆమెకు తెలియకూడదు."

"మరీ. మరీ . . . "

"నాకు తెలుసు నీ సందేహం. ఆమె పెండ్లి చేసుకోమంటుందనేగా. అది కొన్ని సంవత్సరాల వరకు నెట్టుకురావటం నీ చాకచక్యం మీద ఆధారపడి ఉంది".

"అంటె నీ ఉద్దేశ్యం . . ?"

"ఇంకా అర్థం కాలేదా ? అన్నీ నోటితోనే చెప్పాలా ? ఆమె ఎలాగో ఒకటి రెండు సంవత్సరాల కంటే ఎక్కువ బ్రతకదు కదా. కనీసం ఈ తృప్తితోనైనా ఆమె మరణిస్తుంది."

"మనూ !" కుర్చీలోంచి లేచాడు సురేష్. తిరిగి అతడే,

"ఆమె జీవితంతో ఆటలాడుకోవడం మనసున్న మనిషి చేసే పనికాదు." —

"పొరపడుతున్నావు సురేష్. కేవలం ఆమె సంతృప్తికోసం మనం నటిస్తున్నాం. అధామె జీవితంతో ఆడుకోవటంకాదు. నిర్విస్తంగా జీవిస్తున్న ఆమెకు ఆనందాన్ని, ఆత్మతృప్తిని పంచటం అవుతుంది." మను.

"మనూ ! నేను . . . నేను . . . అలా నటించగలనా ?" సురేష్.

"అది నీ మనసులో ఆమెను ఎంతగా సంతోష పెట్టాలని ఉందో దానిమీద ఆధారపడి ఉంది." మను.

నిర్లిప్తంగా తిరిగి కుర్చీలో కూలబడిపోయాడు సురేష్.

తలవంచుకున్న అతడు తలెత్తి మనువైపు అనుమానంగా చూస్తూ,

"మరి . . . నీ చెల్లి విషయం . . ? . . తను . . . నన్ను అపార్థం చేసుకోదుకదా ? !"

"అదేమిటో నే చెప్తాగా ! . . . వస్తా ! . ."

శత్రుఘ్న సిన్హాను పోలిన రవికుమార్!



మనిషిని పోలిన మనిషి వుండకూడదా? ఎందుకు కూడదు అన్న సమాధానాన్ని యిస్తున్నాడు శత్రుఘ్న సిన్హాను పోలిన యీ రవికుమార్.

ఇతడి జన్మస్థలం అంగలకదురు. తెనాలి వి. ఎస్. ఆర్. కళాశాలలో బి. ఏ. దాకా చదివాడు. అప్పుడే "భజంత్రీలు, చివరకు మిగిలింది" నాటకాలలో పాల్గొన్నాడు. డిగ్రీపుచ్చుకోకుండానే, పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో చేరడం, అక్కడయాక్టింగులో డిప్లొమా పొందడం జరిగింది.

శిక్షణకాలంలో శత్రుఘ్నసిన్హా, ధర్మేంద్ర లాంటి పెద్ద నటులు యీ రవికుమార్‌ని మెచ్చుకునేవారట. అక్కడున్నప్పుడు డ్యాన్సింగు, ఫైటింగు, స్విమ్మింగ్, హార్స్‌రైడింగు నేర్చుకున్నాడట.

ఇంటగెలిచి రచ్చగెలవాలి అన్న సిద్ధాంతం ప్రకారం హిందీలో రెండు మూడు అవకాశాలు వచ్చినా, వాటిని కాదని తెలుగులో నటించే ప్రయత్నంలో నిమగ్నుడై యున్నాడు.

ఇతడికి ఫణిమాధవీకంబైన్స్ నిర్మాతలు రాజేంద్రప్రసాద్, సుబ్బారావుగార్లు "దొరబాబు"లో నాలుగు సీన్లున్న విలన్ వేషాన్ని యివ్వడం జరిగింది. ఆ వేషాన్ని బాగా చేశాడు అని దర్శకుడు తాతినేని రామారావు యోగ్యతా పత్రం యివ్వడం జరిగింది. నటసామ్రాట్ ఆశీస్సులు రవికుమార్‌కి లభించాయి.

ఇప్పుడు రవికుమార్‌కి విలన్ వేషాలు యివ్వడానికి యీ క్రిందివారు వాగ్దానం చేసినట్లుచెప్పాడు.

అమృతాఫిలింస్ బాలయ్య, ప్రతాప్‌ఆర్ట్సు రాఘవ, అన్నపూర్ణాసినీ ఎంటర్‌ప్రైసెస్ క్రాంతి కుమార్, రాజ్యంపిక్చర్స్ శ్రీధరరావు, చందా ఫిలింస్ భాస్కర్ అతడిచ్చిన లిస్టులో ముఖ్యులు.

రవికుమార్‌ని చూస్తే, శత్రుకి స్వయానా తమ్ముడా అనిపిస్తుంది. ఒక పేజీ డైలాగు నిచ్చి చదవమన్నాను. డెలివరీ మూవ్‌మెంటుచక్కగా వుంది. అనిపించింది. ఇతడి ఎత్తు అయిదడుగులా, తొమ్మిది అంగుళాలు. ఛాతీ 38 అంగుళాలు.

— శ్రీనివాస్



Interpub/BB/47/74
మరపురాని క్షణాలు
మీరెలా ఉండాలను
కుంటారో బిన్నీకి తెలుసు
మీ అభిష్టానికి అనుకూలంగా
మీ పనులలో తోడ్పడే ఉత్తేజ
పూరితమైన రకరకాల టెరీన్
బ్లెండ్లను బిన్నీ సమర్పిస్తోంది.
ముఖ్యంగా మరపురాని మధుర
క్షణాలకు అనువైనది.
బిన్నీ
TERENE® బ్లెండ్స్
మేము చాలా మారి పోయినాము-మీ లాగానే !

"అరె . . అరేయ్ ! . . . నా సమస్య నాకు
లేసి . . నీవు వెళ్లిపోవటం . . ."
మను నవ్వి, "బాగుందే ! ఇందాక సలహా అడి
ప్రి. ఇప్పుడు సమస్యంటున్నావు. చూడు బ్రదర్.
తంలో స్నేహితులు కేవలము నీమీద నీకు
్వాసాన్ని కలిగించటానికే. ఏ సమస్యనైనా
అంతట నీవు తీర్చుకొనే . . వ్యక్తిత్వాన్ని
గి ఉండాలి. అది ఎప్పటికయినా మంచిది.
ేబై." అక్కడినుండి వెళ్లిపోయాడు.
అతడు వెళ్లిన వైపే చూస్తుండిపోయాడు
రేష్. చాలాసేపు అలాగే కూర్చుండిపోయాడు.
ోచనలతో అతని బుర్ర వేడెక్కుతోంది.
తంలేని సంఘర్షణ అతని మదిలో రేగింది.
రకు ఒక నిట్టూర్పు విడిచాడు.

* * *

"గుడ్ ఈవినింగ్ —" ఏదో నవల చదువు
న్న లత తలెత్తింది. మరుక్షణం సిగ్గుతో
ించుకుంటూ.
"రా ! బావా ! —" అంది. చదువు
న్న పుస్తకాన్ని మడిచి మంచం మీద పడేసింది.
"ఈ రోజు నా పుట్టిన రోజు లతా"—
ుక్కున అతనివైపు తల ఎత్తి చూసింది లత.
మే అతనినుండి తెలియనది ఏదో వింత కాంతి
కాశిస్తోంది.
"విష్ యూ హేపీ బర్త్ డే"— తడుముకుని
ింది లత.
"అలా అంటే సరిపోదు. ఈ రోజు నేను
ప్పినట్లు వినాలి"— నవ్వుతూ అన్నాడు సురేష్.
సేపు ఇద్దరూ మ వు న ం గా ఉండిపోయారు.
"నీవు నా మీద ఎప్పుడూ పెత్తనం చెలా
ంచలేదు కాని, నేను కాదనేదాన్ని కాను"—
ప్పింది లత. ఆ న వ్వు లో ఈ రోజు జీవం
నపడింది సురేష్‌కి.
"సరే తయారవ్వు"— అన్నాడు.
"ఎక్కడికి"—
"అదిగో . . . అవన్నీ నీకనవసరం . . . నేను
మ్మన్నాను. రా "— సురేష్ మాటలకి ఆశ్చర్య
ోయింది లత. కొత్తగా ఉంది సురేష్ ప్రవర్తన.
రిశీలనగా అతని ముఖం వంక చూసింది. మనసు
ోని భావాలను బయటకు చూపకుండ,
ందు కుండలా తొణకటం లేదు. లేచి తయారయి
చ్చింది.
"పద"— తలెత్తి చూశాడు సురేష్. ఆశ్చర్య
ోయాడు. ఎప్పుడూ ఆమెను సామాన్యంగా
ాడా చీరలోనే చూసాడు కాని, అలంకరణలో అలా
ూడ లేదు. చాలా అందంగా ఉంది. లేచి
ుద్దరు బయటకు వెళ్లారు.
"వస్తున్నాగా ఎక్కడికో చెప్పకూడదా"—లత
"చెప్తాను. సినిమాకి"—సురేష్.
సినిమా చూస్తున్నంత సేపు ఆమె ముఖం
వైపు పరీక్షగా చూస్తూనే ఉన్నాడు సురేష్.
మధ్య మధ్యలో ఆమె మనసులో దడగా ఉన్నా,
ఒకటి రెండు సార్లు . . . ఆమె చేతిని తన చేతి
లోనికి తీసుకుని ప్రేమగా నిమిరాడు సురేష్.

జీవితమూ — నటనా

సినిమా అయిపోయిన తరువాత యిద్దరు నెమ్మదిగా నడక ప్రారంభించారు.

"ఎలా ఉంది సినిమా"— సురేష్.

"బాగానే ఉంది"— లత.

ఆమె వైపు తిరిగి . . . "ఏం ? ఈ రోజు ఇలా ఉన్నావ్"— సురేష్

చిన్నగానవ్విన లత "సంతోషం ఎక్కువై"—

"నిజంగా ?"— అతడు ఉత్సాహంగా అన్నాడు.

"నిజం"— లత

కాసేపు మవునంగా నడిచారు యిద్దరు.

"ఎందుకో"— ప్రశ్నించాడు సురేష్.

తలను పూర్తిగా వంచేసింది లత. అడుగులు తడబడుతున్నాయి. గుండె బరువయింది.

"ఇన్ని రోజులు నీతోకలసి ఉన్నాను. ఏనాడయినా నీవు చెప్పావా నీ మనసులో అభిప్రాయం"—సురేష్.

"దేన్ని గురించి" —లత.

"తెలియనట్లు అడగకు" —సురేష్.

"సు...రే...ష్"—అతడికి దగ్గరగావచ్చింది.

"ఊ"—ఆమెకు మరింత దగ్గరగా జరిగి పెదాల చేయి కలిపాడు — సురేష్

ఇంటికి వచ్చిన లత పరిగెత్తుకుంటూ వచ్చి మంచం మీదపడి ఆనందం పట్టలేక దిండును గట్టిగా కావలించుకుంది.

* * *

కొన్ని నెలలు గడిచాయి. లత ప్రపంచం సురేష్. ఆమెకళ్లలో కొట్టొచ్చినట్లు ఆకర్షణ కనబడుతోంది. యింట్లో చలాకీగా తిరుగుతున్న లతను చూస్తుంటే ఆ తల్లి, తండ్రులకు ఆనందంపొంగి, భవిష్యత్ జ్ఞాపకం రావడంతో అది చప్పగావల్లారి పోతుంది.

పూర్వం తరచూ నవలలు చదివే లత యిప్పుడు వాటిని అంటనే అంటడం లేదు. ప్రతిరోజూ ఆమె ఆలోచించేది సురేష్‌గురించి. రోజు ఆమె కన్నులు ఎదురుచూసేది సురేష్‌కోసమే. సురేష్ సహచర్యంలో ఉన్నంతసేపే ఆమెకులోకం. అతడి పలుకులలోనే ఆమె వెన్నెల జల్లుల హాయిదనం. బహుశః అతడు వచ్చే సమయం అయిందనుకుంట రెడీగా వసారాలో నుంచుని ఉందిలత.

గేటు తెరచుకుని అతడు లోపలకి ప్రవేశించడం చూసిన లత మొఖం సూర్యుని కిరణాలుతాకిన పద్మంలాగ వికసించింది. ఎదురుగా వెళ్ళి అతని చేతులు పట్టుకుని గదిలోకి తీసుకెళ్ళింది.

"కూర్చో" —అన్నాడు సురేష్.

"ఎందుకు " —అల్లరిగా అనింది లత.

"చూడాలి"-అన్నాడు స్టెతస్కోప్‌నుచూపెడుతు.

"ఏం? ఎందుకు.....నాకిపుడేంజరిగిందని" —లత

"నీ గుండెలలో ఏముందో తెలుసుకోడానికి" —నవ్వుతూ అన్నాడు సురేష్.

"నీకు తెలియనివి ఏమున్నాయి" —కొంచెం సిగ్గు, కొంచెం కొంటెదనం కలిసినాయి ఆమె మాటలలో.

"చూడ కూడదా" —జాలిగా అన్నాడు సురేష్. ఎలా అయినా ఆమెను టెస్ట్ చేయాలి.

"చూడ కూడదని . . . నేననలేదే... ఈ శరీరంపై, నాపై నీకేనాడో అధికారం ఉంది... చూసుకో" —అతడి ముందుకు వచ్చికూర్చుంది లత

"వెరీ...గుడ్ అలా వుండాలి" —ఆమెను టెస్ట్ చేయడం ప్రారంభించాడు సురేష్. మధ్యలో బావా అని మాట్లాడింది లత.

"యిదిగో....నీవిలా అల్లరి చేస్తే . . ."ఆగిపోయాడు సురేష్.

"చేస్తే" —కొంటెగా అడిగింది లత.

"యిదిగో...నీవిలా మాట్లాడితే నాకు పని పడదు" —కోపంగా అన్నాడు సురేష్. అతడుకోపంలో ఎంతఅందంగా ఉన్నాడో....చూస్తూ...మవునంగా వుండిపోయింది లత. అయిపోయిన తరువాత.

"ఏం ఏమయినా ఉన్నాయా"—అని అడిగింది లత. మవునంగా ఉండి పోయాడు సురేష్. అతడి బుజాల మీదుగా చేతులువేసి....నుదుటిని ముద్దు పెట్టుకుంది లత. ఆమెను నెమ్మదిగా వదలించుకుంటు

"పద...బయటికి వెళ్దాం"అన్నాడు—సురేష్.

అతడు మామయ్య గదిలోకి ప్రవేశించాడు. ఆయనేదో పుస్తకం చదువుతున్నాడు.

"మామయ్యా !"

సురేష్ గొంతు వినడంతో జారిన కళ్ళజోడుని పైకెత్తికొని.

"రా బాబూ" అన్నారు.

"మామయ్యా! మీకొక విషయం చెప్పడానికి సంతోషిస్తున్నాను....."అన్నాడు సురేష్ ఎంతో సంతోషాన్ని అపుకున్న గొంతుకతో.

"నాకు సంతోషం కలిగించేదేముంటుంది?! చెప్పు..." అన్నారు నిర్లిప్తంగా.

"చూడండి మామయ్యా! లత మామూలుగా బ్రతికే సూచనలు కనపడు తున్నాయి...."

"బాబూ . . .!" సంతోషంతో ఆయనకంఠం వణికింది. (ఇంకా వుంది)

సీనియర్

డి.జి.కె.

“మిమ్మల్ని బాస్ పిలుస్తున్నారు సార్ !” — సేల్సు మేనేజరు గది ండి తన సీటుకి పోతూ చెప్పివెళ్లింది డెల్లా — మా సేల్సు మేనేజర్ కాన్ఫి షియల్ స్టెనో.

నన్ను “సార్ !” అని సంభోదించవలసి ప్పుడల్లా ఆమె ముఖంలో మారే రంగులు డడం నాకు సరదా.

స్టెనో అంటే ఏ పద్దెనిమిదేళ్ల పడుచు ల్లో అనుకునేరు. అందులోనూ పేరు డెల్లా గానే ఏ మినిస్కర్ట్లో ఆ మ్మాయి నో హించుకొనే ప్రమాదం కూడా లేకపోలేదు. ని మా డెల్లా 52 సం. ల వయస్సుతో, 5 సం. ల సర్వీసు, నిండైన ఆకారంతో గా ఆఫీసుకే అధికారిణిలా ఉంటుంది. కంపెనీ గ్లీషువారి యాజమాన్యంలో ఉండగా ర్వీసులో చేరిన డెల్లా నావంటి కుర్ర ఫీసర్లను “సార్” అని పిలవాలంటే మహా ధపడి పోతుంది. అవకాశం దొరికినప్పుడల్లా ర్వకాలపు ఇంగ్లీషు ఆఫీసర్లతో మమ్మల్ని ల్చి హీనపర్చడం, అటువంటి హేమా మీలవద్ద పనిచేసిన తను నా వంటి ర్కారు వద్ద పని చేయవలసి రావడం తన ర్భాగ్యమని నెత్తి కొట్టుకోవడం ఆమెకు బీ. డెల్లా వంటి వారు పాత స్మృతులలో బతుకుతూ, మార్పును హర్షించలేక, మారే కంతో మారలేక, తాము బాధపడుతూ తరులను బాధపెట్టే ‘నిన్నటి’ మనుష్యులు. ళ్లపై జాలిపడవలసిందేతప్ప మనం చేయ లిగిందేమిలేదు.

ఆలోచనల నుండి తేరుకొని గబగబా డిచాను సేల్సుమేనేజరు గదిలోకి.

మా సేల్సు మేనేజరు మలహోత్రాకి హాఉంటే ముప్పయి అయిదేళ్లు ఉంటాయేమో. అమెరికాలో బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్ అండ్ సేల్సుమెన్ షిప్‌లో ఎడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ పూర్తిచేసి ఇండియాకు తిరిగి వచ్చి మూడు నాలుగు సంవత్సరాలు అయి ఉంటుంది. ఈ కొద్ది కాలంలోనే అతను సంపాదించుకున్న పేరు ప్రతిష్టలు చూసి రోజురోజుకీ మార్కెట్‌లో వెనకబడిపోతున్న మా కంపెనీవాళ్లు ఎన్నో సౌకర్యాలూ, ఇంకెన్నో అధికారాలూ ఇచ్చి ఏరికోరి తెచ్చుకున్నారు సేల్సుమేనేజర్‌గా.

జాయినవుతూనే సేల్సు డిపార్ట్‌మెంట్ సెటప్ మార్పుచేయడం ప్రారంభించాడు మలహోత్రా. ఆ మార్పులలో ఒకటి ఇదివరకు లేని అసిస్టెంట్ సేల్సుమేనేజర్ పదవి సృష్టి, దానికి నా ఎన్నిక.

ఇంజనీరింగ్ డిగ్రీ తీసుకొని మెయిన్ టెనెన్సు ఇంజనీరుగా పదేళ్లపాటు పనిచేసిన నేను “సేల్సు”లో పడడంకూడా వింతగానే జరిగింది. ఏదో పై అధికారితో మాటమీద మాటవచ్చి ఉద్రేకంలో ఉద్యోగాన్ని వదులుకున్న నాకు మర్నాడు పేపరు తిరగేస్తుంటే ఈ కంపెనీవాళ్ల ఎడ్వర్టయిజ్‌మెంట్ కనిపించడం; ఖాళీగా ఉన్నానుకదా అని నేను ఊరికే ఒక అప్లికేషన్ వ్రాసి పడివేయడం, పదిహేను రోజుల్లో ఇంటర్వ్యూ జరగడం, మరొక పదిహేను రోజుల్లో ఎపాయింట్‌మెంట్ ఆర్డరు చేతికి రావడం జరిగింది.

ఆ ఆర్డర్ చూసి నా కళ్లను నేనే నమ్మలేక పోయాను. వాళ్లా ప్రకటనలో ఇంజనీరింగు డిగ్రీ ఉన్నవాళ్లు కావాలని వేసినా, అసలు సేల్సులో ఓనమాలురాని నన్ను సెలక్టు చేసుకోవడం నాకే అసమంజస మనిపించింది.

అదేమాటే చెప్పాను మలహోత్రాతో జాయినవడానికి వచ్చిన రోజున. దానికి అతని సమాధానం—“మిస్టర్ రావ్! మన కంపెనీకి ఉన్న ఏజన్సీలన్నీ ఇంజనీరింగ్ గూడ్సే. వాటిని అమ్మడానికి బాగా అనుభవమున్న సేల్సు ఇంజనీర్లు కంపెనీలో లేకపోలేదు. అయితే వాళ్లు ఎంత సేపూ మనం అమ్ముతున్న సామాన్లను ‘సేల్సు దృష్టి’తోనే చూడడానికి అలవాటు పడిపోయారు. అలా కాకుండా దానిని నిజమైన ఇంజనీరుగా చూసి దానిలోని మంచిచెడ్డలను నిష్పక్షపాతంగా నాకు తెలియజెయ్యగలిగే మనిషికావాలి నాకు. అందుకే మిమ్మల్ని సెలక్టు చేసుకున్నాను. చెడ్డ వస్తువునికూడా మంచిదానిగా అమ్మివేయగలను నేను. గాని అది నిజంగా మంచిదా కాదా అన్న విషయం నాకు మాత్రం తెలిసి ఉండాలి. అది చాలా అవసరం.”

అలా ప్రారంభమయింది నా కొత్త జీవితం.

ఉద్యోగంలో జాయినవుతూనే మలహోత్రా నాకు అప్పచెప్పిన పని – కంపెనీ అమ్ముతున్న అన్ని సామాన్లనూ జాగ్రత్తగా పరిశీలించి వాటి మంచి చెడ్డలపై రిపోర్టులు తయారు చేయడం.

ఆ పనితో మొదటి ఆరు నెలలూ ఆఫీసులోనే గడిపి, ఆ తర్వాత మెల్లిగా ఫీల్డువర్కు ప్రారంభించిన నాకు మూడు నాళ్లలోనే మొగంమొత్తింది.

నీతికీ, నిజాయితీకి ఈ లైనులో విలువ తక్కువ. ఏవేవో కబుర్లుచెప్పి ఆర్డర్లు సంపాదించుకోడానికి ఆరాటమేగాని, చెప్పిన మాటలు నిలబెట్టుకోవాలని చూసేవారు అరుదు. ఒక డిసిప్లెన్డ్ లైఫ్‌కి అలవాటు పడిపోయిన నాకు ఈ లైనులోని అవకతవకలు చూస్తే అసహ్యం వేసింది.

ఇందులో నాకు రాణింపు లేదనిపించింది.

ఆ మాటే మలహోత్రాతో చెప్పి నన్ను రిలీవ్ చేసెయ్యమన్నాను. గాని అతను నన్ను వారిస్తూ మరికొన్ని రోజులపాటు పనిచేసి చూడమనీ, అప్పటికీ ఈ లైన్‌కి అలవాటు పడలేకపోతే వేరే ఉద్యోగం చూసుకొని ఇది మానివేయ వచ్చుననీ నచ్చ జెప్పాడు.

ఆ మాటలు సమంజసంగానే తోచాయి నాకు. సరేనని బుర్రఊపి ఈజీవితానికి అలవాటుపడడానికి ప్రయత్నిస్తూ, ఇతరత్రా ఉద్యోగాన్వేషణకూడా మొదలు పెట్టాను'


2

“కమిన్ మిస్టర్ రావ్ !”—ఏవో పేపర్లు దీక్షగా చదువుకుంటున్న మలహోత్రా తలుపు చప్పుడుకి తలెత్తిచూసి నన్ను ఆహ్వానించాడు కూర్చోడానికి కుర్చీ చూపిస్తూ.

“ఎందుకో పిలిచారట ?” అన్నాను కూర్చుంటూ.

“అవును. మీరు ఆ మధ్య ‘హిల్‌మెన్’ ఫాన్లపై తయారుచేసిన రిపోర్టు చదివాను. చాలా ఘాటుగా వ్రాశారే”—అన్నాడు మలహోత్రా చిన్నగా నవ్వుతూ.

“అవును సార్ ! మన ఏజన్సీలన్నింటిలోకీ చెత్త అదే. ఏదో వాళ్ల కంపెనీపేరు మీదా, మన కంపెనీ పేరు మీదా ఆ ఫాన్లు అమ్మ



నేను అత్యధిక సౌలభ్యం గలవని పేరు పడ్డ బ్లేడ్‌లనూ, అంతరిక్షంలోంచి ఊడిపడిన బ్లేడ్‌లనూ వాడాను.
కత్తి పదునుగల బ్లేడ్‌లూ మరియు చిత్రమైన లోహములు వెదజల్లబడి రూపొందింప బడిన బ్లేడ్‌లూ వాడాను.
కాని ఎంత గొప్ప పేరువడిన బ్లేడ్ వాడినా చర్మం తెగటం, మండడం, గాట్లుపడడం మాత్రం తప్పలేదు.
చివరకు సిల్వర్ ప్రిన్స్ వాడాను అది కేవలం వాగ్దానాలు మాత్రమే చేయని బ్లేడ్–దాంతో నేను నున్నగా, శుభ్రంగా క్షౌరం చేసుకోగలిగాను.
సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని, శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్
SILVER PRINCE
STAINLESS
సిల్వర్ ప్రిన్స్-క్షౌరం చేసుకొన్న ప్రతిసారి ఆనందానుభూతినిచ్చేందుకు
సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్లేడ్‌తో శుభ్రమైన నున్నని క్షౌరాలు వీలవుతాయి. ప్రతి సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్ పురోగమించిన భారత దేశ సాంకేతిక విజ్ఞానంతో, దిగుమతి చేయబడిన
SILVER PRINCE
SILVER
PRINCE
STAINLESS
స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడుతుంది. ఈ కారణాలవల్ల క్షౌరం చేసుకొనేటప్పుడు మీకు అపూర్వమైన ఆనందానుభూతి కలుగుతుంది. సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్‌తో క్షౌరం గొప్పహాయినిస్తుంది.
Grant.5.TL

ు పోతున్నాయి గాని వాటి విలువ మాత్రం
న్యం"—నా సమర్థన.

విరగబడి నవ్వాడు మలహోత్రా.

"వెల్! వెల్! వెల్ ! మీకు చాలా కోపంగా
ష్టట్టుందే ఆకంపెనీ మీద. ఇంతకీ మిమ్మ
ప్పుడెందుకు పిలిపించానో తెలుసా? ఆ 'హిల్
న్' ఫాన్సు వాళ్లు ఒక కొత్త మోడలురిలీజు
స్తున్నారట మార్కెట్‌లో. తత్సందర్భంగా
ల్ ఇండియా డీలర్స్ కాన్ఫరెన్సు ఒకటి
ర్పాటు చేశారు కలకత్తాలో. దానికి మన
ంపెనీ ప్రతినిధిగా మీరు వెళ్లాలి"

"నేనా?—ఏమిటిసార్ మీరనేది? ఇలాంటి
న్ఫరెన్సుల సంగతి నా కేమీ తెలియదే.
ందులోనూ ఆ ఫాను, ఆ కంపెనీ వాళ్ల
రణి నాకు బొత్తిగా నచ్చలేదు. అటువం
ప్పుడు నేనా కాన్ఫరెన్సుకి వెళ్తే ఏమి
డవలు బయల్దేరతాయో, ఎందుకుసార్ ఈ
డవంతా? ఇంకెవరినైనా పంపిద్దురూ"—
న్నాను కంగారుగా.

"డోన్ట్‌వర్రీ మిస్టర్ రావ్ ! మీరువాటికి
లవాటు పడాలి. మరేంభయపడకండి. మీకు
ళాతోస్తే అలా మాట్లాడండి. శంకరన్‌ని
ర్యంగా ఎదుర్కోండి" — అన్నాడు
లహోత్రా.

"శంకరన్ ఎవరుసార్ ?"

"శంకరన్ ఆ కంపెనీ మార్కెటింగ్ డైరక్టరు. విపరీతమైన అహంభావి. 50 సంవత్సరముల బ్రహ్మచారి. తన జీవితాన్నే కంపెనీకి అంకితంచేసి దాని బాగుకోసం రాత్రింబగళ్లూ పాటు పడతాడు. గాని తన కరుకుదనంవల్లా, అహంకారంవల్లా అందరికీ చెడ్డవాడయాడు. తనంత తెలివైనవాడూ, తన కంపెనీ అంత గొప్ప కంపెనీ ఈ ప్రపంచంలోనే లేవని అతని ధృఢ నిశ్చయం. ఆ నిశ్చయాన్ని ఎవరైనా కదల్పజూస్తే కరవవస్తాడు. ఇంతెందుకూ మీరే చూస్తారుగా రెండు రోజుల్లో. సరే? ఇకమీరు వెళ్లవచ్చు. మీ టిక్కట్లు వగైరా రిజిర్వేషన్లు డెల్లా ఈ పాటికి ఏర్పాటుచేసే ఉంటుంది"— అంటూ నన్ను బయటకు పంపించారు మలహోత్రా.

శంకరన్ పై మలహోత్రా వ్యాఖ్యానాలు వినగానే నాకు మరింత మతి పోయింది. అటువంటి వ్యక్తిని ఎలా ఎదుర్కోవడమా అని బెంగపడుతూ నాసీటు చేరుకున్నాను.



3

కాన్ఫరెన్సు కలకత్తాలోని ఒక పెద్ద హోటల్లోనే ఏర్పాటు చెయ్యబడింది. వచ్చిన డెలిగేట్సు అందరికీ లాడ్జింగు కూడా ఆ హోటల్లోనే ఏర్పాటు చేశారు. ఏర్పాట్లన్నీ చాలా ఆర్భాటంగానే జరిగాయి. డెలిగేట్సు కూడా చాలామంది వచ్చారు.

అందరినీ కాన్ఫరెన్సు హాలు గుమ్మం దగ్గరే రిసీవ్ చేసుకొని తనను తాను పరిచయం చేసుకుంటున్నాడు శంకరన్. ఆరడుగుల పొడుగుతో, చక్కటి శరీరచ్ఛాయతో చూడగానే అందగాడనిపించాడు. అతనిమాట తీరులో, హావభావ ప్రకటనలలో మంచి నటుడి లక్షణాలు కన్పించాయి. అయిదు నిమిషాలలోనే అంచనా కట్టగలిగాను అతని స్వభావాన్ని. సర్కస్‌లోని రింగు లీడర్‌లా ఆకర్షణ అంతా తనమీదే కేంద్రీకృతమయి ఉండేందుకు ఎప్పుడూ హడావుడి చేస్తూ ఉండేరకం. అతని కళ్లల్లో కొట్టవచ్చినట్టు కన్పిస్తోంది అహంభావం. చేష్టల్లో ప్రతిబింబిస్తోంది అధికార దర్పం.

కాన్ఫరెన్సు హాల్లో అడుగు పెడుతూనే ఆ హాలు నిండా అలంకరించి ఉన్న కొత్త మోడలు ఫాన్లు చూడడం,అది చూస్తూనే నా ఉత్సాహమంతా చప్పిపోవడం జరిగింది. ఆ కొత్త మోడలు ఫానులో కొత్తదనమేమీ కనిపించలేదు నాకు.

అందరూ ఆసీనులయాక స్టేజి ఎక్కి ఉపన్యాసం ఇవ్వడం మొదలు పెట్టాడు శంకరన్. అరగంటసేపు అనర్గళంగా సాగిన ఆ ఉపన్యాస సారాంశం—"ఆ కొత్త మోడల్ ఫాన్ వాళ్ల కంపెనీ ఎన్నో సంవత్సరాల రిసెర్చిపై ఆధారపడి తయారు చేసిందనీ, చూడడానికి పాతదానిలాగే ఉన్నా ఇది దానికన్నా ఎన్నో రెట్లు గొప్పదనీ. అన్ని రెట్లు గొప్పదయినా ఖరీదులో మాత్రం 50 రూపాయిలే ఎక్కువనీ, డీలర్లందరూ ఇదివరకటి వలెనే కంపెనీతో సహకరించి ఈ కొత్త ఫాన్‌ని మార్కెట్‌చేసి, కంపెనీకి లాభాలు చేకూర్చి తాము లాభం పొందాలని."

అందరూ చప్పట్లు కొట్టారు జోరుగా. స్టేజి దిగిపోయాడు శంకరన్ ఒక గొప్ప

తరచుగా ఇంట్లో 'డాక్టరు'గా పని చెయ్యాల్సి వస్తుందా?

బలియమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్ మీ మందుల పెట్టెలో ఉంచుకోవటం చాలా మంచిది.

ఆ రోజు ప్రతిదీ సక్రమంగా జరుగని రోజులలో ఒకటి. మీరు ఆలస్యంగా లేచారు, ఇంట్లో వంట సామాన్లు అయిపోయాయి. మీ అబ్బాయికి జలుబు చేసింది. ఫ్లూ వస్తున్నట్లు అనిపిస్తుంది.

అతన్ని వేడి పానీయంతో అనాసిన్ ఇచ్చి పడుకో పెట్టండి. సత్వరంగా పని చేసే అనాసిన్ జలుబులు మరియు ఫ్లూల వలన కలుగు నొప్పులను, బాధలను నివారిస్తుంది. డాక్టరు ఇచ్చే విశ్వసనీయమైన మందు లాగా అది ఒక మందుల సమ్మేళనం.




మీ అమ్మాయి ఒంట్లో బాగుండక, బాగా నొప్పి మరియు నడుం నొప్పితో స్కూలు మంచి త్వరగా తిరిగి వచ్చింది.

ఆమెకు వేడి నీళ్ల కాపు పెట్టి అనాసిన్ ఇచ్చి హాయి కల్పించండి. ఆమె త్వరలోనే సంతోషంగా, కులాసాగా ఉండగలదు. అనాసిన్ కొన్ని రోజులలో కలుగు వ్యథను తగ్గిస్తుంది. ఎందువలనంటే అది బాధను తగ్గించుటయే గాక బాధ వలన కలుగు మానసిక చికాకును సత్వరంగా తొలగిస్తుంది.




మీ భర్త తనపై అధికారితో పేచీ పడి, వ్యాకులత వలన విపరీతమైన తలనొప్పితో బాధ పడుతున్నారు.

ఆయనకు చల్లగా వేడ తీర్చే పానీయం, అనాసిన్ ఇచ్చి కులాసా చేకూర్చండి. ఎందువల్లనంటే అనాసిన్‌లో ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు బాగా ఉన్నాయి.



మీరు పార్టీకి ఎన్నో ఏర్పాట్లు చేయవలసియున్నాయి కాని వ్యవధి చాలా తక్కువ ఉంది. మీరు అలసిపోయారు, తలనొప్పితో బాధ పడుతున్నారు. ఏ క్షణంలోనైనా అతిథులు రాగలరు.

మీ సాయంత్రపు కార్యక్రమం తలనొప్పి వలన పాడు కావచ్చును. సత్వర నివారణ పొందండి. అనాసిన్ తీసుకోండి. మీరు మళ్లీ సంతోషంతో ఉండగలరు. గుర్తుంచుకోండి, మీ కుటుంబపు డాక్టరును పిలువనవసరం లేని స్వల్ప సందర్భాలలో, బలియమైన మరియు సత్వరమైన అనాసిన్ వాడండి. అదే మీ ఉత్తమ మిత్రము.




బలియమైన మరియు విశ్వసనీయమైన

అనాసిన్

భారతదేశపు

ఎక్కువ జనప్రియమైన నొప్పినివారిణి



Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

A-53

ర్శనాన్ని ఇచ్చిన ఆర్టిస్టులా ఠీవిగా,
ందాగా, గర్వంగా.

కొత్త మోడలు గుణగుణాలని వర్ణించిన
ర్లు అందించబడ్డాయి అంతలో డెలిగేట్లం

జీనియస్

దరికి. ఆత్రుతగా చదవడం మొదలుపెట్టాను. వాళ్లు ఎన్నో సంవత్సరాల రిసెర్చిపై ఆధార పడి చేశామన్న ఆ మార్పుల వివరాలు చదువు తుంటే నాకు నవ్వు వచ్చింది. అవన్నీ చాలా ప్రాథమికమైనవి, డీలర్లందరూ ఎన్నో రోజులుగా అడుగుతున్నవీను. ఇంతోటి ఈ మార్పుల కోసం ఈ హడావుడి అంతా చేయడం చాలా హాస్యాస్పద మనిపించింది నాకు.

ఇంతలో ''లంచ్''కి పిలుపు వచ్చింది.

4

''లంచ్'' పూర్తి చేసుకొని ఆపసోపాలు పడుతూ తిరిగి ఆసీనులయ్యారు డెలిగేట్లు అందరూ మీటింగ్‌హాల్లో.

తిరిగి స్టేజిఎక్కి — ''ఇప్పుడు మీలో ఎవరైనా ఏమైనా మాట్లాడ దల్చుకుంటే మాట్లాడవచ్చు'' — అంటూ ఆహ్వానించాడు శంకరన్ హుందాగా.

డెలిగేట్సందరూ ఒకరి మొఖాలొకరు చూసుకుంటున్నారేగాని ఎవరూ లేవలేదు మాట్లాడడానికి. నేను ప్రొద్దుటే గ్రహిం చాను వచ్చిన డీలర్లందర్కీ శంకరన్ అంటే చచ్చే భయమనీ, అతనికి ఎదురుచెప్పే సాహసం వాళ్ళలో ఎవరికీ లేదనీను. ఇప్పుడు నా ఊహలు నిజమయ్యాయి.

కాసేపు అటూ ఇటూ చూసి విసుగెత్తి చివరకు నేనే నిల్చున్నాను.

''శంకరన్‌గారు తమకొత్తఫాన్‌ను గురించి చాలా గొప్పగా చెప్పారుగాని నాకు మాత్రం అందులో అంత గొప్పదనమేమీ కనిపించడం లేదు''—

అప్పటికే శంకరన్ ముఖంలో రంగులు మారాయి. ''ఒక్కనిమిషం! మీరు ఏకంపెనీ తరపున వచ్చారో తెలుసుకోవచ్చా?''—అంటూ అడ్డుపడ్డాడు.

చెప్పాను నేను.

''ఓ! అలాచెప్పండి. వ్యాపారంలో వెనక బడి పోతున్న డీలర్లందరూ దానికి కారణం ఉత్పత్తిదారులే అని ఉడికిపోవడంమామూలే. సరే! కానివ్వండి. మీరు చెప్పదల్చుకున్న దేదో చెప్పండి''—అన్నాడు పెద్దగా నవ్వుతూ.

డెలిగేట్సులోకొందరు శృతికలిపారా నవ్వుకి.

నా కోపం కట్టు తప్పింది.

''మీ వ్యాఖ్యానాలు మితి మీరుతున్నాయని తెలియజేయడానికి చాలా విచారిస్తున్నాను. మీరు అంత గొప్పగా పొగుడుతుంటున్న ఈ కొత్త ఫాన్‌లో లోపాలు కొల్లలు. వాటిని ఆధారాలతో ఋజువుపర్చగల అర్హతా, అను భవం నాకు ఉన్నాయి. అవి విని అర్థంచేసుకో గల సాంకేతిక పరిజ్ఞానం మీకు ఉన్నదా లేదా అన్న విషయం నాకు తెలియదు. అది ధృవ పరిస్తే నేనా విషయం మాట్లాడతాను. లేదా ఈఫాన్ డిజైన్ చేసిన ఇంజనీరుని ఇక్కడికి పిలిపిస్తే నేను చెప్పదల్చుకున్నదేదో ఆయనకే చెపుతాను'' అంటూ కూర్చున్నాను ఉద్రేకంగా.

శంకరన్ ముఖం ఎర్రగా కందగడ్డలా అయిపోయింది. కోపంతో ఊగిపోతూ— ''నన్నిలా అవమానపర్చడానికి నీకెన్నిగుండెలు? మీ కంపెనీ ఏజన్సీని ఈ నిమిషంలో రద్దు చేసేస్తాను''—అన్నాడు గట్టిగా.

''థాంక్యూ వెరీమచ్! మీరు అంతకన్నా గొప్ప సహాయాన్ని మా కంపెనీకి చెయ్యలేరు.''—అని నేను అంతకన్నా గట్టిగా సమాధానంఇచ్చి హాలు నుండి బయటకు నడిచాను.

అనుకోని ఈ పరిణామాలకు విస్తుపోయి అలాగే కూర్చుండిపోయారు డెలిగేట్లందరూ.


5

నాగది చేరుకొని తాపీగా ఆలోచిస్తేగాని నాకు తెలిసిరాలేదు నా ప్రవర్తనలోని మూర్ఖత్వం. 'హిల్‌మెన్' ఫాన్సు మా కంపెనీ ఏజన్సీలన్నింటిలోకీ ముఖ్యమైనదీ, పురాతన మయినదీను. ఆ ఏజన్సీ పోయినందుకు మా ప్రొప్రయిటర్సు ఎంతగా బాధపడతారో ఊహించుకుంటూనే హడలిపోయాను నేను. నా ఉద్యోగం ఊడడం ఎలాగూ ఖాయం. దానికి నేను బాధపడను గాని నా తొందర పాటువల్ల కంపెనీ నష్టపడడం నాకు చాలా బాధనిపించింది.

వెంటనే మలహోత్రాకి ఫోన్‌చేసి జరిగిన దంతా వివరించి, అతను వెంటనే శంకరన్‌కి ఫోన్‌చేసి నచ్చజెప్పితే బాగుంటుందనీ, ఏజన్సీ నిలబడవచ్చుననీ సూచించాను. నా వల్ల కంపెనీకి కలిగిన ఈ నష్టానికి ఎంతో విచారిస్తూ నేను నా ఉద్యోగానికి రాజీనామా ఇస్తున్నానని కూడా చెప్పాను.

అంతావిని అతను తాపీగా—''డోన్ట్‌వర్రీ !. వెంటనే బయల్దేరి వచ్చేసెయ్యండి. అన్ని

(42వ పేజీ చూడండి)



చేనేత వస్త్ర ప్రదర్శనలో మాత్రమే కో ఆప్‌టెక్స్ సిల్కు వస్త్రములపై "శీతాకోక చిలుక" ప్రత్యేక వదుపాయము 10% + 10% రిబేటు.

బంగారుకలలు

యద్దనపూడి సులోచనారాణి

(గత సంచిక తరువాయి)

ం! వాడు ఎంతో ఆశతో వచ్చాడురా! కాదంటే ాధపడతాడేమో!'

'అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం నాన్నా! జ్యోతిని నిజంగా నాకు యివ్వాలని నకి వుంటే, ఒకటి రెండు సంవత్సరాలు ం పెద్ద కష్టమేమీ కాదు.'

'ఏమోరా! ఆ మాటేదో నువ్వే చెప్పు! ్క కాదు.'

'నేను చెబితే ఆయన మరోలా అనుకోవచ్చు. ు చెబితే బాగుంటుంది. మీరు చెప్పలేనంటే చెబుతాను.'

'నిజమే! వాడు నన్నే అడిగాడు! నేనే చెప్పాలి! చెబుతాను!' రక్తవిహీనమైన ముఖంతో ర మెల్లిగా, రాజారావుగారున్న గదిలోకి ు.

26

చిదంబరం యింటికి తిరిగివచ్చి, వుస్సురంటూ, మీద వుత్తరీయం తీసి వంకెకు తగిలించాడు. ావు స్వయంగా వచ్చి పురుషోత్తాన్ని రవికి ని చేసుకోమని అడగటం విన్నప్పటి నుంచీ కి ఒంటిమీద చీమలూ, జెఱ్ఱులూ పాకి గా వుంది! తన కళ్ళముందు వాళ్ళ మారి న్నారు. స్థితి ఎదిగిపోతూవుంది. జ్యోతి ఆగర్భ ుతురాలు. రాజారావుగారికి ఒక్కగా నొక్క యిక ఆ ఆస్తిపాస్తు లన్నీ రవికే దక్కుతాయి! రాజారావుగారి ప్రాపకం పుణ్యమా అని కూడా బాగానే సాగుతోంది. రవి యీ ్ల యిల్లు తీసుకుని కాపురం పెట్టడంతో, చిదంబరం యింట్లోంచి మకాం మార్చేసాడు. విధంగా రాధ అంటే వేణు పడిచచ్చేలా చేయా ుదంబరం వేసిన ఎత్తు మధ్యలోనే తేలిపోయింది. ఎట్లా గుప్పెట్లోకి లాగి, రాధతో ముడి వెయ్యాలా అన్నదే చిదంబరానికి సమస్య అయిపోయింది!

ఆడపిల్లల తలితండ్రులకి ఈ రోజుల్లో ఎన్ని తిప్పలు! పెళ్ళిళ్ళ చేయాలంటే ప్రాణం మీదకి వచ్చినంత పనవుతోంది! ప్రసవవేదన పడేటప్పుడు తల్లి ఎంత మరణ యాతనకి గురి అవుతుందో, వాళ్ళ పెరిగి పెద్దయిన తర్వాత తగిన సంబంధం చూసి, పెళ్లి చేసేసరికి తండ్రి తల ప్రాణం తోకకి వస్తోంది! ఏ కాస్తపని తలపెట్టినా, ఈ రోజుల్లో డబ్బు నీళ్ళలా అయిపోతోంది వేణే గనక రాధని చేసుకుంటే, తనకి కానీ కట్నం యివ్వాల్సిన బాధ తప్పుతుంది. రాజారావు డబ్బు గలవాడు కాబట్టి మా అమ్మాయిని చేసుకోండి అని ధైర్యంగా అడిగాడు! తనే తాహతుతో అడగ్గలడు! తెలివితేటలుంటే, వేణుకి రాధ అంటే పడిచచ్చేలా చేసి, పురుషోత్తంగారే స్వయంగా వచ్చి, మా అబ్బాయికి మీ అమ్మాయిని చేసుకోండి అని ఆయన నోటితోనే అనిపించాలి!

భోషాణం దగ్గర కుర్చీలో, తలమీద చేయి పెట్టుకుని, వుసూరుమంటూ కూర్చున్న చిదంబరం దగ్గరకి రాధ వచ్చింది. తండ్రిని చూడగానే, 'అదేమిటి నాన్నా అలా కూర్చున్నావేం? ఎంత సేపయింది వచ్చి?' అంది.

'యిప్పుడే వచ్చాను.'

'పూళ్ళో మామయ్యా వాళ్ళ బాగున్నారా?'

'వాళ్ళకేం! నిక్షేపంలా వున్నారు! రాజారావుగారు వచ్చారు, వాళ్ళ జ్యోతిని రవికి చేసుకోమని అడుగుతున్నాడు.'

ఈ మాట వినగానే రాధ ముఖం వికసించింది.

'నిజంగా! జ్యోతి నాకు బాగా తెలుసుగా! డబ్బున్నా అసలు గర్వం లేదు! రవి — జ్యోతి యీడు, జోడుగా బాగుంటారు కదూ!'

'ఊరివాళ్లని చూసి సంతోషిస్తే మనకేం వస్తుందిలేమ్మా!'

'అదేమిటి నాన్నా అలా అంటావు?'

'మొదటినుంచీ డబ్బున్నవాళ్లకి అపలేం గర్వం వుండదమ్మా! మధ్యలో వచ్చిన వాళ్లకే కళ్ళు మీదకి వస్తాయి. ఈ రాజారావుతో వియ్యం అందనీ! మీ మామయ్యా—రవీ యిక మనల్ని వాకిట్లోకి రానిస్తారేమో చూడు!'

'ఛ—ఛ! మామయ్యా – బావా అలాటివాళ్ళు కానేకాదు మనం అంటే అభిమానం లేకపోతే ఫాక్టరీ పెట్టుకుంటున్నప్పుడు రవి బావ వచ్చి నువ్వు మేనేజరుగా వుండాలని ఎందుకు బలవంతం చేస్తాడు?'

'అయ్యో పిచ్చితల్లీ! వూరికే మనమీద ప్రేమతో యిచ్చారనుకుంటున్నావా? చాకిరీ చేయించుకుంటున్నారు. జీతం పారేస్తున్నారు. నువ్వొక వెఱ్రిబాగులదానివి! ప్రపంచం పోకడ నీకేం తెలుసు? డబ్బు పాపిష్టిదని వూరికే అన్నారా? చూస్తుండు! ఆ వేణుకి కూడా యిట్లాగే బాగా డబ్బున్న అమ్మాయిని చూసి ముడేస్తారు! వాళ్ల ఎత్తులు నీకేం తెలుసునమ్మా?'

'వేణు బావకా!' రాధ ముఖం చిన్నబోయింది.

'అవును! వేణు బావకే! మన యింట్లో వున్న ఇన్ని నెలలూ అంత ఆపేక్షగా వున్నాడా! ఇప్పుడు చూసావా? రవి ఇక్కడ కాపురం పెట్టగానే, అన్నగారి దగ్గర చేరి మళ్లీ మన ముఖం చూసాడేమో!'

'ఇంతక్రితమే బావ వచ్చి వెళ్లాడు నాన్నా!' తల దించుకుని అంది రాధ.

ఈ మాట వినగానే చిదంబరం ముఖం చాటంత అయింది. ఏదో ఆశ కళ్లల్లో తళుక్కుమంది. కానీ అది పైకి కన్పరచలేదు.

'వచ్చాడా? పెళ్లి సంబంధం సంగతి ఏమైనా చెప్పాడా?'

'అదేం చెప్పలేదు.'

'అదుగో చూసావా! చెప్పరమ్మా వాళ్ళు! ఏదయినా డబ్బున్న అమ్మాయి తగిలితే గుట్టు చప్పుడు కాకుండా ముడేసుకుంటారు. ఇదుగో రాధా! ఇక నాన్చి లాభంలేదు. నీకు తల్లి అయినా, తండ్రి అయినా నేనే! మీ అమ్మ లేదుకాబట్టి ఈ మాట నేనే అడగాల్సివస్తోంది. వేణు బావ అంటే నీ కిష్టం వుందా లేదా?'

రాధ మాట్లాడలేదు.

'చెప్పమ్మా! యిది సిగ్గుపడేందుకు సమయం కాదు.'

రాధ మెల్లిగా ఇష్టమేనన్నట్టు తల వూపింది.

'అయితే నీ కన్నతండ్రిగా నీ క్షేమం కోరి చెబుతున్నాను! వేణుని చెయిజారి పోనివ్వకు! వేణు బుద్ధిమంతుడు! ముఖ్యంగా నువ్వన్నా — నేనన్నా మన మాట వినే గురి వుంది! మంచివాడు కూడా. ఇదివరకు రోజులంటే వేరు! మా ముత్తాతల కాలంలో అందరికీ ఎంత తిన్నా తరగని ఆస్తులు వుండేవి కాబట్టి, పనిగట్టుకుని వెళ్ళి వెతికి, పిల్లలకి సంబంధాలు చూసి, పెళ్లిళ్ళ చేసేవాళ్ళు! ఇప్పటి తలితండ్రులు ఏం చేయగలరమ్మా! పిల్లలకి

ిరిగిన కథ: 10 రవి, వేణు పురుషోత్తంగారి కుమారులు. సరోజ, డాక్టర్ ప్రసాద్‌లు కూడాపురుషోత్తంగారివద్ద పెరిగారు. స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌లో ్యోగానికి హైదరాబాద్ వెళ్లిన రవి పురుషోత్తంగారి చిన్ననాటి స్నేహితుడు రాజారావుగారినీ, రమ్మాయి జ్యోతి మొదలైనవారిని కలుసుకుంటాడు. ప్రేమించిన శేషగిరిచే మోసగింపబడి ఆత్మ త్యకు పూనుకున్న సరోజ ఎలా క్లబ్ డాన్సర్‌గా మారింది రవికి చెప్తుంది. చిదంబరం ఇంట్లో వువుకని ఉంచితే, రాధతో చనువు పెంచుకుంటుంటాడు వేణు. సరోజ కూతురు ఉమని పెంచ ానికి తీసుకు వెళ్తాడు రవి. రాజారావుగారి సహాయంతో ఫ్రూట్ కానింగ్ ఇండస్ట్రీ స్థాపిస్తాడు రవి. ు నుంచి విడుదలయిన శేషగిరి కారులో వెళ్తున్న సరోజని చూస్తాడు. సరోజ సంపాదనంతా జేసాడని రవిని నిందిస్తాడు శేషగిరి. ఫ్యాక్టరీ పైకి వచ్చేదాకా జ్యోతితో తన వివాహాన్ని వాయిదా ్తాడు రవి. సరోజ 'నర్స్' కావాలనుకుంటుంది.

భోజనంపెట్టి, బట్టలు యిచ్చేసరికే వీళ్ల. కళ్లు తిరుగుతున్నాయి. అందుకని, ఈ రోజుల్లో పిల్లలే చొరవ చేయాలి. కాస్త జోడయిన మగపిల్లవాడు కనిపిస్తే, ఏదోవిధంగా అతనితో బ్రతుకు ముడి పెట్టుకునే తెలివి తేటలు నేర్చుకోవాలి.'—

'నన్నేం చేయమంటావు నాన్నా!'

'వేణు మేధకుడు. నువ్వంటే అతనికి ఇష్టం వుంది. ఆ యిష్టాన్ని పెళ్లి అనే పీటముడిగా నువ్వు మార్చేయాలి!'

'నేనా! నేనేం చేయగలను!'

'నేను చెబుతానుగా! నువ్వు బుద్ధిమంతురాలిలా అమాయకంగా ఆచరించు! నీకు బావ మొగుడుగా దొరుకుతాడు! నాకు నా బిడ్డ భవిష్యత్తు నిక్షేపంగా వుంది అన్న ధైర్యమూ చిక్కుతుంది.'

'కానీ మనం యిలా ప్లాన్ వేసామని మామయ్యకి — బావకీ తెలిస్తే?'

'నీ మొహం! వాళ్లకి తెలియనిస్తామేమిటి మనం!' చిదంబరం కూతురుని దగ్గరకు రమ్మనమని మంత్రోపదేశం చేస్తున్నట్టు రహస్యంగా చెప్పాడు.

రాధ భయంగా చూసింది. 'కానీ—'

'నీకేం భయంలేదు. నువ్వు కాస్త నిగ్రహంగా వుంటే చాలు! అంతా దానంతట అదే జరిగేలా నేను చూస్తాను! నువ్వు జాగ్రత్తగా మెలగాలి! యిది పెళ్లికి ప్రయత్నం మాత్రమే అన్న మాట కలలోకూడా మర్చిపోకూడదు. తెలిసిందా!' అంటూ హెచ్చరించాడు.

రాధ సరేనన్నట్టు తల వూపింది.

27

పురుషోత్తంగారు బైటకి వెళ్లటానికి బైలుదేరుతూ, చెప్పు లేసుకుని చిన్న కొడుకున్న గదిలోకి వచ్చారు. అక్కడ వేణు దర్జాగా రెండు కాళ్లూ బారచాపి, టీపాయిమీద పెట్టి, పుస్తకం ఒళ్లో పెట్టుకుని చదువుతున్నాడు. ఎదురుగా ట్రాన్సిష్టర్ మోగుతోంది. ఇది చూడగానే ఆయనకి ఒళ్లు మండింది.

'ఒరేయ్! ఆ పుస్తకాలయినా చదువు. లేకపోతే ఆ రేడియో అయినా విను! అంతేగానీ రెండూ మాత్రం చేయకు. అదీ యిదీ రెండూ ఒంటబట్టవు.' అంటూ మందలించారు.

ఆయన ఆశించినట్టుగా, వేణు వెంటనే ట్రాన్సిష్టరు మూసెయ్యలేదు. పుస్తకం టప్పన మూసి, ట్రాన్సిష్టర్ వాల్యూమ్ పెద్దది చేసి శ్రద్ధగా ముందుకు వంగి మరీ వినసాగాడు.

పురుషోత్తంగారికి చిరాకు రెట్టింపు అయింది.

'ఒరేయ్! వివిధ భారతిలో పాటలు వింటే పరీక్షల్లో మార్కులు రావురా! నీ పరీక్షకి ఫీజు కట్టి కట్టి ప్రాణం విసుగెత్తిపోతోంది! ఈసారయినా పాసయి ఏడుస్తావన్న నమ్మకం నాకేం లేదు.'

'చెప్పేసారుగా! శుభమా అంటూ జ్యోతిష్యం! యింక నేను చదవటం దేనికి?' వేణు ముఖం ముడిచాడు.

'అన్నయ్యని చూసి బుద్ధి తెచ్చుకోరా! వాడు చూడు! ఆ ఫాక్టరీ కోసం రాత్రింబవళ్లూ నిద్రాహారాలు లేకుండా ఎలా కష్టపడుతున్నాడో! చెట్టులా ఎదిగావే తప్ప, కాస్త అన్నయ్యకి సాయం చేద్దామనే బుద్ధే లేదు నీకు.'

'చదువు మానిపించేయండి, ఫాక్టరీ పన్లు నేనుకూడా చూస్తానని చెప్పానుగా!'

'ఏడిసావు! యింకా బాగా తిని, వూరి మీద పడి తిరగవచ్చునని! నేనలా మునసబుగారి దగ్గరకు వెళుతున్నానుగానీ తలుపులేసుకో! అన్నయ్య ఎక్కడో లోపల వున్నట్టున్నాడు. నేనిటు వెళ్లగానే నువ్వెటయినా తోక మూడించకు!'

'నామీద అంత నమ్మకం లేనప్పుడు, ఆ జాగ్రత్త ఏదో మీ పెద్ద కొడుక్కే చెప్పకుంటే మంచిది.'

'నోర్ముయ్! చదువూ సంధ్యా లేకపోతే మానె! పెద్దవాళ్లతో కాస్త మర్యాదగా మాట్లాడటం అయినా నేర్చుకో!'

'చిన్నవాళ్లని అభిమానించటం మీరుకూడా అలవాటు చేసుకోవాలి.'

'అసలు నీతో మాట్లాడటం నాదీ బుద్ధి తక్కువ! ఈ జన్మలో నీకు జ్ఞానం అనేది రాదనుకుంటా!' అంటూ ఆయన వెళ్లిపోయారు.

'ఈ మాట నాకు బుద్ధి తెలిసినప్పటినుంచీ వింటూన్నాను.' వేణు తండ్రి వెళ్లిపోగానే పుస్తకాల మధ్య దాచిన డిటెక్టివ్ నవల తీసాడ

పురుషోత్తంగారు ముందు గదిలోకి వచ్చే

బైట కారు ఆగింది. అందులోనుంచి,

రాధ యిద్దరూ దిగి, చకచకా మెట్లెక్కి వ

'శుభం! కళకళలాడుతూ ముద్ద బ

పువ్వుల్లా ఇద్దరు ఆడపిల్లలు నాకు ఎదురువచ

రండమ్మా. రండి.' అన్నారాయన నవ్వుతూ.

'అంకుల్! ఏమిటీ? ఈమధ్య

బొత్తిగా వుత్తరాలే వ్రాయటం మా

మాకు?' జ్యోతి ఫిర్యాదుగా అంది.

'నేనా? అబ్బే! ఏం లేదమ్మా! ఒ

సరిగ్గా వుండటంలేదు! రాద్దామని అనుకుం

వున్నాను. అశ్రద్ధ అయిపోయింది, మీ

సంగతేమిటి? బొత్తిగా నల్లపూస అయిపోయ

ఎన్ని నెలలు అయింది కనిపించి!'

'నాన్నగారు చాలా బిజీగా వున్నారు.

అంకుల్!' అంటూ జ్యోతి చేతిలో వున్న

మైన శుభలేఖ అందించింది.

''ఎవరిదమ్మా పెళ్లి?' అంటూ

తెరవబోయారు.

'నాదే అంకుల్! అనుకోకుండా

అయిపోయింది! నాన్నగారి ఫ్రెండ్ కొడుకు

అతను ఫారెన్‌లో పనిచేస్తూ క్రిందటివారం



'ద వచ్చాడు. నాన్నగారికి అతను బాగా నచ్చాడు.) గురువారమే పెళ్లి! ఎక్కువ వ్యవధి లేకపోవ తో అంతా హడావుడి అయిపోయింది! పరు ా పురుకులుగా వుంది. నాన్నగారు తను రుంగా రానందుకు ఏమీ అనుకోకుండా మిమ్మల్ని ుకుండా పెళ్లికి రమ్మనమని మరీ మరీ చెప్పారు.'

జ్యోతి ఎంతో ఉత్సాహంగా, గబగబా చెబు న్న యీ మాటలు వినగానే పురుషోత్తంగారు ాన్పడిపోయినట్టు నిలబడిపోయారు!

'అలాగా! మీ నాన్న మాటమాత్రమైనా కు పుత్తరం వ్రాయలేదే!' ఆయన ముఖంలో నమైన ఆశాభంగం, విచారం అవరించు న్నాయి. అంతలోనే తనని తాను సర్దుకుంటూ ఫర్లేమ్మా! వాడిదేం పొరపాటులేదు! అలా ంచుకునే అర్హత, అదృష్టం చేతులారా మేమే ోట్టుకున్నాం!'

'అదేమిటి అంకుల్!' జ్యోతి అర్థంగానట్టు ర్యంగా చూసింది.

'ఏం లేదమ్మా. ఏం లేదు.' ఆయన చప్పున, లో వున్న కవరు తెరవకుండానే, జ్యోతి చేతుల్లో ట్టేస్తూ, 'రవి లోపల వున్నాడు! వెళ్లమ్మా! ్న! వెళ్లి ఈ శుభవార్త వినిపించు! నేనిప్పుడే ' వెళ్లివస్తాను' కోపం తొంగిచూస్తున్న కంఠంతో అని, గబగబా వెళ్లిపోయారు.

జ్యోతి కంఠం వినగానే, అక్కడికి వచ్చిన ు, తండ్రి వెళ్లిపోగానే, 'హాయ్! జ్యోతీ! హార్టీ గ్రాట్యులేషన్సు!' అంటూ అభినందించాడు.

'థ్యాంక్‌యూ! మీ అన్నయ్య ఎక్కడ?'

'అదుగో! లోపల వున్నాడు. వారానికి రోజులు మేం సిటీలో. రెండు రోజులు యీ పల్లె రులో. పిల్లి పిల్లల్లా తిరుగుతూ వుంటాం! ్యయ్యకి 24 గంటలూ ఆ ఫాక్టరీ గొడవే! డో ధ్యాసే లేదు. పొద్దుట భోజనం చేసి జమా ఖర్చుల పుస్తకాలు ముందేసుకుని కూర్చు డు. యింతవరకూ లేవలేదు. అబ్బా! కుర్చీకి టుకుపోయినట్టు, అట్లా ఎలా కూర్చుంటారో! సేపు కూర్చుంటే — నా నడుం నొప్పిపుట్టి కాళ్లు మ్మర్లు ఎక్కిపోతాయి!' అంటూ ఒళ్లు విరుచు న్నాడు.

జ్యోతి రవి గదిలోకి వెళ్లింది. జ్యోతి వెనకే వూపుకుంటూ వెళుతున్న రాధని వేణు చీర ుగు పట్టి ఆపాడు. జ్యోతి వెళ్లిపోయింది.

రాధ చివ్వున వెనక్కు తిరిగింది.

'ఛీ! యిదేం పని.' కొంగు లాక్కుంటూ ్రర చేసింది.

'రాధా! యిక్కడికి వచ్చినప్పటి నుంచీ యిదే ప! పుస్తకం తెరిస్తే నువ్వు! మూసి గోడకేసి ిస్తే అక్కడ కాలెండర్‌లో నవ్వుతూ నువ్వు! ు చూసినా, జడ వూపుకుంటూ, కళ్లెదుట త్యక్షం అయి నన్ను పిచ్చివాడిని చేస్తున్నావు!'

'చాల్లే నీ కబుర్లు! అందుకే కాబోలు ' యింటి దగ్గర నుంచి వచ్చేటప్పుడు రోజా) కనిపిస్తాను రాధా అంటూ చేతిలో చెయి వేసి ట్టు వేసి, నాలం రోజులకి ఒకసారి కూడా కంటికి పించకుండా పోతున్నావు.'

బంగారు కలలు

'నన్నేం చేయమంటావు చెప్పు! మా అన్నయ్య హైదరాబాద్‌లో ఫాక్టరీ పెట్టి, వుండటానికి యిల్లు తీసుకోవటంతో నా ఖర్మ కాలింది! మా యింట్లో ఎంత హాయిగా వున్నాను! అడవిలో పక్షిలా నాకు ఎంత స్వతంత్రం వుండేది! యీ ఇల్లో జైలు నాకు! మా నాన్న ఒక ఘుర్కా! ఎంతసేపూ 'చదువుకోరా! చదువుకోరా!' అంటూ ఒకటే నస! ఆ చదువుకోటానికి ఒక వేళా పాళా, మనసుకి మూడ్ అనేది వుంటుందని ఆయనకి తెలియదు. రేడియో పెడితే చాలు. 'తీసేయ్! తీసేయ్!' అంటూ ఒకటే సతాయింపు! వివిధ భారతిలో పాటలు వినకుండా, యిప్పటివాళ్ల ప్రాణాలు నిలవవు అని చెప్పినా ఆయనకి అర్థం గాదు!'

'మరి బాగా చదువుకుంటున్నావా?'

'ఆ! ఆ! గుర్రాన్ని నీళ్ల దగ్గరకు తీసుకు వెళ్లగలం గానీ, నీళ్లు తాగించలేం అన్న సంగతి ఆయనకి తెలియదు.'

'నీతో కమ్మగా కబుర్లుచెప్పి ఎన్నిరోజులు అయింది బావా! నువ్వు యిప్పుడు చెప్పావే! నాక్కూడా అంతే! ఏ పని చేస్తున్నా నువ్వే గుర్తుకువస్తావు. మా ఇంటికి రా బావా!' రాధ గారాలుపోయింది.

'మీ ఇంటికి వచ్చిమాత్రం ఏం లాభం? మా చిట్టి పోలీసు జవానులా, మనల్ని వదిలి కదలదు కదా!'

'అయితే నేనో ఉపాయం చెప్పనా?'

'అదేగదా నేను మొత్తుకునేది!'

'నాకు నోటితో చెప్పటానికి సిగ్గేస్తుంది బాబూ! ఇదుగో కాగితంమీద వ్రాసి తెచ్చాను! నీతో అసలు ఇంతమాత్రం మాట్లాడటానికి వీలు అవుతుందని నేను అనుకోలేదు. ఈ వుత్తరం చూసి నవ్వుకోనంటే యిస్తాను.'

'నవ్వుకోను. ఏది?' రాధ బాగ్‌లో నుంచి తీసిన వుత్తరం వేణు తటాలున లాక్కున్నాడు. అది గబగబా చదవగానే అతని ముఖం చాటంత అయింది. 'అమ్మ దొంగా!' అంటూ చెయిపట్టి గుంజాడు.

జ్యోతి రవి గదిలోకి వచ్చేసరికి, అతను దీక్షగా, సర్వం మరిచిపోయినట్టుగా, టేబిల్ దగ్గర కూర్చుని, ఫైల్స్‌లో మాటిమాటికీ చెక్ చేస్తూ పక్కనున్న కాగితంమీద వ్రాసుకుంటున్నాడు.



విజయవాడ మధు గార్డెన్స్‌లో ఏప్రియల్ 14న ఊర్వశి అవార్డు గ్రహీత శ్రీమతి శారద, ఆమె భర్త చలం ఒక చిత్ర కళా ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

ఒక్క నిముషం అతన్ని అలాగే చూస్తూ నిలబడిన జ్యోతి, తర్వాత తలుపుమీద మెల్లగా వేళ్లతో కొడుతూ, 'నమస్తే' అంది.

చిరాకుగా, అంకెలని గబగబా కూడుతున్న రవి, చివ్వున తలతిప్పి చూసాడు.

ఎదురుగా, గుమ్మంలో, తెల్లటి బట్టలతో, అప్పుడే విచ్చిన గులాబీలా, వికసించిన ముఖంతో, జ్యోతి నిలబడి వుంది!

రవి కళ్లముందు నుంచి అంకెలు, కూడికలు, పుస్తకాలు, ఫైల్స్ అన్నీ ఒక్క క్షణం మాయమైనాయి! జ్యోతిమీద నుంచి దృష్టి మరల్చుకోలేనివాడిలా చూస్తూ వుండిపోయాడు.

'ఒక్క నిముషం లోపలకి రావటానికి అనుమతి యిస్తారా?' ఇంగ్లీషులో ఎంతో అణకువగా అడిగింది జ్యోతి.

రవికి ఒక్క అంగలో లేచివెళ్లి, జ్యోతిని రెండు చేతులతో చుట్టేసి, ఎత్తుకుని, లోపలకి లాక్కురావాలని అనిపించింది! ఎలాగో నిగ్రహించుకుని ఫైల్ మూసి టేబిల్‌మీద పెట్టేసి, కుర్చీలో వెనక్కి ఆనుకుంటూ, 'ఈ మర్యాదలు ఎప్పటి నుంచీ? రా! రా!' అన్నాడు.

జ్యోతి లోపలకు వచ్చింది.

'మేం మీకు పరాయి వాళ్లం అని తెలుసుకున్నప్పటి నుంచీ!'

'నిజంగా? అదెప్పుడు తెలిసిందిట!' అన్నాడు నవ్వుతూ.

'ఒక శుభ ముహూర్తాన నాన్నగారికి మీరు తెలియచెప్పినప్పటి నుంచీ!'

'అయితే నామీద కోపం పోలేదన్నమాట!'

'కోపం ఎందుకులెండి! పేదవాడి కోపం పెదవికి చేటు అన్నారు.'

'నువ్వు పేదదానివా! మై గాడ్!' రవి ఫకాల్లు నవ్వాడు.

ఫైల్స్ అన్నీ చకచకా సర్దేసి, పక్కని పెడుతూ, 'జ్యోతీ! రేపు రాగానే నేనే నిన్ను కలుద్దామని అనుకుంటున్నాను.' అన్నాడు.

'ఎందుకో?'

'నిన్నెక్కడికైనా లాక్కెళ్లి నా మనసులో మాట విశదంగా చెబుదామని.'

'ఆ పని యిన్నాళ్లూ ఎందుకు చేయలేదు?'

'నిజం చెబుతున్నాను. ఈ ఫాక్టరీ పన్లతో నాకు క్షణం తీరటంలేదు. వచ్చే వారమే కాస్త వూపిరి తీసుకునేందుకు వీలవుతోంది.'

'మీకు తీరిక చిక్కేటప్పటికి నాకు తీరిక వుండద్దూ?'

'అంటే?'

'నా కిప్పుడు మీ మాటలు వినేటంత తీరుబడి లేదు. ఇదుగో! ఇది చూస్తే కారణం మీకే తెలుస్తుంది.' అంటూ జ్యోతి చేతిలో శుభలేఖ అతని ముందు పెట్టింది.

'శుభలేఖా! ఎవరిది పెళ్లి?' అతను కుతూహలంగా చేతుల్లోకి తీసుకున్నాడు.

'యింకెవరిదో అయితే స్వయంగా వచ్చి యివ్వాల్సిన పని నాకేమిటి? పెళ్లి నాదే! నాన్నగారు

ఫోన్ చేసి చెబుతానంటే నేనే వద్దన్నాను. స్వయంగా యివ్వటం మర్యాద అని వచ్చాను!'

రవి దిగ్భ్రాంతి చెందినట్టు చూడసాగాడు! శుభలేఖ తెరవబోతున్న అతను షాక్ తిన్నట్టుగా ఆగిపోయాడు.

జ్యోతి తల దించుకుని, తగ్గు స్వరంలో అంది.

'పెళ్లి వచ్చే ఆదివారం! మీరు తప్పక రావాలి! వస్తే నేను చాలా సంతోషిస్తాను!'

రవి ముఖం ఉద్వేగం, ఆగ్రహం, ఆశా భంగం లాటి రకరకాల భావాలతో వుక్కిరిబిక్కిరి అవుతున్నట్టుగా వుంది! కుర్చీలోనుంచి చటుక్కున లేచి కిటికీ దగ్గరగా వెళ్లి నిలబడ్డాడు!

అతని మనసు పాతాళానికి కృంగిపోతున్నట్టుగా వుంది!

ఒక్క నిముషం ఆ గదిలో భయంకరమైన నిశబ్దం ఏర్పడింది.

జ్యోతి మెల్లని స్వరాన అంది.

'కనీసం కంగ్రాచ్యులేషన్సు—అయినా చెప్పరా మీరు?'

రవి చివ్వున వెనక్కు తిరిగాడు! ఇక ఆగ్రహం ఆపుకోవటం అతనివశం కాలేదు! వెళ్లినంత వేగంగా మళ్లీ టేబిల్ దగ్గరకి తిరిగివచ్చాడు.

'జ్యోతీ! ఈ పెళ్లికి నువ్వు ఒప్పుకున్నావా?'

'నాన్నగారికి అతను నచ్చాడు!'

'నేను అడిగేది నీ సంగతి?'

'... ... ...'

జ్యోతి మౌనం అతని ఆవేశాన్ని మరింత రెచ్చగొట్టింది.

'మాట్లాడవేం జ్యోతీ?'

'ఏం మాట్లాడను! నాకు నచ్చినవాడు నల్ల రాయిలా వూరుకుంటే నేనేం చేయను? నాన్నగారు నా పెళ్లికి తొందరపడుతున్నారు! ఆయనకి ఒక్కగానొక్క బిడ్డగా ఆయన్ని బాధపెట్టలేక పోతున్నాను. నా సంతోషంకంటే ఆయన నిశ్చింతే నాకు ముఖ్యం అనిపించింది!'

'కనీసం—ఈ పెళ్లి నిశ్చయం అయ్యే ముంద యినా — ఒక్కసారి నాకు చెప్పాలని నీకు తోచలేదా? నువ్వు నన్ను అర్థం చేసుకుంటావనుకున్నాను. నీ మనసులో నాకుతప్ప ఎవరికీ స్థానం వుండదని, ఒక్క సంవత్సరం ఆగటం నీకేం కష్టం కాదని, నా అభిమానం అర్థంచేసుకుని, మీ నాన్నకి నచ్చ చెప్పగలవనీ ఆశించాను.

'నన్ను క్షమించండి!' జ్యోతి ముఖంలో బాధ కనిపించింది.


'ఇంతకీ ఎవరతను? ఈ కాస్తలో ఎక్కడ నుంచి వూడిపడ్డాడు;'

'నాన్నగారికి ఒక ఫ్రెండ్ కొడుకు. ఫారిన్‌లో వుంటున్నాడు. చదువు — హోదా అన్నీ వున్నాయి. కవరు తెరిచి చూడండి అతని అంతస్థు మీకే తెలుస్తుంది.'

'ఏసీ!' రవి కవరు తీసుకున్నాడు.

'నేను వస్తాను. ఇంకా చాలామంది యిళ్లకి వెళ్లాలి.'

జ్యోతి చప్పున కుర్చీలోనుంచి లేచింది. మనసులోనుంచి ఉప్పెనలా వస్తున్న ఉద్వేగాన్ని



ఆణచుకోటానికా అన్నట్టుగా, నోటిమీద చెయివేసి నొక్కుకుంది.

పైన ఎంతో అందమైన రంగులతో; సన్నాయి వాయిద్యం మంగళసూత్రాలు బొమ్మతో, అందంగా వున్న ఆ కవరులో నుంచి, అతను విసురుగా శుభలేఖ బైటకి లాగాడు. వెంటనే అతను చకితుడైనాడు!

కవరు లోపల తెల్లకాగితం మాత్రమే వుంది! దానిమీద, అందమైన అక్షరాలతో, జ్యోతి స్వదస్తూరితో, 'ఏప్రిల్ ఫూల్' అని వుంది. అది చూడగానే, అతను చప్పున తలతిప్పి టేబిల్‌మీద వున్న కేలెండర్‌వైపు చూసాడు! అందులోనుంచి, ఏప్రిల్ ఫస్ట్ వెక్కిరిస్తూ, కొంటెగా నవ్వుతూ కనిపించింది! అతని కళ్లలో కోపంలోనుంచి నవ్వు, నవ్వులోనుంచి సంభ్రమం, సంభ్రమంలో నుంచి సంతోషం, ఒకదాన్ని ఒకటి తరుముతూ వేగంగా పరుగెత్తినాయి!

జ్యోతి అతని ముఖం చూడగానే ఫకాల్న నవ్వి, అక్కడనుంచి పారిపోబోయింది!

కానీ రవి మెరపులా ఒక్క అంగలో వచ్చి, జ్యోతిని పట్టుకుని, బిగియారా, రెండు చేతుల మధ్య బంధించేసాడు!

'అమ్మదొంగా! ఒక్క క్షణంలో నన్ను ఎంత ఏడిపించేసావు! ఈరోజు ఏప్రిల్ ఫస్ట్ అన్న సంగతే నాకు గుర్తులేదు!' అన్నాడు.

'మీరుమాత్రం నన్ను ఏడిపించలా? నాన్న గారు వచ్చి అడిగితే, యిప్పుడప్పుడే పెళ్లి చేసుకో నని ఎందుకనాలి?' అతని కౌగిలిలో ఒదిగిపోయిన జ్యోతికి హఠాత్తుగా కళ్లనిండా నీళ్లు తిరిగాయి. మనసుని అదిమిపెడుతున్న భారమేదో తొలిగిపోయి నట్టుగా వుంది.

'జ్యోతీ! నన్నర్థం చేసుకో! ఫాక్టరీ ఒక స్థితికి రానీ!'

'అదుగో మళ్లీ అదేమాట! ఫాక్టరీకి — మన పెళ్లికి సంబంధం?'

'నా దృష్టిలో చాలా వుంది! ఈ ఫాక్టరీ పూర్తిగా నా స్వయం కృషిమీద అభివృద్ధి కావా లని నా ధ్యేయం! యిప్పుడే నిన్ను చేసుకున్నా ననుకో! నాతోపాటు నువ్వుకూడా యిబ్బందులు పడాలి! నవ్వుతూ, తుళ్లుతూ, తిరుగుతున్న నిన్ను నా యిబ్బందుల్లో యిరికించటం నాకేమాత్రం యిష్టంలేదు!'

'యిబ్బందులు ఎందుకు వస్తాయి? నన్ను పెళ్లి చేసుకుంటే, నా డబ్బు కూడా మీది అవు తుంది! మీరు వూహించే చికాకులు రానేరావు.'

'డబ్బున్న అమ్మాయిని పట్టాడురా వీడు ... లోకం జీవితాంతం దెప్పుతుంది. నేనా మాట ప... నీ కిష్టమా?'

జ్యోతి అతని కళ్లలోకి చూసింది! నిర్మ... చురుగ్గా వున్న ఆ కళ్లలో స్వాభిమానం స్పష్... కనిపిస్తోంది!

'ఉహూ!' యిష్టం లేదన్నట్టు తల తిప్పి...

'అందుకే యీ జాగ్రత్త! నీ డబ్బు ... తీసుకునే అవసరం రానే రాకూడదు! జ... నా కోసం — మనకోసం, ఒక్క సంవత్సరం ఎ... చూడలేవా?'

జ్యోతి చెంప అతని చేతిమీద ఆనింది.

'అట్లా ఎదురు చూసినందుకు నా ... బహూమతి?' అంది.

'జీవితాంతం నిన్ను పువ్వుల్లో పెట్టి... పూజించుకుంటాను!'

'అయితే అర్జెంట్‌గా యిప్పుడే ఒక పూ... వేసేయండి మరి!'

రవి నవ్వాడు. జ్యోతిని వదలబోయి, ... లోకి వేళ్లు పోనిచ్చి తలని మరింత దగ్గరగా అ... కున్నాడు.

'అబ్బ! ఒక్క క్షణంలో నన్నెంత ఫూ... చేసావు! ఒక్కసారి నా కళ్లముందు చీకటి ... పోయింది! జీవించటంలో రుచి యింకిపోయి... అనిపించింది!'

'నా కొకవాల్సిన రహస్యం నేను రా... కున్నాను. నాన్నగారు వచ్చి మీరు పెళ్లికి ... ఖంగా లేరని చెప్పగానే — నా కూడా కళ్లము... చీకటి అయింది. దానికి కారణం ఏమిటో స్వయ... తెలుసుకోవాలని అనిపించింది! మీ మన... యింకెవరైనా వున్నారేమో, మీ మీద ... పెట్టుకుని కలలు కంటూ నేనే ఫూల్ అవు... నేమో నని భయపడ్డాను. ఆ భయం యి... తీరిపోయింది నాకూ మీకూ మధ్య ఫాక్టరీ ... యింకే అడ్డు లేవు. ఇప్పుడు ఒక్క సంవ... కాదు! వంద సంవత్సరాలయినా వేచివుండగలన...

'అమ్మో! అన్ని సంవత్సరాలే! నేను ఆగ... ఒక్క సంవత్సరం కంటే గడువు యి... ఈ లోపల భూమి, ఆకాశం తల్లక్రిందులు ... అయినాసరే ఫాక్టరీ అభివృద్ధి చేస్తాను!'

'ప్రామిస్?'

'ప్రామిస్!'

[ఇంకా వు...

☘ సినిమా విశేషాలు ☘



కోదండపాణి చివరి పాట

ప్రముఖ సంగీత దర్శకుడు స్వర్గీయ కోదండపాణి ''భారతి'' చిత్రం కోసం ఒక మధురమైన పాటకు స్వరం కూర్చారు. అదే ఆయన చివరి పాట. ఈ పాటను వీటూరి వ్రాశారు.

''కనిపించే దేవతలే తల్లి తండ్రులు,
వారి కలలు నిజము చేయాలి కన్న పిల్లలూ,
నిజమైన పిల్లలూ''

అనేది ఆ పాటను సుశీల, రామకృష్ణ పోటీపడి పాడారు. చిత్రంలో ఎస్వీ రంగారావు, జమున, చంద్రమోహన్, లతలపై ఆ పాటను చిత్రీకరించారు, దర్శకుడు వీటూరి.

రంగస్థల రంగరాయ

''భారతి'' చిత్రంలో రంగస్థల నటుడు ఆనంద రామయ్యగా, వెండి తెర మహానటుడు రంగారావు అద్వితీయంగా నటిస్తున్న నిజాన్ని నేను కళ్ళారా చూశాను. ఆ పాత్రను రంగారావు తప్ప మరొకరు పోషించలేరు అని కథకుడు వీటూరి చెప్పినది యదార్థము అనిపించింది. ఈ చిత్రంలో కృష్ణంరాజు, సత్యనారాయణ, పద్మనాభం, అల్లు రామలింగయ్య, గుమ్మాప్రభ, నిర్మల ముఖ్య పాత్రన్నారు. ఇప్పుడాయన ఆరు చిత్రాలలో పని చేస్తున్నారు. మరొక అయిదు త్వరలో ప్రారంభమవుతాయి.

నటరత్న – ఊర్వశి

దేవీ శంకర్ పిక్చర్స్ తలపెట్టిన రెండవ చిత్రంలో నటించడానికి నటరత్న, ఊర్వశి అంగీకరించారు. సెప్టెంబరు నుండి షూటింగు ఆరంభం అని నిర్మాత అప్పారావు శారద యింట్లో కనిపించినప్పుడు చెప్పారు.

మునసబు పని!

బలే జోరుగా వుంది. ఏ చిత్రంలో తారాగణం చూచినా, మునసబు పేరు కనిపిస్తున్నది అంటే, అతడు ఎంతగా పెరిగాడో అర్థమవుతుంది. ఇంతకీ మునసబు ఎవరో తెలపాలిగా.

అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైసెస్ వారి ''శారద'' చిత్రంలో గ్రామ మునసబు పాత్రను పోషించినది ఎవరు? కృష్ణుడి పేరుండి, ముందు వెనకకూడా రావు పదం వున్నదెవరో తెలుసుకోండి.

ఇప్పుడాయన నటిస్తున్న చిత్రాలు పది. పదిలో అయిదయినా కొత్త వేషాలుగా వున్నాయి.

మంచి నటి దొరికింది!

నవశక్తి ప్రొడక్షన్స్‌వారి ''సిగ్గు లేని ఆడది'' రంగుల చిత్రం చూడడం జరిగింది.

చిత్రం చూచిన తరువాత నాకు ఆనందాన్ని, అనుభూతిని కలిగించింది. కథలో కొత్త మలుపు వున్నది. కథనంలో చాతుర్యం కనిపించింది. మాటలలో మాధుర్యం వున్నది. నటీనటు లందరూ అనుభవం వున్న వాళ్ళకన్నా మిన్నగా చేశారు అనిపించింది. ముఖ్యంగా నన్ను ఎక్కువగా ఆకర్షించినది కథానాయిక పాత్రధారిణి అయిన ప్రభ. మిగతావాళ్ళు బాగా చెయ్యలేదా అని అడగొచ్చు. ఎవరికివారు ఎంతో చక్కగా చేశారు. అయినా అందరినీ డామినేట్ చేసినది ప్రభ ఒక్కతే.

నవరసా లున్న పాత్ర ప్రభ పోషించినదా? లేక ప్రభతో నవరసాలు రాజీ పడినవా? అన్న భావాన్ని ఏర్పరచింది. శృంగారం, కరుణరసం పోషించడంలో దిట్టేమో అనిపించింది. వెండి తెరకు ఒక ఉత్తమ నటిని పరిచయం చేసిన నిర్మాత పర్వతనేని గంగాధరరావును అభినందిస్తున్నాను. నాయక పాత్రను ధరించిన నరసింహరాజు నాజూకుగా నటించగలడు అనిపించింది. ప్రభ తరువాత చెప్పుకోదగిన వ్యక్తి కృష్ణమూర్తి. (రెండవ నాయకుడు) ''సిగ్గు లేని ఆడది'' చిత్రం బి. ఏ. ప్రసాద్ మేధస్సుకు తార్కాణం. ఈ చిత్రం ఆంధ్రాలో అన్నపూర్ణా ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా విడుదల అవుతుంది.

అగ్ని పరీక్ష

ప్రసిద్ధ నవలా రచయిత్రి మాదిరెడ్డి సులోచన వ్రాసిన విశిష్టమైన నవల ''అగ్నిపరీక్ష''ను సినిమాగా నిర్మించడానికి అనేకులు ఉబలాటపడుతున్నారు. కానీ, ఆ నవలా హక్కులు నవభారత్ బుక్ డిపో అధినేత సి. ఎస్. ప్రకాశరావు దగ్గరున్నాయి. ఆయన చలనచిత్రంగా నిర్మించాలని, ఒక అగ్రనటుడిని అడగడం జరిగింది.

స్నేహ ప్రియ

ఈ నవలను కూడా మాదిరెడ్డి సులోచన వ్రాయడం జరిగింది. ఇదికూడా సినిమాగా రాబోతున్నది. 'ఇంటింటి కథ' తరువాత కామినేని ప్రసాద్ నిర్మించబోయే చిత్రమే ''స్నేహప్రియ.''

యోగి వేమన

''ఆ'' తో సినిమాలు నిర్మించి, అదృష్టాన్ని, ఆనందాన్ని అందుకొంటున్న ఒక నిర్మాత, ఆంధ్రుల అగ్రనటుడితో వేమన జీవిత చరిత్రను నిర్మించాలను కొంటున్నారు. ఒక గొప్ప వ్యక్తి చేత ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయిస్తారట. ఆయన ఈశ్వర నామధేయుడు.



చిత్రం ఈ చిత్రానికి కెళ్ళి. –దేవన్ సంగీత

అల్లు మునసబు

ధారులు. క్యా. క్లు. కె. వెంకట మునిరెడ్డి నిర్మిస్తున్న యీ చిత్రం విజయా పిక్చర్స్ ద్వారా విడుదల అవుతుంది.

స్వస్థత చేకూరిన తరువాత, రంగా రావు ద్వి గు ణీ కృ తో త్సా హంతో షూటింగులలో పాల్గొంటు



తండ్రి దర్శకత్వం

సత్యా ఎంటర్ ప్రైసెస్‌వారి ''ఆడపిల్లల తండ్రి'' షూటింగు పూర్తయింది. చిత్రం రషస్ చూసినవాళ్లు కథను, దర్శకుణ్ణి, నాగభూషణాన్ని గొప్పగా మెచ్చుకొన్నారు. కథలో ట్విస్టు వున్నదనీ, చిరంజీవి వాసు మేధావి అనీ, నాగభూషణం కొత్త రకం పాత్రను ప్రతిభావంతంగా పోషించారని ప్రశంసించారు.

చిరంజీవి వాసు తన తండ్రి ప్రత్యగాత్మను ఒక చిత్రం డైరెక్టు చేసిపెట్టమని అడిగాడు. తనయుని మాటను కాదనలేకపోయాడు తండ్రి. సత్యా ఎంటర్ ప్రైసెస్‌వారి రెండవ చిత్రానికి కె. ప్రత్యగాత్మ దర్శకుడు.

పైన మొదటి చిత్రం : 'నిత్య సుమంగళి' లో విజయలలిత, జయంతి. రెండవ చిత్రం : 'మంచి మనుషులు' లో ఒక దృశ్యం. క్రింద పేజీలో పైన 'కృష్ణవేణి' లో వాణిశ్రీ. చివరి చిత్రం 'ఓ సీత కథ' లో చంద్రమోహన్, శ్యామసుందర్.

కృష్ణ చిత్రంలో శోభన్‌బాబు

నేను ఆరు మాసాల క్రితం వ్రాశాను, కృష్ణ చిత్రంలో శోభన్ నటిస్తారని. ఆ వార్త అబద్ధమని కొందరు ఖండించారు. ఇటీవల శోభన్‌బాబును జగపతి సెట్లో కలిసినప్పుడు, ఆయనే చెప్పారు, కృష్ణ తలపెట్టిన చిత్రంలో కృష్ణ పాత్ర ధరించ గలనని.

హీరో కృష్ణ నిర్మించబోయే పౌరాణికంలో శోభన్ చెప్పిన వేషం వున్నదేమో! కృష్ణ దర్శకత్వంలో తనకు నటించాలని వుంది అని ''దేవుడు చేసిన మనుషులు'' సభలో శోభన్ చెప్పేరని యున్నాడు. అది యీడేరుతుందేమో.

బి. ఎస్. ఎన్. కొత్త చిత్రం

''శ్రీదేవి'' ద్వారా సిరిని, పేరును సంపాదించిన బి. ఎస్. నారాయణకు కొత్త చిత్రం వచ్చింది.

శుభా మూవీస్ నిర్మిస్తున్న ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో కృష్ణ, విజయనిర్మల ప్రధాన పాత్రలను పోషించడానికి ఒప్పందం జరిగింది. కథ, సినిమా అనువాదం, దర్శకత్వంను బి. ఎస్. ఎన్. చేపట్టడం జరిగింది. దాసం గోపాలకృష్ణ మాటలను, జి. కె. వెంకటేష్ సంగీతాన్ని సమకూర్చగలరట. జూన్ చివరి వారంలో షూటింగు ఆరంభమవుతుందట.

అమ్మ మనసు

''అ'' అక్షరంపై ఓక ఎక్కువ, విజయలక్ష్మి మూవీస్ అధినేత జి. వి. ఎస్. రాజుకు. అందుకే, ఆయన చిత్రాలన్నీ ''అ'' తోనే వుంటాయి.

మొదటి చిత్రం 'అడజన్మ', రెండవది 'అమ్మ మాట'. ఇప్పుడు నిర్మిస్తున్న చిత్రానికి ''అమ్మ మనసు'' అని పేరు పెట్టడం జరిగింది.

విశ్వనాథ్ కథ

ఆంధ్ర ప్రజలను తన ప్రతిభా సంపత్తితో ఆకర్షించి, ఆకట్టుకొన్న దర్శకుడు విశ్వనాథ్ అల్లిన కథ ''అమ్మ మనసు''. మకుటం చూస్తే, యిదొక సంసార పక్షంగా నడిచే కథ అనిపించడం లేదూ! ఈ కథకు డి. వి. నరసరాజు మాటల కర్త. కథా పాత్రలను చలం, సత్యనారాయణ, జయంతి, శుభ, కె. విజయ + భారతి పోషిస్తున్నారు.

అమ్మను మించిన దైవము యిలపై మరొకటి గలదా? ఆమె మనసు వెన్నలాటిది. కన్న బిడ్డల మంచిని, చెడును కడుపులో భద్రపరుచుకోగల శక్తి ఆమెకు మాత్రమే వుంది. విధి చాలా విచిత్రమైనది. కొందరి జీవితాలతో చెలగాట మాడటం విధికి అలవాటైంది. భర్త ఎవరో చెప్పుకోలేని అభాగ్యవతులు, తల్లిని 'అమ్మా' అని పిలువలేని దురదృష్టవంతులు ఎందరో వున్నారీ లోకంలో. అట్టి తెగకు చెందిన ఒకఅమాయకురాలిజీవితకథయే యీ ''అ మ్మ మ న సు''


సారధి. సిజయుగ విడుదల.

కథ కావాలి

ఇలా వ్రాయమని ''మీనా'' నిర్మాత పి. వి. రమణయ్య అడిగారు. సంసారపక్షంగా సాగే వుదాత్త సంఘటనలు నిండిన బిగువైన కథ ఆయనకు కావాలట. ఎవరిదగ్గిరయినా, ఆయన కోరిన విధంగా కథలున్న ఎడల, పి. వి. రమణయ్య, నెంబరు 8, త్యాగరాయ గ్రామణివీధి, మదరాసు 17 కి పంప వచ్చు. కథ నచ్చితే, రచయితను ఘనంగా సత్కరిస్తారట, రమణయ్య. ఎన్నికయ్యే కథను విజయ కృష్ణ ఫిలింస్ చలన చిత్రంగా నిర్మిస్తుంది.

మారుతీలో ఇరానీ!

మారుతీ ప్రొడక్షన్స్ ఈస్ట్‌మన్ కలర్‌తో నిర్మిస్తున్న ''బాబు'' చిత్రంలో హిందీ నటి అరుణా ఇరానీ మూడవ నాయిక పాత్రను పోషిస్తున్నది. మొదటి నాయికగా వాణిశ్రీ, రెండవ నాయికగా లక్ష్మి నటిస్తున్న విషయం పాఠకులకు తెలుసు. ''బాబు'' కథను కె. ఎస్. ప్రకాశరావు వ్రాయ, నాయక పాత్రను శోభన్ ధరించ, దర్శకత్వాన్ని కె. రాఘవేంద్రరావు చేస్తున్నారు. ఈ చిత్రానికి ఏ. ఎల్. కుమార్ నిర్మాత. లక్ష్మి ఫిలింస్ విడుదల,





నట కిశోర నాట్య మండలి



"ముగ్గురమ్మాయిలు"లో భారతి

దీనిని మీ అభిమాన హాస్య నటుడు రాజబాబు స్థాపించాడు. ఈ ట్రూపులో రాజబాబు, రమాప్రభ, బాలకృష్ణ, సీతారామ్, సువాసు ముఖ్య సభ్యులు. ఈ నాట్య మండలి రెండు పౌరాణికాలను ప్రదర్శిస్తుంది.

ఒకటి : నారద నారాయణీయం. ఇందులో నారదుడు రాజబాబు. నారాయణుడు రమాప్రభ.

రెండవది : మేనకా విశ్వామిత్ర. ఇందులో మేనక రమాప్రభ, విశ్వామిత్రుడు రాజబాబు. ఈ రెండు నాటకాలను ప్రేక్షకులు అతి త్వరలో చూడబోతున్నారు. ఈ రెండింటినీ "అనగనగా

"అనగా అనగా ఒక తండ్రి"లో మేనక, విశ్వామిత్రుడు

మహా మనీషి - ఈ సినిమా మనిషి !

"ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు చాలా మంచివాళ్లు మరుకైనవాళ్లు; మంచిని మంచిగా, చెడును చెడుగా విమర్శించే వాళ్లు", అన్నారు మూడుపదులు నిండిన అందాల నటుడు.

ఆయన నటించిన చిత్రాలు ఘనవిజయాన్ని సాధించినప్పుడు, అదంతా ప్రేక్షకులు చూపించిన ఆదరణ, అభిమానం అన్నారు. ఆయన చిత్రాలు పరాజయం పొందినప్పుడు, అది తన తప్పుగా భావించారు. సినిమా చూచేవాళ్లు మనందరికన్నా గొప్ప వాళ్లు అన్నభావం ఆయనకున్నది.

మూడు దశాబ్దములనుండి, తనను తెరపై చూడడానికి యిష్టపడిన తెలుగు ప్రేక్షకులను ఆయన మరువగలడా? వారి అభిమాన వర్ష ఫలితమే ఆయన ప్రగతికి, ప్రఖ్యాతికి కారణంఅని ఎన్నోసార్లు చెప్పియున్నారు. మరి యింత ఎక్కువ కాలం ఒక నటుడు ప్రేక్షకులకు యిష్టుడై వుండాలన్న, అతనిలో అసాధారణమైన శక్తి ఏదో వుండాలిగా.

ఏకపత్నీవ్రతుడుగా తెరజీవితం ఆరంభమైంది. ఆ రోజుల్లో స్వర్గీయ నాగయ్య హీరోగా పలుకుబడిని సంపాదించాడు. కొత్తగా ప్రవేశించిన యీ నటుడు స్నేహం చేసినది ఎవరితో తెలుసా? మహామేధా సంపన్నులుగా ఖ్యాతికెక్కిన రామబ్రహ్మం, సముద్రాల, బలరామయ్య, చిత్తూరునాగయ్య, బలిజేపల్లి, గోవిందరాజుల, పి. పుల్లయ్య, కె. ఎస్. ప్రకాశరావు, దుక్కిపాటిలాంటి వాళ్లతో చనువుగావుంటూ, వాళ్లదగ్గర నేర్చవలసిన మంచిని జీర్ణించుకున్నాడు గాబట్టే గొప్ప సంస్కారి అయ్యాడు, గుడివాడ నాయకుడు.

దెబ్బలు - విమర్శలు

సినిమా జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తిన్నాడు. కొన్ని పాత్రలను చేపట్టినప్పుడు, ఘాటైన విమర్శలను ఎదుర్కొన్నాడు. ఎవరు ఏమి అన్నా, వృత్తిని దైవంగా పూజించి కృతకృత్యుడయ్యాడు. నటనకు భాష్యం చెప్పగలిగాడు. తన నటనతో వృద్ధులను, నడివయస్కులను, యువకులను, విద్యార్థులను, మహిళాలోకాన్ని ఆకర్షించాడు. ఆయన నటించిన చిత్రాలు నూట అరవై. అందులో దెబ్బ తిన్నవి యిరవై ఆరు మాత్రమే. అంటే 86 శాతం విజయం తెచ్చిపెట్టిన చిత్రాలు కనిపిస్తాయి. ఇది ఏ హీరో సాధించలేని రికార్డు అంటే తప్పు లేదనుకొంటాను.

మైలు రాళ్లు

ముప్పయి ఏండ్లు ఆంధ్రుల అభిమాన నటుడిగా విరాజిల్లుతున్న యీ మనిషి ఎన్నో మైలు రాళ్లను సృష్టించాడు. "బాలరాజు—సంసారం—లైలామజ్ను—దేవదాసు—విప్రనారాయణ—రోజులు మారాయి—బాటసారి—తెనాలి రామకృష్ణ—అర్ధాంగి—ఆరాధన—మూగమనసులు — ప్రేమనగర్ — విచిత్రబంధం — దసరాబుల్లోడు—మహాకవి కాళిదాసు" చిత్రాలను పరికించినవాళ్లకు, పరిశీలించినవాళ్లకు తెలుస్తుంది నటనలోని తియ్యదనం.

మానవత్వం - మంచితనం

ఈ నటుడు ఎంత మంచివాడయ్యా అంటే, మంచి మనుషులకు ప్రేమానురాగాలను పంచుతాడు. వంచన భావాలున్న వ్యక్తులను నిమిషంలో పసిగట్టి, తనే దూరమవుతాడు. మంచివాళ్లకు మారల్ సపోర్టు నిస్తాడు. అవసరమయితే ఆర్థికంగా ఆదుకొంటాడు. ఎందరికో కొన్ని వేలు గుప్తదానాలు చేశాడు...చేస్తున్నాడు. అందరికీతెలిసి చేసిన దానాలు మళ్లీ వ్రాయడం అప్రస్తుతం అవుతుంది. తన ఇంటి డాక్టరు వెంకయ్య మరణించినపుడు, ఎంతగా కుమిలిపోయాడో, అంతగా ఆదుకుని మానవోత్తముడు అనిపించుకోగలిగాడు.

సాంఘిక గౌరవం

సినిమా వాళ్లకు సాంఘిక గౌరవాన్ని, సమాజంలో ప్రత్యేకస్థానాన్ని తీసుకొచ్చినదికూడా ఈయనే. ఏ ప్రజల డబ్బుతో తాము యింత పెద్ద వాళ్ల అయ్యామో, ఆ ప్రజలకు అవసరమయినప్పుడల్లా సహాయం చెయ్యాలి అనేది తత్వం వున్న మనిషి.

ఈయనకు లభించినన్ని అవార్డులు యావద్భారతంలో ఏ నటుడికీ రాలేదనవచ్చు. ఈయనను అభిమానించి నంతగా మరొకరిని చెయ్యలేదనవచ్చు. ప్రేక్షకులు ఎంతో ప్రేమగా ఆదరిస్తున్నారు గాబట్టే యిప్పటికీ అగ్రనటుడిగా గౌరవాన్ని అందుకుంటున్నాడు.

వ్యాపార సంస్థలు

నటుడిగా వుంటూ, కొన్నివేలమందికి జీవనోపాధి కలిగించడం కోసం ఎన్నో వ్యాపార సంస్థలను ప్రారంభించాడు. అవన్నీ మంచి ఫలితాలను యిస్తున్నాయి. అక్కడి పనివారలకు సుఖ, సంతోషాలను యిస్తున్నాయి. మంచి మనసుతో చేసే ఏ పనయినా

దొరబాబువేషంలోవున్న హీరోతో శ్రీనివాస్





''సత్యానికి సంకెళ్ళు''లో లత

ఒక తండ్రి'' చిత్రంలో జొప్పించిన పి. ఎన్. రావు (దర్శకుడు) సమయస్ఫూర్తిని ప్రజలు కొనియాడక మానరు. కథలో అతికిన యీ హాస్య ఘట్టాలు, చిత్రానికి ప్రత్యేక ప్రశంసలను తెచ్చిపెడతాయి.

''అనగనగా ఒకతండ్రి!'' కథను ఆంధ్ర సచిత్ర వార పత్రిక సీరియల్‌గా వేసినప్పుడు, బాగున్నదని ఎందరో ఉత్తరాలు వ్రాశారు. ఆ ప్రోత్సాహఫలితమే కథకుడు స్వయంగా ఆదేకథను సినిమాగా తీయించింది. టైటిల్ పాత్రను గుమ్మడి అద్వితీయంగా పోషించారు. విజయా విడుదల.

పాఠకులకు ఒక విజ్ఞప్తి!

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ఛత్రాజా పొగడ్తలు ఎక్కువగా వున్నాయి అని కొందరు విమర్శిస్తున్నారు. నేను వ్రాస్తున్నది సినిమా రషస్ చూసేప్పుడు నాకు ఏర్పడే అభిప్రాయం మాత్రమే. నా అభిప్రాయంతో ప్రజలు ఏకీభవించకపోవచ్చు. నాకు కనిపించిన మంచిని మాత్రమే నేను వివరిస్తున్నాను.

లక్షలు క్రుమ్మరించి చిత్రాలు నిర్మించేవాళ్ళు మంచి ఫలితాలను ఆశించడంలో తప్పు వున్నదా? మంచి అనిపించినదానిని, పదిమందికి నాలాంటివాడు తెలియచెయ్యడం నేరమా? స్వలాభాపేక్షతో నేను ఎవరినీ పొగడడంలేదు. వాళ్ళు యిచ్చే 'యిది'తో బ్రతకాల్సిన అవసరం నాకు లేదు.

ప్రతివారం పాఠకుల్ని కొత్త వార్తలతో ఉత్సాహపరచడంకోసం, రచనలో ఎప్పటికప్పుడు కొత్త ధోరణిని ప్రవేశపెట్టి, అందరికన్నా ముందుగా ఈ పత్రిక వార్తలను అందిస్తున్నది అన్న పేరును పొందడంకోసం నేను పడే శ్రమను పాఠకలోకం అభినందించి, నన్ను ఆశీర్వదిస్తుంది అని నమ్ముతున్నాను.

—శ్రీనివాస్ ●



''ఏడలేని ఆడది''లో ప్రభ

సత్ప్రదం అవుతుంది అనడానికి ఒకచిన్న ఉదాహరణ చెప్తాను.

ఎందుకూ పనికిరాని నేల అని అందరూ అన్న చోట పంట పండిస్తున్న యీ మనిషిని మహామనిషి అనడం తప్పా?

ఇటీవల ఆయన్ను ''దొరబాబు'' సెట్స్లో కలిసినప్పుడు పరిశ్రమలో వింటున్న వార్తలను గూర్చి ప్రశ్నించాను. నేనడిగిన ప్రశ్నలు, ఆయనిచ్చిన సమాధానాలు యిక్కడ ఇస్తున్నాను.

ప్ర: మీరు చిత్రాలను పరిమితం చేసుకోవడం వల్ల కలిగే లాభం...?

నేను ఎన్నోరకాల పాత్రలను ఈ 30 ఏండ్లలో పోషించాను. ఇక పోషించడానికి ఏం మిగిలింది. అందుకే నాకు పూర్తిగా తృప్తినిచ్చే పాత్రలున్న చిత్రాలలో మాత్రమే పనిచెయ్యదలిచాను.

ప్ర: ఎంతో డిమాండు వుండి కూడా ... ఇలాంటి నిర్ణయం తీసుకోవడాన్ని త్యాగం అంటాను. మీ వ్యాఖ్య?

జ: మీరన్నది నిజమే. కానీ నేను అందరికీ అంగీకరించడంలేదు. కేవలం డబ్బు మాత్రం నాగురి అయితే, అందరిదగ్గర అడ్వాన్సులు పుచ్చుకుని, తోచినప్పుడు కాల్‌షీట్లు యిచ్చేవాడిని. నా మనసుకు నచ్చని పనిని నేను ఎప్పుడూ చెయ్యను.

ప్రజల అభిమానం మరుగు గాకుండా, వాళ్ళకు నాపై వున్న ప్రేమ, అనురాగం తగ్గకుండా వుండడానికి నేను తీసుకున్న పథకం యిది. నాకు బంగారు జీవితాన్ని యిచ్చిన పరిశ్రమను, ప్రజను తృప్తిపరచడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తాను.

ప్ర: సినిమా పరిశ్రమకు త్వరలో మీరు 'గుడ్‌బై' కొడతారట. నిజమేనా?

జ: ఏమో, నాకు తెలియదు. ఒకటి మాత్రం నిజం. ఏ ఒక వ్యక్తి ప్రవాహంలో వున్న మానవాళిని తృప్తిపరచలేడు. ఇది ఏ రంగానికైనా వర్తిస్తుంది. ఇది నిత్యసత్యం. నేను బాటసారిలాంటి చిత్రాల్లోనే నటించగలను అని అంటే, నా నిర్మాతలకు చిప్పచేతికొస్తుంది. అపని చెయ్యబూనడం కంటె, సినిమాలనుండి విరమించడం మంచిదని నా అభిప్రాయం. ప్రస్తుతం వున్న పరిస్థితులలో విరమించడమే మంచిదని భావిస్తున్నాను.

విరమించడం అంటే జడిసి పారిపోవడం లాంటిది. నేను అంత పిరికివాడ్ని కాను. అవసరమయితే, అందరికీ ఒప్పకుని నటించగల శక్తి నాకు వున్నది. కానీ, నేను ఎప్పుడూ అరుచిత్రాలకు మించి చేసిందిలేదు. నేనొక గట్టి నిర్ణయాన్నితీసుకొన్నాను.

అందరినీ తృప్తిపరచలేక పోయినా, కొందరికైనా తృప్తినిచ్చే ప్రయత్నంలో, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తిన్నా, మామూలు మనిషిగా, మీరనుకునే ఒక మంచి నటుడిగా, కొంతమంది కళ్ళ ముందయినా మెదలాలని, ఈ ప్రయత్నంలో కొందరినైనా సంతృప్తిపరిచి నేను లేనప్పుడుకూడా వున్నాను అనిపించుకోవాలన్న ప్రయత్నంలో ముందుకు నడుస్తున్నాను.

కొన్ని మరపురాని పాత్రలు నా వూహలో వున్నాయి. వాటిని తీసే నిర్మాతలు వచ్చినప్పుడు, నేను ఆ పాత్రలను పోషించడం జరుగుతుంది.

ప్ర: చిత్రపరిశ్రమనుగూర్చి నాలుగు ముక్కలు చెప్పగలరా?

జ: కథలలో ప్రమాణాలు తగ్గుతున్నాయని ఎక్కువమంది అనడాన్ని నేను వింటున్నాను. అది నిజం అని నేను అనుకుంటున్నాను. ఇది యీ రంగానికి మాత్రమే పరిమితం కాదు. ప్రపంచంలో ప్రతి రంగంలో యీ మార్పు కనిపిస్తూ వుంది.

సరిపెట్టుకోవడం (కాంప్రమైజ్) అనే పద్ధతి జీవితంలో లేకపోతే, అమనిషి జీవించడమే దుర్లభం అవుతుంది. సంసారం చెయ్యడమే కష్టమవుతుంది. అలాగే ఒక సినిమా కథను నిర్ణయించడంలో ఎవరు పండితులో చెప్పలేము. ''ఇది కళాఖండం అవుతుందని, విజయం చేకూరుస్తుందని ఎవరయినా వ్రాసివ్వగలిగితే, కొంతడబ్బు ఎదురిచ్చయినా, పేరు కోసం పనిచెయ్యడానికి నేను సిద్ధంగా వున్నాను. అలాంటి ధృవపత్రకం వుంటే, ప్రతి నిర్మాతకు లాభాలు రావడం తథ్యం. కానీ, వందమందిలో యిద్దరైదు మందిని మాత్రమే ధనలక్ష్మి వరిస్తుంది. అంటే ఎనభై శాతం ప్రజలను తృప్తిపరచడం లేదన్న మాటేగా. కాబట్టి, యిక్కడ ఎవ్వరూ పండితులు లేరు. అలా ఎవరయినా అనుకుంటే, ఒకప్పుడయినా వాళ్ళు గట్టిదెబ్బలు తినియున్న వాళ్ళయి వుంటారు.

ఇప్పుడున్న పరిస్థితి యిలాగే కొనసాగితే, పరిశ్రమ స్తంభీభూతమయ్యేస్థితి రావచ్చు.

ప్ర: మీ విజయానికి కారణం మీరేనా...?

జ: అలాగని ఎవరయినా అనుకుంటే, వాళ్ళకి చెడ్డదశ ఆరంభమయినట్టే. నేను యింతకాలం విజయవంతంగా నటజీవితాన్ని సాగించడానికి ఎందరో బాధ్యత వహించారు...వహిస్తున్నారు.

కథకుడు, మాటల రచయిత, గాయకుడు, దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, రూపశిల్పి, తోటి నటీనటులు + నిర్మాతలు నన్ను ఒక నటుడుగా తీర్చిదిద్దితే, నా నటనకు అశేష ఆంధ్ర ప్రేక్షకులు ఆశీర్వాదం, అభిమానం చూపించడం వల్లనే నేను విజయుడ్ని అయ్యాను అన్న నిజాన్ని ఒప్పుకొంటున్నాను.

ప్రస్తుతం అక్కినేని నటిస్తున్న రెండు చిత్రాలు ''బంగారు కలలు, దొరబాబు'' సెప్టెంబరు నాటికి విడుదలవుతాయి. జులైలో ''బంగారు బొమ్మలు'' షూటింగు అమెరికాలో ప్రారంభమవుతుంది.

జగపతి పిక్చర్స్ వారి ''బంగారు బొమ్మలు'' షూటింగు పూర్తయ్యేంతవరకు, ఏ నిర్మాతకు ఆయన కాల్‌షీట్లు యివ్వలేదు. ఇవ్వడంలేదు గాబట్టే, అక్కినేని రిటైర్ అవుతారని అందరూ అనుకొంటున్నారు. వాళ్ళు అనుకోవడం ఎలాగున్నా ఆయన రిటైర్ కావడం మాత్రం శుద్ధ అబద్ధం అన్న నిజం ఈ నా యింటర్వ్యూ తెలియచేస్తుంది.

-శ్రీనివాస్ ●



ఆమె సున్నితమైంది... ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది... అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్క్... అనురాగ పూరితమైనది.
మిమ్మల్ని అలరించేది. సరికొత్త సువాసనతో
మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్
ఆఫ్ లౌ. హేలో వారు మాత్రమే సమర్పించ
గలేది గాలిలో తేలియాడే సుఖానుభూతిని
మీకు కలిగించేది. హేలో కోసమే ప్రత్యేకించిన
సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి.
ప్రతి క్షణం మరువలేని మధురానుభూతిని
కలిగించేందుకే. వీయిల్ ఆఫ్ లౌతో
అలంకరించుకోండి. హేలో
మాత్రమే వెదజల్లు సువాసన
గల పన్నీటిజల్లు.
హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్
హేలో మాత్రమే వెదజల్లు
సువాసనలు... అనురాగ
వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC

HT.G.1.TL (R)



ఎవరో తలుపు తట్టారు.

చప్పుడు వినిన శ్యామల —

చదువుతున్న వీక్లీని చేతిలో పట్టుకుని లేచి నిల్చుంది కుర్చీలోనించి.

"ఆయనకాదు. ఆయన ఆఫీసుకు వెళ్లి గంట దాటింది. ఎవరైవుంటారు? ఆఫీసు ప్యూనేమో! ఏదో ఫైలుకోసం వచ్చివుంటాడు."

అనుకుంటూ తలుపు తీసింది.

ఎదురుగా —

తను అనుకున్నట్లు ఆఫీసు ప్యూనుకాదు. ఎవరో — అతనిని ఎప్పుడో ఎక్కడో చూసినట్లు జ్ఞాపకం.

కాని గుర్తురావటంలేదు...

"అలా గుర్తుపట్టనట్లు చూస్తావేం శ్యామలా! ముందు లోపలికి పద."

శ్యామల కదలలేదు.

అతనే శ్యామలను రాసుకుంటూ లోపలకు వచ్చాడు.

అతని ప్రవర్తన ఏవీ అర్థం కాలేదు శ్యామలకు.

సరాసరి వెళ్లి ప్రేము కుర్చీలో కూర్చున్నాడు.

'ఎవరితను? మేనర్స్ తెలియవా. తనని రాసుకుంటూ వచ్చి దర్జాగా కూర్చున్నాడు.'

"రా శ్యామలా" పిల్చాడతను నవ్వుతూ.

రెండడుగులు ముందుకు వేసింది శ్యామల.

"మీ రెవరో నాకు తెలీదు" అన్నది అతన్ని పరీక్షగా చూస్తూ...

హిప్పీ క్రాపు — పెద్ద కాలరు తెల్లని షర్ట్ — నిలువు గీతల నల్ల బెల్‌బాటమ్ పాంటు — లోతుకు పోయిన కళ్ళు — డేగ ముక్కు — వొత్తుగా పెరిగిన మీసాలు... విచిత్రంగా వున్నాడు...

"నన్ను గుర్తు పట్టలేదా శ్యామలా... నేను రామరాజును. మాధవరావు ఫ్రెండ్‌ని... మాధవరావు తెలుసుగా...?" శ్యామల కళ్ళలోకి చూస్తూ అడిగాడతను.

ఉలిక్కి పడింది శ్యామల!

'మాధవరావు స్నేహితుడా? తను ఏడాది క్రితమే మరచిపోయింది మాధవరావుని... మళ్ళీ ఇప్పుడు గుర్తు చేశాడితను.'

'ఇంతకీ ఇతను ఎందుకు వచ్చినట్లు?' శ్యామల హృదయంలో అనుమానం, భయం వేశాయి.

"ఎందు కొచ్చానని ఆలోచిస్తున్నావా?" కాలు మీద కాలు వేసుకుంటూ అడిగాడతను.

"ఇక కదిలేలా లేదు"

"ఎందుకన్న"ట్టు చూసింది అతని కళ్ళలోకి భయంగా శ్యామల.

"మాధవరావుకు నువ్వు రాసిన ప్రేమలేఖల్ని అయిదు వందలకు కొన్నాను. నా డబ్బు నాకు రావద్దూ. లాభం కూడా రావాలి. అందుకే నీ దగ్గరకు వచ్చాను. ఉన్నవాడినే చేసుకున్నావుగా" ఇంకా ఏదో చెబుతున్నా డతను.

శ్యామల గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయి.

అతను ఎందుకు వచ్చాడో పూర్తిగా అర్థమయింది. తనని బ్లాక్‌మెయిల్ చెయ్యటానికే?

'రెండేండ్ల క్రితం తను మాధవరావుకు రాసిన ప్రేమ లేఖల్ని ఇప్పుడు ఇతను అయిదు వందలకు కొన్నాడా?... ఛీ!'

"నేను ఎందుకు వచ్చానో అర్థమయిందనుకుంటాను" నవ్వా డతను.

శ్యామల మాట్లాడలేదు.

ఒకవైపు—గుండెదడదడా కొట్టుకుంటూంది.

మరోవైపు — మెదడును ఆలోచనలు తొలిచి వేస్తున్నాయి.

"శ్యామల పి. యు. సి. చదివేటప్పుడు మాధవరావును ప్రేమించింది. అప్పుడు యిద్దరూ ఎన్నో ప్రేమలేఖలు రాసుకున్నారు. మాధవరావు తనని పెళ్లి చేసుకుంటానన్నాడు. కాని చేసుకోలేదు. సొంత మామయ్య కూతుర్ని చేసుకున్నాడు. తర్వాత ఏడాదికి తన పెళ్లి జరిగింది. తనని రెండో సంబంధాని కిచ్చారు. అయినా ఆయనకు ఏళ్లు తక్కువే. ముప్పై అయిదు. తను మాధవరావుని మరచిపోయిందికూడా. మళ్లీ ఇప్పుడు అప్పుడు రాసిన ప్రేమలేఖల్ని మాధవరావు ఇతనికి అమ్మాడా? ఇంత నీచుడా? మాధవరావు? ఛీ...మగవాళ్లని నమ్మకూడదని ఎప్పుడో తెల్సుకుంది తను. కాని ఇంత ఘోరంగా ప్రవర్తిస్తారా డబ్బుకోసం."

మనసులో మాధవరావును ఎంతగానో తిట్టుకుంటూంది.

"ఇప్పుడు తనేం చెయ్యాలి? అతను ఎంత అడుగుతాడో. తను ఎక్కడినుంచి తెస్తుంది!"

అతనివైపు భీతాహంగా చూసింది.

ఠీవిగా కూర్చున్నాడతను. ధైర్యంగా —

"ఏమిటి ఆలోచిస్తున్నావు...? ఎంత అడుగుతానా ... ఎంతో అవసరంలేదు. వెయ్యి చాలు." అవలీలగా అన్నాడు.

"వెయ్యిరూపాయలా!" గుండెమీద చెయి వేసుకుంది!

"వెయ్యంటే నీకో లెక్కకాదని నాకు తెల్సు." మరోసారి నవ్వాడతను.

"ప్లీజ్ ... నన్ను బ్లాక్‌మెయిల్ చెయ్యకండి. ఒకప్పుడు మాధవరావుని ప్రేమించాను. ప్రేమ లేఖలు రాశాను. నిజమే. అది తప్పుకాదు. నేరం కాదు."

"నేరమో! కాదో! నాకు తెలీదు. నిజం కదా! నాకు డబ్బు కావాలి. ప్లీజ్! డోంట్ వేస్ట్ టయిమ్."

అతని ముఖం చూస్తుంటేనే తెలుస్తుంది జాలిపడే రకం కాదని.

"వెయ్యి రూపాయలు నాదగ్గర ఎట్లా వుంటాయి?..."

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

డి. వి. ఎస్. కొండాపురం

మనిషికి విలువ దేనివల్ల వస్తుంది?

చూడండి, మనం పడిచచ్చే మానవ విలువలన్నీ చాలా సన్నని దారం నుంచే వేలాడుతూ వుంటాయి.

ఎస్. కె. ఎమ్. పిడుగురాళ్ల

ఆడది అనర్థాలకు మూల కారణం అనే సామెత ఎంతవరకు నిజం ?

ఎటువంటి ఆడది ? అని మీరా సామెత ముందు — ప్రశ్న తగిలించాలి. వంచిత అయిన ఆడది; అణగ(ద్రొక్క బడిన ఆడది; జడ పదార్థంలా యీ వంఘు పడివుండమన్నా పడివుండలేక లోపల్లోపల కుళ్లిపోయే ఆడది. తన వూహాలని ధైర్యంగా చెప్పలేక, తన కాళ్ల మీద తాను బ్రతకలేక — పూర్తిగా దానిన బ్రతుకు మినహా దారి లేని ఆడది — అనర్థాలకు కారణం. అంతే కాని — ప్రతి ఆడదీ కాదు.

కె. ఎమ్. ఎమ్. అనకాపల్లి

మారుతున్న కాలాన్నిపట్టి సమాజంలో స్త్రీ పాత్ర ఎటువంటిదై వుండాలి ?

ఎప్పుడూ స్త్రీ పాత్ర బాధ్యతల బరువులో కృంగిపోయి నేలకరచే వుంది. మారుతున్న సమాజంలో — ముందు మారవలసినది — పురుషుడు.

కె. ఎల్. డి. ఇందోడు

మీకు వచ్చే ప్రశ్నలన్నీ మీరే సమాధానం చెప్తారా ? లేక మీ పేరుతో ఎవరైనా సమాధానాలు చెప్తారా ?

నా పేర ఎవరైనా చెప్తే అది నే చెప్పిన దెలా అవుతుంది చిట్టితల్లీ.

కె. జి. కె. కొమరగిరిపట్నం

బాహ్య సౌందర్యంకన్నా ఆత్మ సౌందర్యం గొప్పది అని నా ఫ్రెండు చెప్పాడు.

ఎలాంటి సౌందర్యానికైనా వ్యక్తిత్వం వుండాలి. వ్యక్తిత్వం లేని అందం విసుగు కల్గిస్తుంది.

సి. ఆర్. ఎస్. ధర్మవరం

మీరు నవల రాసేటప్పుడు ఎలాంటి నిబంధనలు పాటిస్తారు ?

సాధారణంగా నిబంధనలు పెట్టుకోను! ఒంటిపొద్దు లుంటానని, త్వరగా అచ్చయితే కొండ కొస్తానని మొక్కుకోను. బుర్రలో చాలాకాలంగా తిరుగుతున్న కథ — కొంచెం సమయం చిక్కినప్పుడు — కూర్చుని రాయాలని ప్రయత్నిస్తాను.

కె. బి. జి. కె. ఆర్. రాజమండ్రి

ప్రేమకు పేదరికం, ధనికవర్గం లేదు.

కాని మనుషులకి ఉన్నాయికదూ?!

ఎఫ్. ఎమ్. ఎస్. హైదరాబాదు

మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అంటారు. నిజమేనా ?

రాత లెక్కడ రాసినా, అవి చెడేదీ, మనేదీ — యీ భూమ్మీదే!

టి. ఎల్. కంచికచర్ల

ఆరుద్ర పురుగు అంటే ఎలా వుంటుంది ? ఎప్పుడైనా చూశారా ?

కంచికచర్ల లాంటి పల్లెలో వుంటూ—నువ్వు చూడలేదా లక్ష్మీ?... లేయెండ వెల్గులో, మంచు ముత్యాలతో తడిసిన పొదుల లేతాకు పచ్చని ఆకులపై భగవంతుడు విసిరి చూసి ఆనందిస్తున్న పగడంలా నడయాడుతుంటుంది — ఈ మాటు చూడు.

జె. వి. ఆర్. విశ్వేశ్వరపురం

మనస్సుంది. చిన్న మనిషిని. ఒకర్ని చూసి కాదు. ప్రతి స్త్రీని అభిమానిస్తాను...

డేంజరే! అయితే మీ 'మనసు కోతికి' యింకా మానవ లక్షణాలు ఏర్పడలేదని తోస్తూంది!

జి. ఎస్. ఏలూరు

స్త్రీ పురుషులు ఎందుకు ఏకం అవుతారు ?

ప్రకృతి సహజం — సగం—సగం— ఏకం కావడం—

మనిషి ఎందుకు పెళ్లిచేసుకోవాలి?

కమ్మా కాలూ వుడిగినప్పుడు, లోకం అంతా నిన్నొక భారంగా తలుస్తున్నప్పుడు — నీకై నిన్ను కని పెట్టి చూడాలని తహతహలాడే ఓ జీవి వుండాలనిపించుతే— ఉండడానికే— పెళ్లి. నీ సుఖం అందరూ పంచుకుంటారు. కాని కష్టాలు కూడా పంచుకొనేది — పెళ్లం ఒక్కత్తే.

జి. వి. కె. ఆర్. విశాఖపట్నం

తలా తోకా లేని వన్నీ రాస్తూ 'కొత్తదనం' 'విప్లవతత్వం' అంటూ అరిచే వారినేం అనాలో అర్థకాడం లేదండీ కె. రా. గారూ ?

తమ దైన ముద్రకి చిహ్నం కొత్తదనంకాదు — ఆత్మవిశ్వాసం — అని తెలియక వేసే కేక లవి...

డి. డి. పి. చాట్రాయి

సౌజన్యం, సంస్కారం, మంచితనం మానవీయత వీటి కెక్కడ చూచినా తిరుగులేని పరాజయం, సాటిలేని అవమానం కల్గుతూ, మంచివారికి నిరాశ నిస్పృహలు కలిగిస్తున్నాయి. ఈ దేశంలో న్యాయం కోసం విప్లవం రాదేం ?

మరెందుకు — విప్లవం రావాలి, తేవాలి, తెస్తున్నాం అంటూ జానపథ బాణీలలో కోకొల్లలుగా విప్లవ సాహిత్యం సృష్టిస్తున్నారని మీ ఉద్దేశ్యం?... న్యాయం కోసమే అనుకుంటున్నానే!

జి. వి ఐ. హన్మకొండ

నేను జీవితంలో ఏ పని చేయాలన్నా నన్ను విధి చేయనీయడంలేదు. ప్రతి విషయంలో ఓడిపోతున్నాను...

ఉత్సాహం చంపుకోకూడదు తమ్ముడూ, అది మంచి ఔషధం లాంటిది. కాని నిరుత్సాహం వుందే — ఆ రోగానికి మందు లేదు. ఎముకల్ని కూడా కృంగదీస్తుంది.

కె. ఎస్. పి. ఖర్గపూరు

పిల్లలు తప్పులు చేయడం, దానికి తల్లి తండ్రులు బాధ పడ్డం — సహజమే కాని... వాళ్ళ...

తల్లి తండ్రులకి పిల్లలని ఒదులుకోగల శక్తి వుండాలి. వారి తెలివి మనది కాదు !

హెచ్. ఎస్. ఆర్. ఆదోని

ప్రాణికి జీవితం ఒక కల. మనిషికి జీవితం ఒక అనుభవం. మరి శవానికి...

ప్రాణికి జీవితం శ్రమ, మనిషికి జీవితం — అనుభవం కాదు—పరిశ్రమే. యిక శవానికి జీవితం — సుఖాంతం ! (చచ్చినవాడి నే కష్టం తాకదు.)

అరవింద్, బి. కె. బళ్లాపూరు

మనిషి వందేళ్ల కంటే ఎక్కువ కాలం బ్రతకడని తెలిసే వెయ్యేళ్లకు సరిపడా సంపాదించాలని ఆరాటపడతా డెందుకు ?

తన కోసం కాదు — తన సంతతి కోసం !

ప్రేమ లేఖలు

"క్యాష్ రూపంలో లేకపోయినా పర్వాలేదు..."

"అంటే ?!" అర్థం కానట్లు ముఖం పెట్టింది శ్యామల.

"మెడలో గొలుసు వుందిగా ?" ఆమె కంఠాన్ని చుట్టుకున్న బంగారు గొలుసువైపు ఆశగా చూస్తూ అన్నాడతను.

"ఈ గొలుసా !" శ్యామల కన్నీళ్ల పర్యంతమైంది.

"అవును. అది వెయ్యిరూపాయల కిమ్మత్తు చెయ్యదూ ? అయినా పర్వాలేదు. డబ్బు లేదంటున్నావుగా..."

"గొలుసు లేకపోతే ఆయనకు అనుమానం వస్తుంది. ప్లీజ్. నన్ను పీడించకండి. ఆయనకు అనుమానం వచ్చిందంటే నా సంసారం నాశనమౌతుంది." దీనంగా అంది శ్యామల.

"డోన్ట్ వేస్ట్ మై టైం శ్యామలా... మళ్లీ నాకు ట్రైనుకు టైమవుతుంది. నువ్వు గొలుసు ఇవ్వకపోయినా నీ సంసారం చెడిపోతుంది. ఆ లేఖలు మీ ఆయన కిస్తాను" లేచి నిలబడుతూ అన్నాడతను.

"గొలుసు ఇస్తే ఆ లేఖలు నా కిచ్చేస్తారా"

"ఆఁ... తర్వాత నేనేం చేసుకుంటాను."

ఒక్క క్షణం ఆలోచించింది శ్యామల.

'తను గొలుసు ఇస్తే ఆ లేఖలు ఇచ్చేస్తాడు. ఆ తర్వాత లేఖల్ని గురించి ఎలాంటి బెడద వుండదు. అంతగా ఆయన గొలుసు గురించి అడిగితే హుక్ వూడిందని పెట్టెలో దాచానని చెప్పవచ్చు. ఇప్పుడు తను గొలుసు ఇవ్వకపోతే ఇతను లేఖల్ని ఆయనకు చూపిస్తాడు. ఆ తర్వాత' ఆపైన ఆలోచించలేకపోయింది.

గొలుసు తీసి అతని చేతిలో పడేసింది. అలా పడేస్తున్నప్పుడు శ్యామల చెయ్యి వణికింది.


గొలుసును ప్యాంటు జేబులో పడేసుకుని "థాంక్స్ శ్యామలా... వస్తాను" అని నవ్వుతూ ముందుకు కదిలా డతను.

"ఆ లేఖలు ?" వెళ్ళబోతున్న అతన్ని చూస్తూ అన్నది శ్యామల.

"సారీ శ్యామలా!" అంటూ వెళ్లిపోయాడతను.

"ఆ లేఖలు అసలు నా దగ్గర లేవు. మాధవరావు ఆ లేఖల్ని ఎప్పుడో చించేశాడేమో నాకు తెలీదు, అన్నట్లు నీకు తెలీదేమో! మాధవరావు చచ్చిపోయి ఏడాది కావస్తోంది. అతనికి కాన్సర్. అందుకే 'నిన్ను చేసుకోలేదు అతను. కాని నా అవసరంకొద్దీ నిన్ను యిలా పీడించాను" అని చెప్దామనుకున్నాడు. కాని చెప్పలేదు. పారిపోతున్నట్లు సందు మలుపు తిరిగి పోయాడు.

శ్యామల అతను వెళ్ళినవైపే చూస్తూ — స్థాణువులా కుర్చీలో కూలబడిపోయింది.



ముగ్గురు అమ్మాయిలు

దేశమంటే
మట్టి కాదోయ్
దేశమంటే
మనుషులోయ్.

సోల్‌డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీకంబైన్స్ లక్ష్మీ ఫిలింస

నిర్మాత:		స్క్రీన్‌ప్లే, దర్శకత్వం:
పి. ఎస్. ప్రకాశరావు	నవభారత్ ఆర్ట్ ఫిలింస్	కె. ప్రత్యగాత్మ

హృదయమేలేని ఈ క్రూరలోకం? ఉదయమేరాని ఈ నరకకూపం? కన్నె శీలాన్ని కాటేయు లోకం!!!

మా పిచ్చి మావయ్య ప్రేమపూజారి, అభినవదేవదాస్. అతన్నో ఇష్టంలేని పెళ్లినుంచి తప్పించుకుని, ఒక కారు డ్రయివరు మోసంలో చిక్కుకుని, అతన్నే పెళ్లాడుతానన్న నన్ను బజారు పాల్జేసి అంగడిలో మిఠాయిలా చేసింది ఈ లోకం! నా ప్రతి నెత్తుటి బొట్టులోంచి రూపాయల్ని పిండుకున్నారు. నేనూ మనిషిని, దగాపడిన చెల్లెల్ని! నాకు భవిష్యత్తువుందని, నన్ను రక్షించి మళ్లీ మనిషిని చేసిన ఝాన్సీ తప్పుచేసిందని ఎవరూ అనలేరు.

ప్రతి యువతి, యువకుడూ నా కథచూసి నావంటి అభాగ్యుల ఆఖరిమాట వినండి. నాలాఎవరూ బలికారాదని, అటువంటి సంఘాన్ని నిర్మించుకుందాం అనండి.





సీరియల్......

31

(గత సంచిక తరువాయి)

''బిల్డ్జ్ కట్టాను చూడ్డానికి రా నాన్నా.'' ఆరేళ్ల రవీంద్ర తండ్రిని చొక్కాపట్టుకు లాగుతున్నాడు.

''వాడేదో ముచ్చట పడుతున్నాడు చూడ కూడదూ ?'' సాగదీసింది శారద.

రవీంద్రతోపాటు వాడి తమ్ముడు శరత్ కూడా మేకులతో, సుత్తులతో, రాళ్లతో ఆడుతున్నాడు. వాళ్లని చూస్తూ ఆలోచనల్లో పడిపోయాడు.

'బావుంది. బావుంది' అన్నాడు రాధాకృష్ణ. అంతకంటె తండ్రి దగ్గర నుంచి ఎక్కువ ప్రోత్సాహం రాకపోయేసరికి ఇద్దరూ ఆటల్లో పడిపోయారు.

''ఏమిటీ ఆలోచిస్తున్నారు ? మీ కేవో ఉత్తరాలు వచ్చాయి. చూసుకోండి'' ఉత్తరాలందించి లోపలికి వెళ్లిపోయింది శారద.

ఒకటి ఆనంద్ దగ్గర నుంచి, రెండోది లత దగ్గరనుంచి. ముందు లత ఉత్తరం చదివాడు.

కృష్ణగారూ !

వీలుచూసుకుని ఒకసారి రండి. అతి ముఖ్యమైన పని. ఎంత త్వరగా వస్తే అంత మంచిది. మీ సోదరి.

లత.

ఆనంద్ రాసిన ఉత్తరం.

ఒరే ! కృష్ణా !

తీర్థయాత్రలన్నీ ముగించుకుని కులాసాగా ఇంటికి చేరాం. ఏ దేవుడయినా కరుణిస్తాడేమోనని సుశీల ఆశ. ఆవిడ తాపత్రయం. తన పిచ్చిగానీ పిల్లలు పుట్టడానికి ఏ రాయినో మొక్కితే సరిపోతుందా ? ప్రాప్తం వుండాలిగాని.

నువ్వెలా వున్నావు ? కుసుమ కులాసాగా వుందా ? శారదని అడిగానని చెప్పు. బాబులిద్దరికి ఆశీస్సులు. సావిత్రి, మోహన్ కులాసాగా వున్నారు . కొద్ది నెలల్లో వాడు తండ్రి కాబోతున్నట్టు వార్త లొచ్చాయి. మరి వుంటాను, చాలా అలసిపోయా తిరిగి తిరిగి. నిద్రపోవాలి. ఉత్తరం రాయి.

నీ

ఆనంద్.

ఏ రాయినో మొక్కడం ఎందుకని నాస్తికత్వం రాస్తూ, ప్రాప్తం వుండాలంటూ డేమిటీ? సమన్వయమే కుదరలేదు.

అన్నట్లు లత ఎందుకు రమ్మన్నట్లు. కాకినాడ వెళ్లాలి రేపొద్దున్న అనుకున్నాడు.

* * *

''మీకో బాధాకరమైన వార్త చెప్పాలి'' కృష్ణా అంది లత.

నర్సింగ్ హోమ్‌లో, లత గదిలో కూర్చున్నారిద్దరూ. ఏంవార్త అయివుంటుంది ? అతనికి గందరగోళంగా వుంది. గుండె ఒక్కసారి దడదడ లాడింది.

''ఏమిటది లతా ?''

''రాజీ ... మన రాజీ''

''అవును, రాజీ, ఏమయింది రాజీకి ?'' ఆతృతగా అడిగాడు.

''పోయింది కృష్ణా'' నిర్వికారంగా అని కుర్చీలో వెనక్కి జార్లపడింది లత.

''ఆ...'' నిర్ఘాంతపోయాడు రాధాకృష్ణ. రాజీ పోయిందా ? అంటే చచ్చిపోయిందా? ఎందుకు ? ఎప్పుడు? ఎలా ? ఏమిటి? అతని నోట్లోంచి మాట రాకపోయినా కళ్లల్లో ఈ ప్రశ్నలన్నిటినీ చదవగలిగింది లత.

కుర్చీలోంచి లేచి ''రండి'' అంది.

లత వెనకే వెళ్లాడు. కొన్నిగదులు దాటి వెళ్లారు. ఒక గదిలోపలికి వెళ్లింది లత. ఆగదిలో ఉయ్యాల వుంది. అక్కడ ఆగింది.

''బాబు...చూశారా ?''

తల వూపాడు రాధాకృష్ణ. అతనికేం అర్థం కాలేదు. రాజీ ఎలా పోయింది ? ఈ బాబెవరు ?

''రాజీ కొడుకు''అంది లత వాడి నున్నితమైన బుగ్గలమీద రాస్తూ.

రాజీకొడుకా ? పెళ్లికాలేదే దానికి. కొడుకెలా పుట్టాడు? అదెలా...అంటే? అంటే...

''కృష్ణా, రాజీ మా ఇంటిలో పని పిల్లలా మెలగలేదు. ఇంట్లో పిల్లలా మసిలింది. ఎంత మంచిదో అది ? దాని మనసు సున్నితం. వివేకంతో మసులుకునేది. అమ్మాయిగారూ, అమ్మాయిగారూ అంటూ వెంటవెంట తిరుగుతున్న రాజీని తీసుకుపోవాలా భగవంతుడు. నా కెంత తీరనిలోటు చేసేశాడు. దేవుడు దయామయుడు అంటారు గానీ, ఇంత కఠినహృదయుడనుకోలేదు. ఆఖర్నెల్ల క్రితమే రాజీ తన జీవితాన్ని నాకు విప్పి చెప్పింది. కళ్ళు మూసుకు పోయిన కామంతో దాని బ్రతుకు నట్టేట ముంచుకోలేదు అది. ఒక ఆచారవంతుల కుటుంబంలోంచి పుట్టిన వ్యక్తిని నమ్ముకుని మోసపోయింది! ఇది ఈనాటికొత్త

> **జరిగిన కథ : 11** రిట్రెంచ్‌మెంట్ వల్ల నిరుద్యోగి అయిన జూనియర్ ఇంజనీరు రాధాకృష్ణ డాక్టర్ శివరాం దగ్గర డ్రైవరుగా చేరాడు. డాక్టర్‌కి పక్షవాతంవచ్చి ఆయన కుటుంబం కాకినాడ వెళ్లిపోతుంది. మోహన్ ఆత్మహత్యా ప్రయత్నాన్ని వివరిస్తూ ఆనంద్ రాసిన జాబు అందుకున్న రాధాకృష్ణ వాల్తేరు వెళ్తాడు. మిత్రులు ముగ్గురూ కలసి వ్యాపారం ప్రారంభిస్తారు. మోహన్ వివాహితుడని తెలియని లత అతనికి దగ్గరవుతుంది. రాధాకృష్ణ ద్వారా విషయం తెలుసుకొని మోహన్ జీవితంలో నుంచి తప్పుకోవడానికి నిశ్చయించు కుంటుంది. రాధాకృష్ణకి తిరిగి ఉద్యోగం వస్తుంది. కుసుమకి వచ్చిన సంబంధం రాధాకృష్ణ ఒకప్పుడు డ్రైవర్‌గా పనిచేశాడన్న వంకతో తప్పిపోయే పరిస్థితి వస్తుంది. మరో ఐదువేలు ఎక్కువయివ్వడానికి సిద్ధపడి రాధాకృష్ణ ఆ సంబంధాన్ని ఖాయపరుచుకు రావడం కుసుమకి చాలా బాధని కల్గిస్తుంది. అనుకున్న ముహూర్తానికి కుసుమ పెళ్లి డాక్టర్ శివరాంగారి అబ్బాయి రఘుతో జరుగుతుంది.

కథకాదు. ఏనాటినుండో వస్తున్న మోసగాళ్ల హరికథ. నమ్ముకున్న వ్యక్తి మోసం చేస్తే ఆడది అనుభవించే శిక్ష. మరోసారి అహంకారంతో మగవాడు చేసే వికటాట్టహాసంలో గడ్డిపోచలా ఎగిరిపోయే ఆడదాని చరిత్ర. బాధ్యతారహితుడయిన పురుషుడి కామాగ్నిలో నలిగి నుసియైపోయిన స్త్రీ కన్నీటి గాథ.

ఆ నాడు ఆత్మహత్య చేసుకోబోతున్న రాజీని వారించాను. మందలించాను. నా ఆసరాతో ధైర్యం పుంజుకుంది. 'ఈ బిడ్డకు తండ్రి ఎవరు, ఏమయినాడంటే ఏంచెప్పనమ్మ గారూ' అంటూ విలవిల్లాడిపోయింది.

'చచ్చిపోయాడని చెప్పు. కుష్ఠురోగమొచ్చి' అంటున్న నా వేపు తెల్లబోయి చూసింది. అంతకంటె నేనేం చెప్పలేదు. ఆనాటి నుండి తను ధైర్యం పోగొట్టుకోలేదు. దాన్ని కంటికి రెప్పలా చూసుకున్నాను. తొమ్మిది నెలలు నిండి రోజులు గడుస్తున్నా నెప్పులొస్తున్న సూచన లేమీ కనబడలేదు. మరో పదిరోజులకి నొప్పులొస్తున్నా కనలేక పోయింది. నాకు ధైర్యం చాలక మరో నిపుణురాలిని సహాయంగా పిలుచుకున్నాను. ఆవిడే సిజేరియన్ చేసింది. మూడు రోజులదాకా బాగానేవుంది రాజీ. ఆ తర్వాత... ఆ తర్వాత ...'' మరి చెప్పలేకపోయింది లత. చెంగుమాటుతో కళ్లు కప్పుకుని తల వంచుకుని నిశ్శబ్దంగా వెక్కివెక్కి ఏడుస్తున్న లతను చూస్తూండి పోయాడు దిమ్మెరపోయిన రాధాకృష్ణ. రాజీ ... ఎంత చలాకీగా వుండేది ? ''నాకూ చదూ చెప్పండి బాబూ, నేనూ చదూకుంటా'' అన్న మాటలు ''ఈ లాటరీ టిక్కెట్టు మీ దగ్గరుంచండి బాబూ'' అన్న మాటలు ఇప్పటికీ తన చెవుల్లో గింగురు మంటున్నాయి. ఆ లాటరీ టిక్కెట్టుకి బహుమతి వచ్చిందేమోనని తామిద్దరూ పేపరు చూసినరోజు. బహుమతి రాలేదు అనుకుని నవ్వుకున్న క్షణాలు బాగా గుర్తున్నాయి. రాజీ ... ''ఏటి నీ సోది ? ఈ బాబుతో కూడా మొదలెట్టా ?'' అంటూ తండ్రిని మందలిస్తున్న రాజీ మొహం ఎదురుగా కదిలింది. ''చేసేసుకోకూడదూ రాజీ మీ అయ్య చెప్పిన పిల్లగాడిని'' అని తనంటే ''పొండి బాబూ'' అంటూ సిగ్గుపడ్డ రాజీ తనముందు నిలబడింది. ఎంతపని జరిగిపోయింది. ఎంత పిచ్చిది ? ఎంత అమాయకురాలు ? అందుకే మోసపోయింది.

లత బాధను దిగమింగుకుంది.

''రండి. ఇంటికి వెడదాం. మీతో చాలా మాట్లాడాలి. కాస్త కాఫీ తాగి మిగిలిన విషయాలు.''

వరండాలోంచి ఇద్దరూ నడుస్తూ వస్తూవుంటే లతని వచ్చి పిలిచిందో నర్సు.

''మీరింటి కెళ్లండి. నాన్నగారుంటారు. విశ్రాంతి తీసుకోండి నేను వచ్చేస్తాను'' అంటూ వెళ్లిపోయింది లత.

లత ఇంటికి వెళ్లాడు రాధాకృష్ణ. మరో గంట గడిచినా లత రాలేదు. ఏవో కబుర్లు చెబుతూ కూర్చున్నాడు డాక్టర్ శివరాం. అంతా రాజీని గురించే. ఆయన చాలా బాధ పడుతున్నారు.

''రాజీని నట్టేట్లో ముంచేసిన పెద్ద మనిషి నాకు తెలుసోయ్''

వింతగా చూశాడు రాధాకృష్ణ ఆయన వైపు.

''అవునయ్యా. లతకీ తెలుసు. కానీ వాడి దుమ్ము దులుపుదామంటె రాజీ వద్దంది. 'పెద్దవాళ్ల ఇంటి మర్యాద కాపాడదాం బాబు గారూ, నా బుద్ధే గడ్డితింది కదా' అంటూ గోల. 'వాళ్లని సుఖంగా వుండనీండి నా బతుకు బుగ్గయినా' అనేది కృష్ణా. ఉత్త పిచ్చిది. నిజానికి బుజువేమిటి చూపుతాంలే రాజీ చెప్పినట్లు.

'ఏమని చెప్తాం బాబూ, వారి దగ్గరకెళ్లి వాళ్ళ మీరాజీ బుద్ధిచెడ్డది. ఎవరో తిరిగిందో ఏమోఅంటే మీకూ, నాకూ కూడాచిన్నతనం' అనేది కృష్ణా. ఎంత వివేకవంతురాలైనా అడుసులో కాలేసిందోయ్'' అన్నాడాయన


''అంతే లెండి''

''అసలు వాడెవరో చాలా రోజుల దాకా చెప్పలేదు: ఆ తర్వాత ఎంతో బతిమాలిన మీదట లతతో చెప్పిందట'' అంటూ అన్నీరాజీ గురించిన కబుర్లేచెప్పారు. రాజీ మరణం ఆయన్ని పూర్తిగా కదిలించింది. అదే అనుకున్నాడు రాధాకృష్ణ. మరోగంటకి లత వచ్చింది. ఆమె రాగానే శివరాంలేచాడు ''ఇంక పడుకుంటానోయ్ కాసేపు వెళ్లి'' రాధాకృష్ణ కూడా లేచి ''మీరు రాజీనిగురించి ఎక్కువగా ఆలోచించకండి. మనసు కలత పెట్టుకుంటే వచ్చేదేమీలేదు''అన్నాడు అనునయంగా.

''అప్పే లేదోయ్. ఇంట్లో తిరుగుతూ తిరుగుతూ వున్న పిల్లకదా...కూర్చో,నువ్వు'' అంటూ వెళ్లిపోయారాయన. ఆయనహృదయ భారం తీరేదా ?

''మీరు ఫోంచేశారా?''అంది లత

''లేదు''



మమతల వంతెన

''పదండయితే లోపలికి''

''సారీ లతా! ఆకలిగా లేదు''

అయితే కాస్త పాలూ, పళ్ళూ తీసుకోండి. నాన్నగారికి చెప్పారు గానీ. మీకు కూడా అదే వర్తిస్తుంది. మనసు కలత పెట్టుకుంటే లాభం లేదు'' అంది లత.

నిజమే! ఏమిటీ లాభం?

''మీరేదో మాట్లాడాలన్నారు''

''అవును కృష్ణా''

గడియారం పన్నెండుగంటలు కొట్టింది.

''ముందు భోంచేసి రండి మీరు.''

''లేదు. నేనూ ఫలహారమే'' లోపలి కెళ్లి ఏర్పాటుచేసి వచ్చింది.

క్రిందటిసారి వచ్చినప్పుడు రాజీ కాఫీ తీసుకువచ్చింది. ఈసారెవరో కొత్తపిల్ల కాఫీ తెచ్చింది.

ఫలహారం చేస్తూ విషయం చెప్పడం ప్రారంభించింది లత.

32

''పెంచుకోక, పెంచుకోక పనిమనిషి కొడుకుని పెంచుకోవాలా? ఏమిటి రాధాకృష్ణా మీరు? నాకేం బాగ లేదు మీ లతసలహా''అంది సుశీల. ఆవిడకు ఏడుపు ముంచుకొస్తోంది.

లత తననేదో అవమానం చేసినట్టు భావిస్తోంది. లేకపోతే ఏమిటి? తమ కులమేమిటి ఆ రాజీ కులం ఏమిటి? అసలు ఆ ఆలోచనే మనసులోకి రానివ్వ లేదు సుశీల. కళ్ళు తుడుచుకుంది.

ఆనంద్, రాధాకృష్ణ, మోహన్ అదిరి పడ్డారు ఆ మాటలికి. సావిత్రి, సుశీలనే బలపరిచింది. ఎంతయినా స్వజాతి అభిమానం. కులాల పట్టింపులు వుండకపోవు అనుకున్నాడు రాధాకృష్ణ. నిజమే! రాజీ పనిమనిషి అన్న ఊహ తనక్కాలక్కా పోవడం విచిత్రం. కులం మాట తనకిగాని, లతకిగానీ ఆఖరికి మోహన్‌కి గాని, ఆనంద్‌కి గాని తట్టకపోవడం ఆశ్చర్యం. తమ ఆలోచనాపరిధి వేరు. ఆడవాళ్ల ఆలోచనాపరిధి వేరు. లతంటే ఆ సంగతివేరు. లత ఇంట్లో పిల్లగా మసిలింది రాజీ! అందుకే కులం సంగతి లత ఆలోచించలేదు. అనుకున్నాడు రాధాకృష్ణ.

''కులం మాట ఎలాగున్నా, గుణం తక్కువ దానికి పుట్టినబిడ్డ, ఎలా తయారవుతాడో ఆలోచించండి'' అంది సుశీల.

''నిజమే'' అంది సావిత్రి.

''ఆ మాట నే నొప్పుకోను... మనిషి మంచిగాగానీ, చెడ్డగాగానీ తయారవడమన్నది అతను పెరిగే పరిసరాలమీద ఆధారపడి వుంటుంది. దొంగ కొడుకు దొంగగానే తయారవుతాడా పరిసరాలు మారిస్తేకూడా'' మోహన్ వేసిన ప్రశ్న అది.

''ఆ సంగతి వేరు'' అంది సావిత్రి.

''ఏంవేరు? కను ముక్కుతీరు, రంగు, తెలివి ఇవన్నీ తలి దండ్రుల నుంచి దిగుమతి అవుతాయి. గుణాలు మాత్రం పరిసరాల మీదే ఆధారం. దొంగ కొడుకుని తెచ్చి మంచి వాతావరణంలో పెంచితే దొంగగానే తయారవుతాడా?'' మోహన్ ఎదురుప్రశ్న వేశాడు.

సావిత్రి, సుశీల కూడా ఏంమాట్లాడలేదు. సావిత్రి వాళ్లతో వాదిద్దామనుకొంది కానీ ఎందుకో ఊరుకుంది. ఆ తరువాత ఆ విషయంమీద ఎంతో చెప్పాడు ఆనంద్ కూడా.

తను తెచ్చిన కబురు సుశీలకి నచ్చలేదు. ఈ వాగ్వివాదాలెందుకింక అనుకున్నాడు రాధాకృష్ణ ఆ మాటే పైకి అన్నాడు.

''అవును కృష్ణా! పెంచేది ఆవిడ తనకు నచ్చకపోయాక మనం మాత్రం ఏంచేస్తాం? అన్నాడు ఆనంద్ నిస్పృహగా. అతనికి మాత్రం రాజీ కొడుకుని పెంచుకోవాలనే వుంది. ఎల్లాగా తమకు పిల్లలు పుట్టే యోగం లేనప్పుడు, ఎవర్నో ఒకర్ని పెంచుకుందామనుకున్నప్పుడు రాజీ కొడుకునే పెంచుకుంటే ఏ బాధలూ వుండవని అతని అభిప్రాయం. బంధువుల పిల్లలంటే మళ్లీ డబ్బుకోసం ఎగవేస్తారు. అది అతనికి నచ్చదు

''ఒకసారి చూసొద్దాం సుశీలా. పోనీ బావుంటే పెంచుకుందాం''ఆఖరిమాటగా అన్నాడు ఆనంద్.

''అక్కరలేదు. నాకిష్టంలేదు. తెలీకుండా పెంచుకుంటే ఏమోగానీ తెలిసీ నేను భరించలేను'' ఆ చర్చ అంతటితో ఆఖరు.


* * *

ఈ సంగతి, అమలాపురం వెళ్లి అక్కడి నుండి ఉత్తరం ద్వారా తెలియబరిచాడు లతకి. రాధాకృష్ణ.

తిరుగుటపాలో లత నుంచి జవాబుకూడా వచ్చిందతనికి.

కృష్ణా'

మీ ఉత్తరం. రాజీకొడుకు గురించి ఇంక ఎవరికి బెంగ అక్కరలేదు. మేమే పెంచుకుం


అందమైన
ప్రతి ముఖం వెనుక
ఒక రమ్యమైన
రహస్యం
ఉన్నది.
అందంగా ఉండాలను
కోవటం మీ ఆశయం. మీ
చర్మాన్ని ఆ విధంగా ఉంచటం
క్రూక్స్ లాక్టో-కేలమైన్ పని.
క్రూక్స్ లాక్టో-కేలమైన్
పగలు, సాయంత్రము,
రాత్రి నిద్రపోయే ముందు
ఉపయోగించండి. మీ కాంతి
ఇనుమడించి, ఎల్లప్పుడూ
వికసించి ఉండేలా చేయగలదని
మీరు కనుగొంటారు.
Lacto Calamine
క్రూక్స్
లాక్టో-కేలమైన్

టాం. మా అమ్మ నాన్న వాడికూడా తల్లీ దండ్రీ. మా బాబాయ్, పిన్ని కూడా అభ్యంతరం చెప్పలేదు. వాడు మాఇంట్లో పిల్లాడే ఇంక. మా ఇంట్లో చిన్న పిల్లలెవరూ లేరు కదా. అందరికీ సరదాగానే వుంది వాడిరాక. నిజంగా ఇంత సంస్కారం కలిగిన ఇంట్లో పుట్టినందుకు గర్వపడుతున్నాము.

ఇంకో విషయం. హైదరాబాదు నుంచి కుసుమ, అన్నయ్య కూడా రాశారు. ఇక్కడ వీళ్లేకపోతే కుసుమ పెంచుకుంటాననంటోంది. సరే అన్నయ్య సంగతి తెలుసుకదా మీకు ? ఇటువంటి విషయంలో వాడు ముందుంటాడు. ఇంతమంది విశాల హృదయులు నాకు ఆత్మీయులు అనుకుంటె నా హృదయం పొంగిపోతోంది.

రాజీ అనేది 'కూతురు పుట్టినా, కొడుకు పుట్టినా డాక్టరుని చెయ్యాలమ్మాయిగారూ' అలాగే చేస్తాను. వాడికి చదువు రావాలేగానీ డాక్టరుకోర్సు చెప్పించలేనా ?

మీ పిన్ని పేరిందేవిగారు పెంచుకుంటానన్నారా ? ఎంత మంచి సంస్కారం ? నిజంగా ఎంత గొప్ప వాళ్లున్నారు మనచుట్టు ప్రక్కల ? అదే ఆలోచిస్తున్నాను.

శారదకి, సుశీలకి, సావిత్రికీ నామీద, ఈ రకమయిన సలహా నిచ్చినందుకు కోపంగా వుండి వుంటుంది.అవునా? శారదకు చెప్పండి. ఏదో తెలివి తక్కువ సూచన లిచ్చాను, మనసులో పెట్టుకోవద్దని. ఆనందకి, సుశీలకి కూడా నేనే రాస్తున్నాను. మరి ఉంటానిక. ఈ మధ్య వాడితో కాలక్షేపం. పేరేం పెట్టామో చెప్పనా ? రాజీవ్. రాజీకి గుర్తుగా వుంటుందని.

తరుచు ఉత్తరాలు రాస్తూండండి. పెద్దలకి నమస్కారాలు అందజేయండి. మీ పిల్లలిద్దరికీ ఆశీస్సులు.

నమస్కారాలతో

లత.

మమతల వంతెన

ఉత్తరం చదివిన రాధాకృష్ణ లతకి, వాళ్ల సంస్కారానికి మనసులోనే నమస్కరించాడు. 'మనుషుల్లో దేవతలంటే వాళ్లే'

33

మోహన్ మనసు కలతచెందింది. లత కోరికని తనెందుకు తీర్చలేకపోయాడు. ఆ 'రాజీ' కొడుకుని తను పెంచాలనేకోరిక చాలా బలంగా కలిగింది. పెంచగలిగితే ఎంత బావుండును? ఆ విధంగా తను చేసినపుడు లత కన్నుల్లో వెలిగే ఆ కాంతిని తను చూడగలిగితే ఎంత బావుండును! లతా! లతా! ఎందుకు తను ఇలా నీరవుతున్నాడు. లతను ఎందుకు చూపించావు భగవంతుడా నాకు ? ఏమిటీ కోత ? తను భరించలేడు...భరించలేడు.

లత జీవితానికో అర్థం చూపించాడు దేవుడు ఆ బిడ్డని ఆలంబనగా చేసుకుని బ్రతకమని. అసలు లతకీ బాధలేదు. ఈ రంపపు కోత లేదు. లేదా ? లత తనని నిజంగా ప్రేమించలేదా? ఎందుకు లేదు? ఎందుకులేదూ? ఆరోజు ఆ కళ్లల్లో భావం ఎవరికి తెలియనిది? లత తనలాగ బలహీనురాలు కాదు. గట్టిగా నిలవగలదు. బేల కాదు. తనో. ఉత్త నిర్భాగ్యుడు. లతపేరు తలుచుకుని,ఆ రూపాన్ని నిలుపుకుంటే చాలు ఊహల్లో, మనసు పారవశ్యం చెందుతుంది.

"నీ పేరు తలచినా చాలు
మదిలో పొంగు శతకోటి
యమునా తరంగాలు" అన్న

పలుకులు ఎంత గొప్పవి ? ఎంత గొ. రాశాడా కవి ? ఆ కవి హృదయానికి జోహార్లు అనుకున్నాడతను. తను ఆడది పుట్టవలసింది. ఇంత బేల హృదయం స్త్రీకి గాని మగవాడికి ఉండదు. ఉంటే రాణించదు. లత పేరు తలిస్తే చాలు. హృదయం ఏమిటో అయిపోయి, అయిపోయి, లత భావనలో ఐక్యమవుతుంది. ఏమిటీ వెర్రి. నిజమే వెర్రితనం.

"ఏమిటాలోచిస్తున్నారు ?"

ఆలోచనలకి సావిత్రి రాక అంతరాయం. సావిత్రి ఎదురుగా నిల్చునివుంది. ప్రశ్నిస్తోంది? ఏంచెప్తాడు ? పిచ్చి సావిత్రి. అమాయకురాలు. 'నన్నే నమ్ముకుని సర్వస్వం నేనే అనుకున్న ఈ సావిత్రికి నేను ద్రోహం చేస్తున్నానా ? ఎవరు చెప్తారు సమాధానం ? తన మనసు నిలవడం లేదే! అది తన ఆధీనంలో లేదే ? ఎలా ? ఎలా ? ఎలా ?

"అబ్బ. ఏమిటండీ ఆలోచన ?"

దగ్గరగా వచ్చి అతని భుజంమీద చెయ్యివేసి అడిగింది. ఎందుకో ఆస్పర్శ సుఖంగా లేదతనికి. ఎందుకు? ఎందుకు ?

"ఏమిటూ ఘరధ్యాన్నం? చెప్పమంటుంటే?" గట్టిగా గద్దించి అడిగింది సావిత్రి.

"ఆ...ఆ...అదే. అదే" ఉలికిపడి ఏదో అన్నాడు.

"మొన్నటినుంచి చూస్తున్నాను. ఇదివరకు ఏమిటయింది మీకు? ఆ లతాదేవిగారి ముద్దు చెల్లించలేదని తపన పడుతున్నారా"?

ఒళ్లు మండిపోయి అడిగింది సావిత్రి. నిజమే ఒళ్లుమండదూ మరి? ఎదురుగా తను నుంచుకుని ఎవరో దూరంగా ఎక్కడో వున్న అమ్మాయిని తలచుకుని పరవశిస్తుంటే...

"అయినా వాళ్లెవర్నో ముక్కు మొహం తెలిని కుర్రాణ్ని పెంచుకునే ఖర్మ మనకేం పట్టిందండి? నాకు తెలీక అడుగుతాను. చెప్పండి"సావిత్రి ప్రశ్న అతన్ని నిలేసింది.

అదీ నిజమే. మరో కొన్ని నెలల్లో తమకి బాబు పుడుతుంటే రాజీ కొడుకుని పెంచుకోడానికి సావిత్రి, సావిత్రే కాదు ఎవరైనా, ఎలా ఒప్పుకుంటారు? తన ఆలోచన ఎంత అసంబద్ధంగా వుందో అప్పటికి తెలిసిందతనికి.

(ఇంకా వుంది)



బట్టల నాణ్యతను గుర్తించేందుకు

నిశ్చయమైన మార్గం

తెలుసుకోవాలనుందా?

ఇక్కడో సులభ మార్గం ఉంది. అదేమిటంటే, బట్టలను కొనేటప్పుడు దానిపై 'టెరీన్'® ట్రేడ్‌మార్కు కొరకు చూడడమే. ఇక తర్వాత ఏ ఇబ్బందినీ ఎదుర్కొనే పనివుండదు. ఎందుకంటే, బట్టలు ఖచ్చితమైన ప్రమాణాలననుసరించి వుండేందుకు తీసుకోవలసిన శ్రద్ధలన్నీ మేము తీసుకుంటాం గనుక. అందుకే 'టెరీన్' ట్రేడ్‌మార్కు కోసం చూడండి. అందుకు అదనంగా మీకయే ఖర్చేమీ లేకపోగా బోలెడు ఇబ్బందులు దూరమవుతాయి.

TERENE

® 'టెరీన్'—కెమికల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు.


CHAITRA-CAFI-252 TEL

అందమైన సాయంకాలం ... బీచ్‌లో ...

" సరళా ! "

" ఆఁ "

ముకుందం సరళవేపు రెప్ప వాల్చకుండా చూశాడు. గులాబీ రంగుచీర, వొంటికి అతుక్కున్నట్లున్న అదేరంగు జాకెట్టు, ఒత్తయిన నల్లని నొక్కుల జుట్టు, రెండు భుజాల మీద నించీ వ్రేలాడుతున్న రెండు జడల్లో తెల్లని మల్లెపువ్వుల దండలు వొదులుగా పెట్టుకున్నది. దీపాల్లా మెరుస్తూ ఎక్కడి మనుషులని అక్కడే కట్టేసే కళ్లు, నిండు చెంపలు, ఎప్పుడూ తడిగా మెరిసే



పెదిమలు... అమోఘమైన అందం సరళది.

ముకుందం ఆమెని ఆత్రంగా దగ్గిరకి లాక్కుని,మొహమంతా ముద్దులతోనింపేశాడు.

"ఏయ్! వొదులు. ఏమిటిది. నాకు ఊపిరాడటంలేదు" సరళ ఉక్కిరి బిక్కిరి అయిపోయింది.

ముకుందం వొదిలేశాడు ఎవరో వస్తున్నట్లనిపించి. కొంచెం ప్రక్కకి జరిగాడు.

"సరళా ! ఎన్నాళ్లిలా"

సరళ చిలిపిగా నవ్వింది. "ఏమిట ఎన్నాళ్లిలా."

"ఇలా దూరంగా ఉండటం. ఉహుఁ. ఇదేం బాగులేదు. మనం వెంటనే పెళ్లి చేసుకుందాం" ఆవేశంగా అన్నాడు ముకుందం.

సరళ విరగబడి నవ్వింది.

"యూ. సిల్లీ బోయ్! నీకిప్పుడేన్నేళ్లు?"

"ఇరవయి"

"ఇంకా ఫైనలియర్ పూర్తికాలేదు కదూ?"

ముకుందం ఇబ్బందిగా కదిలాడు.

"అఫ్‌కోర్స్! ఇంకెన్నాళ్లు? మరో మూడు నెలల్లో పరీక్షలయిపోతాయి. గారంటీగా ప్యాసౌతాను. వెంటనే ఏదో ఒక ఉద్యోగం చూసుకుని నిన్ను పెళ్లి చేసుకుంటాను."

"మరి పై చదువులు చదవవూ!"

"ఊహుఁ! ఇంకా రెండేళ్లు నిన్ను విడిచి పెట్టి వుండడమే! ఇంపాసిబుల్."

సరళ చుట్టూ చూసింది. ఎవరూ లేరు. చటుక్కున ముకుందం జుత్తు పట్టుకుని తలవొంచి తన వయికి లాక్కుని గట్టిగా ముద్దు పెట్టుకుంది.

"పిచ్చి ముకుందం! నేనుమాత్రం నిన్ను విడిచి వుండగలనా! నువ్వు పెద్ద పెద్ద చదువులు చదవాలి. నీకు మంచి ఉద్యోగం రావాలి. మనకి మన భవిష్యత్తు ముఖ్యం" సరళ ముకుందం చెవిలో గుసగుసలాడింది.

ఆకాశంలో చంద్రుడు నిండుగా వెలుగుతున్నాడు. కెరటాలు హోరుమంటున్నాయి. వీళ్లగోల మాకేమీ పట్టదు అన్నట్లు.

2

"వాళ్లు ఒట్టి పిచ్చివాళ్లు కదూ !"

"ఏం"

"హాయిగా ఎంజాయ్ చెయ్యకుండా ఆ ఏడుపులూ, త్యాగాలూ ఏమిటి ?"

ముకుందం, సరళ సినిమా చూస్తున్నారు. హాల్లో జనం పలచగా వున్నారు. సరళ నిస్సంకోచంగా ముకుందం మెడచుట్టూ చేతులు వేసి, అతడివైపు ఒరిగి మాట్లాడుతోంది. ముకుందం జవాబు చెపుతున్నాడు.

హీరోయిన్ని హీరో పెళ్లి చేసుకోడాన్కి హీరో తండ్రి ఒప్పుకోవడంలేదు.

"పిచ్చి వెధవ పర్మిషన్ అడుగుతాడేమిటి? హాయిగా పెళ్లిచేసుకోక ?"

సరళ నవ్వింది.

హీరోకి యాక్సిడెంటయింది. అంతా ఏడుస్తున్నారు.

"సరళా!"

"ఆఁ"

"ఒకవేళ మనకి పెళ్లికాకపోతే."

సరళ తీవ్రంగా చూసింది.

"ఎందుకుకాదు?"

"నాకూ ఇలాగే యాక్సిడెంటయి చచ్చిపోయాననుకో. అప్పుడు..." ముకుందం మెల్లిగా అంటున్నాడు.

సరళ అతడి నోటిమీద కొట్టింది.

"ఇంకెప్పుడూ అలా మాట్లాడక."

ముకుందం పెదాలు కొరుక్కుంటూ మాట్లాడకుండా కూచున్నాడు.

కాస్సేపయాక అపాలజీగా సరళ,

"నువ్వు అన్నట్లు అలాగే జరిగితే నేను మాత్రం బతికుంటానా డియర్! చావైనా, జీవితమైనా ఇద్దరం కలిసే అనుభవించాలి" అన్నది భారంగా.

ఆమె కంఠంలో నిజాయితీకి ముకుందం చలించిపోయాడు.

సరళ గొంతు తగ్గించి మాట్లాడుతోంది.

"నీకు తొందరగా ఉద్యోగం అయితే ... ఇక్కడెక్కడా వొద్దు...దూరంగా ... ఏ ఢిల్లీ లోనో ... కల్‌కటాలోనో...నాకు నువ్వూ... నీకు నేనూ...హాయిగా...ఇద్దరం ... ఎక్కువ మంది పిల్లలు కూడా వొద్దు మనకి ఇద్దరు చాలు ..."

ముకుందం వింటున్నాడు.

హాల్లో అంతా నిలబడ్డారు.

"అయిపోయింది సినిమా. అసలు చూడనేలేదు." సరళ లేస్తూ అంది.

"మనం సినిమా చూడ్డానికి కాదుగా వచ్చింది" ముకుందం నవ్వుతూ అన్నాడు.

3

చాలా రోజుల తరువాత.

వాల్తేరు రైల్వేస్టేషన్ ...

ఒకటో నెంబరు ప్లాట్‌ఫారం రద్దీగా వుంది. హవురామెయిల్ వచ్చేటయిమయింది. అంతా హడావిడిగా తిరుగుతున్నారు.

ముకుందం సిగరెట్ పీలుస్తూ చుట్టూ చూశాడు. అతడి చూపులు చుట్టూ తిరుగుతూ, చటుక్కున ఒకచోట అతుక్కుపోయినట్లుగా నిలబడిపోయాయి.

బంగారం రంగు వొళ్లు ... ఎత్తుగా


హార్లిక్స్
మరీ ప్రత్యేక తరహా వ్యక్తులకి
ప్రత్యేక పోషకాహారం.
'ఇద్దరు ప్రత్యేక వ్యక్తులకి' అంటాడు శంకర్.
సుచిత్రకి త్వరలో పాపాయి పుడుతుంది. అందుచేత శంకర్, రోజూ ఆమెకు ప్రత్యేక పోషకాహారం 'హార్లిక్స్'ని ఇవ్వటంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు.
హార్లిక్స్‌లో సూలింతలకు కావలసిన బలవర్ధక పదార్థాలు— శరీరాన్ని పెంచే మాంసకృత్తులు— తేలిగ్గా జీర్ణమయ్యే పద్ధతిలో వున్నాయి
దీనిలో ఆరోగ్యముంది.
హార్లిక్స్
మంచి పుష్టికరమైనది
హార్లిక్స్ రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
Horlicks
THE IDEAL FOOD DRINK FOR ALL AGES
"హార్లిక్స్ బలవర్ధకాహారానికి ప్రత్యేక వనరు. బాలింతలూ, సూలింతలకూ తేలిగ్గా శరీరంలో కలిసిపోయే విధంగా, మాంసకృత్తులతోనూ, కార్బొహైడ్రేట్లతోనూ హార్లిక్స్ తయారు చేశారు. గర్భిణీలకూ, ఆ తర్వాత కూడా, రోజూ రెండు సార్లు హార్లిక్స్ పుచ్చుకోమని సలహా యిస్తాను."
HMM 3380 TEL 1

జుత్తుముడి ... చేతిలో బాగ్ ... ప్రక్కనే ఇద్దరు పిల్లలు ...

ముకుందం ఆమెని గుర్తుపట్టి పలక రించాడు.

"సరళా!"

సరళ ఆశ్చర్యంగా పక్కకి తిరిగి చూసింది.

'ముకుందం! నువ్వా? ఎన్నాళ్లకి..." గాగుల్స్ తీస్తూ అంది.

ముకుందం ఆమెని పరీక్షగా చూశాడు. ఈ మధ్యకాలంలో సరళ బాగానే మారింది. మనిషిలో ఏదో నిండుతనం ... కళ్లల్లో సంతృప్తి...

"ఏమిటలా చూస్తున్నావు? బాగా మారి పోయానుకదూ!"

ముకుందం తలూపాడు.

"నువ్వు బాగా నల్లబడిపోయావు."

"వీళ్లు నీ పిల్లలా?" మాట మారుస్తూ అన్నాడు ముకుందం.

"అవును. చెప్పడం మర్చిపోయాను. వీడు పెద్దవాడు. రమేష్. సెకండ్‌ఫాం చదువు తున్నాడు. వీడు సతీష్. అయిదోక్లాసు" సరళ పిల్లల్ని పరిచయం చేసింది.

"మీవారికేం పని" ఆసక్తిగా అడిగాడు ముకుందం. సరళ చెప్పింది. చెప్తున్నప్పుడు ఆమె కళ్లల్లో తళుక్కుమన్న గర్వం ముకుందం గమనించాడు.

"ఇప్పుడు అక్కడికే వెళ్తున్నాను.

ప్రేమా — పెళ్లీ

మా పిన్ని కూతురు పెళ్లయితే ఇక్కడికి వచ్చాను. బైదిబై ... నువ్వేంచేస్తున్నావు? పెళ్లయిందా? పిల్లలెంత మంది? చెప్పు చెప్పు. ఇంతసేపూ అడగనేలేదు" నొచ్చు కుంటూ అంది సరళ.

ముకుందం చిన్నగా నవ్వాడు.

"ఇక్కడే ... కోరమాండల్ కంపెనీలో ఉద్యోగం. పెళ్లయింది. ఇద్దరు పిల్లలు ఆడా, ఒక మగా ..."

"ఏ ఊరు కెళుతున్నావు"

"వెళ్లటంలేదు. మా ఆవిడా, పిల్లలూ వస్తున్నారు. రిసీవ్ చేసుకోడానికి వచ్చాను" అంటూ ఆగి, ఆమె కళ్లల్లోకి చూశాడు.

సరళ రెప్ప వాల్చకుండా అతడినే చూస్తోంది.

ముకుందం తదేకంగా సరళనే చూస్తున్నాడు.

ఒకరి కళ్లల్లో భావాలు మరొకరు కదప డానికి ప్రయత్నిస్తున్నారు.

ఏవో ... ఏవేవో ... జ్ఞాపకాలు ...

"సరళా ... మైడార్లింగ్ ... నువ్వే నా ప్రాణం ... నువ్వే నా సర్వస్వం ... మైహనీ...చావైనా...జీవితమైనా నీతోనే... నో ... నేను మరి ఉండలేను ..."

ముకుందం తల విదిలిస్తూ, పట్టుబడ్డ దొంగలా చూశాడు.

"ముకుందం... మైడార్లింగ్... నువ్వే నా ప్రాణం... నా సర్వస్వం... మైహనీ... చావైనా, జీవితమైనా నీతోనే... నో...నేను మరి ఉండలేను..."

సరళ తల తిప్పుకొని చటుక్కున గాగుల్స్ పెట్టేసుకుంది.

అప్రయత్నంగా ఇద్దరిలోనూ తెరలు తెరలుగా నవ్వొచ్చి, చిరునవ్వుగా మారింది.

"ఎందుకు నవ్వుతున్నావు"

"నువ్వెందుకు నవ్వుతున్నావు"

"నువ్వు చెప్పు ముందు."

"ఏంలేదు. ఊరికే. అతనుచూడు ఎలా పడ్డాడో కాలుజారి."

"ఔను. అదే చూస్తున్నాను."

ఇద్దరూ నోటికొచ్చినట్లు మాట్లాడు తున్నారు. ఇద్దరికీ తెలుసు అవి నోటివిచర మాటలని. ఇద్దరికీ తెలుసు ఎందుకు నవ్వొ చ్చిందో?

దడ దడ లాడుతూ మెయిల్ ప్లాట్‌ఫాం మీదికి వచ్చింది.

"వెళ్లొస్తాను" అంది సరళ.

"ఆఁ! మళ్లీ కలుస్తావా?"

సరళ నవ్వింది.

"ఏమో! ఎప్పుడో! ఎక్కడో! ఇలాగే..."

వారఫలం —మహేష్

17-5-1974 శుక్రవారం మొదలు 23-5-1974 గురువారం వరకు

మేషం :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం :— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉం టాయి. స్త్రీలకు—నూతన విషయాలను తెలుసు కొంటారు. అధిక వ్యయం జరుగుతుంది.

మిధునం :— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపా రంలో మీఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలుకూడా జారిపోవచ్చును. స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం :— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వ్యాపారంలో ముఖ్య మైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ముమ్ముందు మీకు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించ గలరు. స్త్రీలకు—సంతోషకరమయిన వార్తలను వింటారు. బంధుమిత్రులను కలుసుకుంటారు.

సింహం :— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను విం[illegible] అధి కారుల వలన జరగవలసిన వ్యవహారా[illegible] బాగుం టాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండ[illegible]ధు వులకు సహాయం చేస్తారు.

కన్య :— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. ప్రయాణాలు బాగుంటాయి. వారం మధ్యలో [illegible] ఉంటుంది. సాహ సముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుం టాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుం టాయి. అనవసరమయిన వ్యయం చేస్తారు.

తుల :— వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగు తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ప్రయాణ మీది ప్రయోజనం మరొకరిది కావ చ్చును. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం :— వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమయిన సందేహాలు కలుగుతాయి. పోటీ వారితో మాటపట్టింపులు తగవు. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు :— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో యితరుల నిమిత్తము శ్రమకు గురి కాగలరు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రు లను కలుసుకుంటారు.

మకరం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదాపడతాయి. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్త్రీలకు—సంతోషకరమయిన వార్తలను వింటారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

కుంభం :— రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో సాటి వారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ మంచి తనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మీనం :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.



విషయాలూ ఇక్కడ మాట్లాడుకుందాం''— అని ఫోన్ పెట్టేశాడు.

నేను దొరికిన మొట్టమొదటి ట్రైన్ పట్టుకొని మూడవనాటి ఉదయానికి ఆఫీసుకి హాజరవ గలిగాను.

నన్ను చూస్తూనే పెద్దగా నవ్వుతూ ''కమిన్ మిస్టర్ రావ్ ! కంగ్రాచ్యులేషన్స్ ఫర్ ది గ్రాండ్ పెర్ఫార్మెన్స్''!— అంటూ ఆహ్వానించాడు మలహోత్రా.

కుర్చీలో కూర్చుంటూనే క్షమార్పణలు చెప్పడం ప్రారంభించాను నేను.

''డోన్ట్ వర్రీ ! ఇది చదవండి ముందు'' — అంటూ నాకు అడ్డుపడి రెండు కాగితాలు అందించాడు మలహోత్ర.

అందులో ఒకటి నా రాజీనామాను ఆమోదిస్తూ నన్ను రిలీవ్ చేస్తున్నట్టుగా మా కంపెనీ వాళ్లిచ్చినదీ, రెండవది నన్ను మెయిన్ టెనెన్సు ఇంజనీర్‌గా నియమిస్తున్నట్టు ఒక బొంబాయి ఫాక్టరీవాళ్ళు ఇచ్చినదీను.

''ఏమిటలా చూస్తున్నారు ? మొన్నటి తారీఖుతో ఈ కంపెనీకి ఒక రాజీనామా, కిందటి నెలతారీఖుతో ఆబొంబాయి కంపెనీకి ఒక అప్లికేషనూ వ్రాసి ఇవ్వండి'' అంటూ హెచ్చరించాడు తెల్లబోయి చూస్తున్న నన్ను మలహోత్రా.

''ఏమిటి సార్ ఇదంతా ? నాకు అంతా అయోమయంగా ఉంది''—అన్నాను తిరిగి ఈ లోకంలో పడుతూ.

నవ్వుతూ మొదలుపెట్టాడుమలహోత్రా.

''హిల్‌మెన్ ఫాక్స్ ఏజన్సీ రద్దుచేయించి మీరు నాకు చాలా ఉపకారం చేశారు. అసలు ఆ ఏజన్సీ మీద నా కెపుడూ సదభిప్రాయం లేదు. నేను ఈ కంపెనీలో చేరుతూనే దానిని వదిలి పెడదామని సూచించాను గాని మన ప్రొప్రయిటర్సు దానికి ఒప్పుకోక పోవడంవల్ల అప్పటికి ఊరుకొని, వాళ్లకు కష్టం కలగకుండా ఈ ఏజన్సీ వదలగొట్టుకోవడానికి మార్గమేమిటాఅని ఆలోచన ప్రారంభించాను. అంతలో లభించింది నాకీ అవకాశం. శంకరన్ విషయం, మీ విషయం బాగా తెలిసిన నేను మీ ఇద్దరినీ ఆ కాన్ఫరెన్సు టేబిలు దగ్గర చేరిస్తే ఏమి జరుగుతుందో ముందుగానే ఊహించాను. అందుకే ప్రత్యేకం మిమ్మలని ప్రోత్సహించి పంపించా నక్కడికి. సరిగ్గా నేను ఊహించిన విధంగానే జరిగింది అంతా. వాళ్లంతట వాళ్లే ఏజన్సీ రద్దుచేయడం వల్ల

జీనియస్

(18వ పేజీ తరువాయి)

ఆవిషయంలో మన ప్రొప్రయిటర్సు ఏమీ చేయలేరిప్పుడు. వెళ్లి బ్రతిమాలడం చిన్నతనంగా భావించి ఊరుకుంటారు. దానికి కారకుడయిన మీరు రాజీనామాచేసి బయటకు తప్పుకోవడంతో వాళ్లకు ఎవరి మీదా ఏ విధమైనచర్యా తీసుకునే అవకాశం కూడా లభించదు. ఇంక మీ విషయమంటారా ?— మీరు ఇక్కడ జాయినయిన దగ్గర్నుంచీకూడా పాట పాడుతూనే ఉంటిరికదా ఈ లైను నచ్చడం లేదనీ, తిరిగి ఇండస్ట్రీకి వెళ్లిపోతా ననీను. అందువల్లే మిమ్మల్ని ఈ విధంగా ఉపయోగించుకున్నాను. అయితే నాకు మీరు చేసిన ఉపకారానికి ప్రతిఫలంగా మీకునచ్చే ఉద్యోగాన్ని మీకు సంపాదించి పెట్టాను. మీరు మొన్న కలకత్తానుండి ట్రంక్‌కాల్ చేసిన వెంటనే నేను బొంబాయిలోని నా ముఖ్య స్నేహితులకు కొందరికి ఫోన్ కాల్స్ చేశాను. అదృష్టవశాత్తూ మీకు సరిపోయే ఉద్యోగం ఒకటి ఖాళీ ఉండడం, నా రికమెండేషన్‌పై మీకా ఉద్యోగాన్ని ఖాయంచేస్తూ వాళ్ళ ఆర్డర్స్ ఎయిర్ మెయిల్‌లో పంపడంజరిగింది.—బైది బై వాళ్లకు మనిషి అర్జంటుగా కావాలట. మీరు రేపే బయల్దేరి వెళ్లి జాయినవండి. విష్‌యూ ఆల్ ది బెస్ట్!''— అంటూ చెయ్యి అందించాడు.

''థాంక్యూ ! థాంక్యూ వెరీమచ్ సార్ !



పద్మశ్రీ బిరుదు పొందిన శ్రీ కల్లూరి గోపాలరావుగారు. బాంక్ అధికారులలో ఈ బిరుదు పొందినది వీరొక్కరే.

యూ ఆర్ ఎ రియల్ జీనియస్ !''—అంటూ చెయికలిపాను హుషారుగా.

6

బయటకువచ్చి ఆఫీసులో అందరి దగ్గరా సెలవు తీసుకోవడం ప్రారంభించాను. అందరూ నా ఉద్యోగం ఊడినందుకు సానుభూతిచూపించడం మొదలు పెట్టారు గాని, నేను నా కొత్త ఉద్యోగం సంగతి చెప్పగానే అభినందించారు.

ఆఖరున డెల్లాదగ్గరకు వెళ్లానుచెప్పడానికి. చాలా బిజీగా ఉంది డెల్లా. నన్ను చూడగానే లేచి,—''సార్ ! రేపు మధ్యాహ్నం 'లంచ్'కి మీరు మా ఇంటికి రావాలి'' అంది ఎంతో ఆప్యాయంగా.

నాకు ఆశ్చర్యం వేసింది.

ఆమెకూ నాకూ ఎప్పుడూ చుక్కెదురే ఆఫీసులో.అటువంటిది ఆమెకింత హఠాత్తుగా నామీద ఆప్యాయతకలగడం ఎందుకో అర్థమవ లేదు. నేను ఈ ఆఫీసు వదిలిపెడుతున్నందుకు శని విరగడవుతున్నదని సంతోషిస్తున్నదేమోలే అని సరిపెట్టుకొని తప్పనిసరయి ఒప్పుకున్నాను.

నా కోసం ప్రత్యేకం ఆపూట సెలవుపెట్టి బ్రహ్మాండమయిన విందు ఏర్పాటు చేసింది డెల్లా. ఆ ఏర్పాట్లు నా ఆశ్చర్యాన్ని మరింత పెంచాయి.

''సార్ ! ఈ విందుచూసి ఆశ్చర్యపడుతున్నారు కదూ మీరు ?''—అంటూ ప్రారంభించింది డెల్లా. —''మీరు అమాయకులు. ఒకరి స్వప్రయోజనానికి బలయి ఉద్యోగం పోగొట్టుకున్నారు. అందుకే మీరంటే నాకు జాలివేస్తుంది. అదే ఆప్యాయతగా పరిణమించి ఈ విందు ఏర్పాటు చేయించింది''అంది.

''అదేమిటి డెల్లా ! నేను ఇదే జీతంపై ఇంతకన్నా మంచి ఉద్యోగానికి వెళ్తున్నాను. తెలిదానీకు ?''— అన్నాను ఆశ్చర్యంగా.

''తెలుసు. ఇంకెవరికీ తెలియని ఇంకొక విషయం కూడా తెలుసు. చెప్పమంటారా?''

''ఏమిటి డెల్లా అది ?''

''కిందటి నెలలో డైరక్టర్సు మీటింగు జరిగిందని తెలుసుకదూమీకు ? ఆ మీటింగులో మీరు మన ప్రోడక్ట్సుపై తయారు చేసిన రిపోర్టులను చదివి వినిపించాడు మలహోత్రా. చైర్‌మన్ వాటిని మెచ్చుకుంటూ ఎవరు తయారుచేశారని అడగడం,

గబుక్కున నోరుజారి మలహోత్రా మీ పేరు చెప్పేయడం జరిగింది. అప్పటికప్పుడే మీ ఫైలు తెప్పించి నాలుగు ఎడ్వాన్స్ ఇంక్రిమెంట్లు ఇవ్వమని ఆర్డరు వేశారు చైర్మన్. **అది నచ్చలేదు** మలహోత్రాకి. తనతో ఆలోచనయినా చెయ్యకుండా అప్పటికప్పుడు చైర్మన్ మీ జీతం పెంచేసారంటే ఆయన మీ పనినిచూసి ఎంతో ముగ్ధులయ్యారన్న మాట. ఆయనకు మీపైన అటువంటి సదభిప్రాయం కలగడం సహించలేకపోయాడు మలహోత్రా. అది ఎప్పటికయినా తనకు దెబ్బే అనుకున్నాడు. వెంటనే పథకం వేశాడు మిమ్మల్ని వదుల్చుకోవడానికి. అమాయకంగా ఆ ఉచ్చులో చిక్కుపడిపోయారు మీరు.''— అంటూ ముగించింది డెల్లా.

ఆశ్చర్యపోయాను నేను. ఇంత తతంగం జరిగిందా తెరవెనుక ?— విపరీతమైన కోపం వచ్చింది మలహోత్రాపై. వెంటనే వెళ్లి

దెబ్బలాట పెట్టుకోవాలనిపించింది అతనితో.

అయితే ఆలోచించిచూస్తే అతని ప్రవర్తనలో నాకు తప్పేమీ కనిపించలేదు. అతను ఎంత స్వప్రయోజన పరుడయినా నా ఉద్యోగం ఊడగొట్టి ఊరుకోక వేరే ఉద్యోగాన్ని చూసిపెట్టడం అతని మంచి తనాన్నే చాటుతుందికదా?

ఆమాటే అన్నాను డెల్లాతో.

"ఏమయితే అవనీ డెల్లా. నాకీ ఉద్యోగం మీద ఎప్పుడూ మోజులేదు. అతని స్వప్రయోజనం కోసమయినా నాకు నచ్చిన ఉద్యోగాన్ని ఇప్పించిన మహాత్మాకి నేనెప్పుడూ కృతజ్ఞుడనే. ఇంత చక్కగా తన సమస్యనూ, నా సమస్యనూ ఒకే దెబ్బతో పరిష్కరించిన అతని మేధాశక్తి అద్వితీయం. లెటస్ సేత్రీ ఛీర్స్ టు ది జీనియస్!" అన్నా లోపల కొంచెం దుఃఖంగానే వున్నది.

తెల్లబోయిన డెల్లా కూడా అంతలోనే తేరుకొని శృతికలిపింది నవ్వుతూ!!

అవీ ఇవీ అన్నీ

కోళ్ల పెంపకము

రచన : డాక్టర్ దూది సుబ్బారాయుడు. 52 పేజీలు వెల రెండు రూపాయలు. ప్రతులకు : డాక్టరు డి. సుబ్బారాయుడు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ పౌల్ట్రీ సైన్స్, కాలేజీ ఆఫ్ వెటర్నరీ సైన్స్, తిరుపతి.

కోళ్ల పెంపకం అన్నది వినడానికి చాలా తేలిగ్గా ఉన్నా ఈ పరిశ్రమలో ఎన్నో కష్టనష్టాలుఉన్నాయి. వాటిని అధిగమించి లాభాల్ని సంపాదించడానికి ఎంతో ఓర్పు, నేర్పు ఉండాలి. కోళ్లలోని రకాలు, వాటిని ఒక్కొక్క దశలో ఎలా కాపాడాల్సినదీ వివరంగా రచయిత ఈ పుస్తకంలో విశదీకరించారు. శాస్త్రీయమైన పద్ధతిలో కోళ్ల పెంపకం పరిశ్రమ లాభదాయకంగానే ఉంటుంది. రచయిత పుస్తకం చివర పేజీలలో యిచ్చిన ఏడు ప్రశ్నలకీ అవునని సమాధానం చెప్పగలిగినవారు ఈ పరిశ్రమని స్థాపించి విజయాన్ని సాధించగలరని చెప్పుచున్నారు.

మడత కుర్చీ

అప్పయ్య న్యాయపతి రాఘవరావు రచించిన మడత కుర్చీ పిల్లల హాస్య నాటిక వెల రూపాయి. పుటలు 24.

మూడు పెళ్లిళ్లు

బాలన్నయ్య, బాలక్కయ్యలుగా విఖ్యాతిగాంచిన శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి కామేశ్వరిగార్ల బాలల గేయ నాటికల సంపుటం మూడు పెళ్లిళ్లు మా కార్యాలయం చేరింది. పుటలు 55. వెల 120 పైసలు.

పిల్లల దొంగ

అప్పయ్య రచనే 'పిల్లల దొంగ' 85 పేజీల బాలల నవల. లోపల కూడా బొమ్మలు గల యీ నవల వెల 180 పైసలు. ఈ మూడు పుస్తకాలకు చిల్డ్రన్ బుక్ సెంటర్, హైదరాబాద్ 27.

డాక్టర్ సలహాలు

—డా. కె. వెంకటేశ్వరరావు

కె. బి. మంచిర్యాల.

నాకు 1 సం. క్రితం జ్వరం వచ్చి పొత్తి కడుపు తొడల మధ్య నరం ఉబ్బింది. నెప్పిలేదు. అది పోవటానికి ఏం చేయాలి ?

* మీరు చెప్పిన లక్షణాలను పరిశీలిస్తే అది ఫైలేరియల్ లింప్ అడినైటిస్ అనిపిస్తున్నది. అంటే ఫైలేరియాల యొక్క అంశములైన మైక్రోఫైలేరియాలు ఈ లింప్ గ్రంథులలో అడ్డుపడటం వలన ఇలా జరుగుతుంది.

దీనికి యూనికార్బసాన్ పోర్ట్ మాత్రలు రోజుకి రెండు వంతున వరుసగా 4 రోజులు వాడి ఒకవారం తర్వాత తిరిగి 4 రోజుల పాటు వాడితే మంచిది. అయితే ఇవి ఆ గ్రంధి పై జ పెరగకుండా కాపాడగలవుగాని పూర్తిగా మాన్పటం కష్టం.

బి. యస్. ఆర్. ధవళేశ్వరం.

నాకు తలలో విపరీతంగా చుండ్రు ఉన్నది. దీనిని పోగొట్టటానికి చాలా మందులు వాడాను. కాని ఫలితంలేదు.

* తలలో చుండ్రు రావడానికి డాన్డ్రఫ్ అంటారు. ఇది మైక్రోస్పైటాన్ అనే సూక్ష్మ క్రిముల వల్ల వస్తుంది. ఇది ఒక అంటు వ్యాధి. సాధారణంగా బార్బర్లు, దుబ్బోలలు, ఈ రోగ వ్యాప్తికి ముఖ్య కారణాలు.

ఈ రోగం ఉన్నప్పుడు గ్రైసోఫిన్ ఎఫ్. పి. మాత్రలు రోజుకి 6 వంతున 10 రోజులు వరుసగా తీసుకోవాలి.

సల్ఫర్ 5 శాతం, సాలిసిలిక్ ఆసిడ్ 10 శాతం, బెంజాయిల్ ఆసిడ్ 5 శాతం, హెక్సైల్ రిసార్సినాల్ 5 శాతం, ఇవి అన్ని కలిపి ఫార్మశీలలో ఆయింట్‌మెంట్ తయారు చేయించి 10 రోజులపాటు తలకి రాస్తే తగ్గిపోతుంది.

జి. బి. ఆర్. హైదరాబాద్.

బ్రోంకైటిస్ అనగా ఏమిటి ? ఎందువల్ల వస్తుంది ? నివారణ ఏమిటి ?

* ముక్కునుంచి ఊపిరితిత్తులకు గాలిని తీసుకువెళ్లే మార్గములను (గొట్టముల అడుగు భాగాలను) "బ్రాంకై" అంటారు. ఈ బ్రాంకైలు వాయటాన్ని బ్రాంకైటిస్ అంటారు. దీనిలో అక్యూట్, మరియు క్రానిక్ అనేవి రెండు రకాలు.

సూక్ష్మక్రిములవల్ల, పొగ, దుమ్ము మొదలగు వాటి వల్ల ఇలా రావటం జరుగుతుంది యాంటిబయాటిక్ మందులు, పొగ త్రాగటం మానటం రోగ నివారణకు ముఖ్యం. ఇంకా వివరాలు కావాలంటే వారం వారం దినపత్రికలో డాక్టరు కబుర్లు శీర్షికచదవండి.

లక్ష్యసిద్ధి

ధర్మపథం



జీవితానికి లక్ష్యం భగవంతునిలో ఐక్యం పొందుటయే— అంటే జీవాత్మ పరమాత్మలో ఐక్యం పొందేటట్లు చెయ్యడమే.

ఆ లక్ష్యం నుంచి మనస్సు చలించకుండా ఉండే రీతిని అలవరచు కోవాలి. నేర్పరి అయిన విలుకాడు వింటిలో శరాన్ని ఎక్కుపెట్టి లక్ష్యంపైపె నిఘా వుంచి బాణ ప్రయోగం చేస్తే లక్ష్యాన్ని భేదించగలడు. అచంచలమైన దృష్టి లేకపోతే లక్ష్యాన్ని కొట్టలేడు.

ద్రోణాచార్యులవారు చెట్టుపైని భాస పక్షిని లక్ష్యంగా చూపి, కొట్టవలెనని శిష్యులను ఆజ్ఞాపించగా అందరూ సిద్ధపడ్డారు. కాని, ఆయన వేసిన ప్రశ్నల మూలంగా వారి దృష్టి చలించి ఉన్నదని తెలిసింది. చివరకు అర్జునుడి దృష్టియే నిశ్చలమైనదని గ్రహించాడు. ఆ విధంగానే తత్త్వవేత్తకు నిశ్చలమైన దృష్టి ఉండాలి.

బ్రహ్మజ్ఞానమే లక్ష్యంగా గలవారికి ప్రణవమే ధనుస్సు వంటిది. ఆత్మ బాణం వంటిది. పరబ్రహ్మ లక్ష్యమని వేరే చెప్పనక్కరేలేదు. తాను అప్రమత్తుడుగా ఉండాలి.

బాణం లక్ష్యం విషయంలో ఏ విధంగా ఉండాలో ఆ విధంగానే తన్మయుడై ఉండాలి. అట్టి స్థితిలో తన సంకల్పం తప్పకుండా నెరవేరుతుంది.

ఈ శ్లోకాన్ని గమనించండి—

"ప్రణవో ధనుః శరో హ్యాత్మా
బ్రహ్మ తల్లక్ష్య ముచ్యతే,
అప్రమత్తేన వేద్ధవ్యం
శరవత్తన్మయో భవేత్."

ప్రణవ మంత్రమే ధనుస్సు. ఆత్మయే బాణం. బ్రహ్మయే ఆ బాణానికి లక్ష్యం. అప్రమత్తుడుగాఉన్న ఆత్మ జ్ఞాని అనే విలుకాడు ఆ బాణం మాదిరిగా లక్ష్యాన్నే ధ్యేయంగా గ్రహించాలి. అప్పుడు తప్పక బ్రహ్మ సాక్షాత్కారం కలుగుతుంది – అని దీని అభిప్రాయం.

బులుసు వేంకటరమణయ్య


హైదరాబాద్ నోట్ బుక్

(7వ పేజీ తరువాయి)

కృష్ణారావు, డాక్టరు గోపాలరెడ్డి అధ్యక్షతన ఆవిష్కరిస్తూ, అకాడమీ కృషిని ప్రశంసించగా, అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు అకాడమీ 15 సంవత్సరాలుగా చేసిన సేవను వివరించారు.

21న అభినవ తిక్కన శ్రీ కీర్తిశేషులు దుర్భాక సుబ్రహ్మణ్యశర్మ జయంతి అధ్యక్షత వహించిన డాక్టర్ గోపాలరెడ్డి అన్నట్టు తెలుగు సాహిత్యకారులు, వారి సాహిత్య సంపత్తి తెలుగువారందరి మూలధనం అన్న సదభినివేశంతో వైభవోపేతంగా జరిగింది.

మిత్రులు, సహృదయుడు, పద్మశ్రీ బోయి భీమన్న తన "గుడిసెలు కాలిపోతున్నై" ఖండకావ్యమును 21న శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షతన జరిగిన సభలో కేంద్ర మంత్రి, జంటనగరాలలోని గుడిసెల వారి కోసం ఎంతో సేవ చేసిన శ్రీ జి. వెంకటస్వామికి అంకితమివ్వడం, డాక్టరు గోపాలరెడ్డి ఈ కావ్యసంపుటిని ఆవిష్కరించడం మంత్రి శ్రీ రాజమల్లు, డాక్టర్ వెంకటావధాని, శ్రీయుతులు జె. బాపురెడ్డి, వర్మ



గణపతిశాస్త్రి, ఎం. ఎస్. భూపి, డాక్టర్ కొలకలూరి ఇనాక్ మొదలయినవారు కవిని గురించి కావ్యాన్ని గురించి ప్రశంసించడం ఇదంతా శ్రీమతి హైమవతి భీమన్న వందనసమర్పణ చేసే వరకు, సమాప్తమయిందని తన్మయులైన శ్రోతలు గ్రహించలేకపోయింది.


హైదరాబాద్ నోట్ బుక్

ఉప శ్రుతి :


“ఏమండీ, ఏదో సభ పెడతామన్నారే ? ఎంత వరకు వచ్చింది !” అని అడిగాను. “వెనకటికి ఎవరో, యజ్ఞానికి ఏమయింది అంటే కత్తులు, కటార్లు అయిందన్నాడట”. అన్నాడు ఆయన “కత్తులెందుకండీ ?” అన్నాను “పశువున్ని చంపవద్దు మరి ?” అన్నాడు.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

సంతోషమే సగము బలము


ఫ్యానేయవయ్యా...
ఫ్యానేస్తాను గాని ప్లేట్లోని ఆ అట్టు మాత్రం గట్టిగా చేత్తో పట్టుకోండి ఎందుకైనా మంచిది...
- తులసీరాం




.మాకావల్సింది మీ శ్రీవారు చేసే చిలిపి చేష్టలు కాదండీ! మీ పిల్లలు చేసేవి!
ఎడిటర్

